తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి : 02 సంచిక 352 హైదరాబాద్ : సంపాదకులు : గున్నాల అనిల్‌రెడ్డి ఆదివారం 8-06-2025 పేజీలు : 12 వేల : 5

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!
అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నదీ ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..
తెలుగు-వెలుగు
మీకో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
97050 43131 8096660656

## కమిషన్ అడిగిన ప్రశ్నలకు ఈటల పొంతనలేని సమాధానం

### ఈటలపై తుమ్మల ఫైర్



**హైదరాబాద్:** బీజేపీ నేత, హైదరాబాద్-మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ వ్యాఖ్యలను తెలంగాణ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తప్పుబట్టారు. కాళేశ్వరం కమిషన్‌కు ఈటల అసత్యాల వాంగ్మూలం ఇచ్చారని మంత్రి తుమ్మల ఆగ్రహించారు. కమిషన్ అడిగిన ప్రశ్నలకు ఈటల పొంతనలేని సమాధానం ఇచ్చారని, ఆయన చెప్పిన సబ్ కమిటీ.. కాళేశ్వరం కోసం వేసింది కాదన్నారు. కాళేశ్వరానికి శాంక్షన్ ఇచ్చిన తర్వాత పెండింగ్ ప్రాజెక్టుల కోసం వేసిన సబ్ కమిటీ అదని తుమ్మల క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు. ప్రాణహిత, దేవాదుల, కాంతలపల్లి, తుపాకులగూడెం పనుల కోసం సబ్ కమిటీ వేశారని బీఆర్ఎస్ పాలనా సమయంలో జరిగిన విషయాల్ని మంత్రి తుమ్మల గుర్తు చేశారు. ఆ సబ్ కమిటీ కాళేశ్వరం బ్యారేజీలపై ఎలాంటి నివేదిక ఇవ్వలేదని.. కాళేశ్వరం నిర్మాణానికి సబ్ కమిటీ ఆమోదం తెలిపిందనడం అబద్ధమని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు కేబినెట్ ఆమోదం పొందలేదని మంత్రి తుమ్మల తేల్చిచెప్పారు. 'కాళేశ్వరం ఎప్పుడూ కేబినెట్ ముందుకు రాలేదు. పరిపాలన అనుమతులతోనే కాళేశ్వరం అమలులోకి వచ్చింది. ఈటెల రాజేందర్ ప్రజలకు తప్పుడు సమాచారం ఇచ్చారు. కమిషన్ ముందు ఈటలకు అబద్ధాలు ఆడాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చింది. ఈటల పట్ల గౌరవం ఉంది, కానీ ఆయన ప్రకటన చూసిన తర్వాత కొంత బాధేసింది. నేను స్వయంగా కమిషన్‌కు సబ్ కమిటీ రిపోర్ట్‌ను ఇవ్వాలని అనుకుంటున్నా. కమిషన్ వివాదంలోకి నన్ను ఎందుకు లాగాల్సి వచ్చిందో ఈటలే సమాధానం చెప్పాలి. తుమ్మల కూడా కాళేశ్వరం కోసం సబ్ కమిటీ రిపోర్ట్ పై సంతకం చేశారని ఇచ్చిన వాగ్మూలం బాధాకరం. కాళేశ్వరం అంశం కేబినెట్ ఉమ్మడి నిర్ణయమని చెప్పడం సరికాదు. హరీష్ రావు అబద్దాల హరీష్ రావుగా మారిపోయారని' మంత్రి తుమ్మల అన్నారు. కాళేశ్వరం కేబినెట్ ముందుకు వచ్చినట్లు రుజువు చూపించాలని ఈటలను తుమ్మల డిమాండ్ చేశారు. కాగా, తుమ్మల గతంలో బీఆర్ఎస్ పార్టీలో ఉండే వారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీలోకి చేరి ప్రస్తుతం మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.




## తెలంగాణ కేబినెట్ విస్తరణకు ముహూర్తం ఫిక్స్

**హైదరాబాద్, జూన్ 7:** గత కొన్ని నెలలుగా తెలంగాణ మంత్రివర్గ విస్తరణపై కొనసాగుతున్న ఊహాగానాలకు తెరపడింది. ఎట్టకేలకు మంత్రివర్గ విస్తరణకు కాంగ్రెస్ హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రేపు (ఆదివారం) తెలంగాణ కేబినెట్ విస్తరణ జరుగనుంది. మంత్రివర్గంలో కొత్తగా ముగ్గురికి చోటు దక్కనున్నట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఇప్పటి వరకు 12 మంది కేబినెట్‌లో మంత్రులుగా ఉన్నారు. మరో ఆరు స్థానాలను భర్తీ చేయాల్సి ఉంది. అయితే ఏడాదిన్నరకు పైగా కేబినెట్ విస్తరణ జరగలేదు. దీంతో కాంగ్రెస్ పార్టీలో ఆశావాహుల సంఖ్య పెరిగింది. తమకు అవకాశం ఇవ్వాలంటూ అధిష్టానం చుట్టూ నేతలు తిరుగుతున్న పరిస్థితి. ఇటీవల మీనాక్షీ నటరాజన్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్‌గా నియమితులైన తర్వాత ఆశావాహులంతా కూడా ఆమె కలిసి మంత్రి పదవి కోసం వినతులు చేశారు. కొత్తగా ఎన్నికైన నేతలు, సీనియర్ నేతలు తమకు అవకాశం కల్పించాల్సిందిగా సీఎం రేవంత్ రెడ్డితో పాటు, ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ పెద్దలను కలుస్తున్నారు.

ఈ క్రమంలో మంత్రి వర్గ విస్తరణపై కాంగ్రెస్ హైకమాండ్ సంకేతాలు ఇచ్చింది. రేపు మంత్రి వర్గ విస్తరణ ఉండే అవకాశాలు కన్పిస్తున్నాయి. దీనిపై ఈరోజు రాజ్‌భవన్ నుంచి అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. మంత్రి వర్గ విస్తరణకు సంబంధించి ఏర్పాట్లు చేయాల్సిందిగా రాజ్‌భవన్ వర్గాలను సీఎం కోరినట్లు తెలుస్తోంది. రేపు కేబినెట్ విస్తరణలో ముగ్గురికి చోటు దక్కే అవకాశం ఉంది. అయితే ఈ ముగ్గురు ఎవరనే దానిపై ఉత్కంఠ నెలకొంది. మంత్రి వర్గంలో చోటు దక్కించుకునేందుకు అనేక మంది పోటీ పడుతున్నారు. ఎస్సీ సామాజిక వర్గం నేతలు, రెడ్డి సామాజిక వర్గం నేతలు మంత్రి వర్గంలో స్థానం కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు ఎస్సీ సామాజికవర్గానికి కేబినెట్‌లో ప్రాధాన్యత లేదు. ముదిరాజ్‌లకు కచ్చితంగా అవకాశం ఇస్తానని గత ఎన్నికల సమయంలో సీఎం రేవంత్ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. అంతేకాకుండా మైనార్టీలకు కూడా కేబినెట్‌లో చోటు లభించలేదు. ఈ క్రమంలో రేపటి కేబినెట్ విస్తరణలో బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు చెందిన ఎమ్మెల్యేలకు చోటు లభించే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది.

## ఛత్తీస్‌గడ్‌లో భారీ ఎన్‌కౌంటర్..

### కీలక మావో నేతల మృతి



**ఛత్తీస్‌గడ్:** ఛత్తీస్‌గడ్‌లో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. శనివారం భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య పోటాపోటీగా కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో ఇద్దరు మావోయిస్ట్‌లు హతమయ్యారు. బీజాపూర్ నేషనల్ పార్క్ సమీపంలో ఎదురు కాల్పులు జరిగాయి. భద్రతా బలగాలు చేపట్టిన సెర్చ్ ఆపరేషన్ మూడో రోజు కూడా కొనసాగుతోంది. మొన్న కేంద్ర కమిటీ సభ్యుడు లక్ష్మీనరసింహం, నిన్న భాస్కర్ ఎన్‌కౌంటర్‌లో హతమైన విషయం తెలిసిందే. ఇవాళ మూడో రోజు ఇద్దరు కీలక నేతలు మృతిచెందారు. భద్రతా బలగాల సెర్చ్ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది. కాగా, కేంద్రప్రభుత్వం ఆపరేషన్ కగార్‌తో మావోలను ఎక్కడికక్కడ అడ్డుకుంటుంది. ఇందులో భాగంగానే గతకొన్ని రోజులుగా మావోయిస్ట్‌లపై భద్రతా బలగాలు చర్యలు తీసుకుంటున్నాయి. మావోలపై భద్రతా బలగాలు జరిపిన ఎన్‌కౌంటర్‌లలో పలువురు అగ్రనేతలు మృతిచెందారు. తాజాగా బీజాపూర్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లోనూ ఇద్దరు కీలక నేతలు మృతిచెందారు. వరుసగా మావోలకు ఎదురు దెబ్బలు తగులుతుండటంతో ప్రభావం కోల్పోతున్నారు. ఇదిలా ఉండగా.. మావోయిస్టులతో చర్చలు జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని పౌర హక్కుల సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు. మావోలతో చర్చలపై ఇంతవరకు కేంద్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు.

## రాహుల్ వర్సెస్ ఈసీ

### రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేసిన ఈసీ

### వెనక్కి తగ్గని రాహుల్.. ఈసీ ముందు రెండు డిమాండ్లు



**న్యూఢిల్లీ, జూన్ 7 :** మహారాష్ట్రలో గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మ్యాచ్ ఫిక్సింగ్ జరిగిందంటూ రాహుల్ గాంధీ (%=ఖుష్ట్రబశ్రీ +ఖుఅన్ష్రఱ%) శనివారం నాడు సంచలన ఆరోపణలు చేశారు. అయితే ఆయన ఆరోపణలు నిరాధారమని ఎన్నికల కమిషన్ కొట్టిపారేసింది. ఈసీ స్పందించిన కొద్దిసేపటికే తిరిగి రాహుల్ స్పందించారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన కీలక డేటాను బహిరంగం చేయాలని ఈసీని డిమాండ్ చేశారు. తీవ్రమైన అంశాలపై ఎగవేత ధోరణిలో ఈసీ స్పందించిందని, కమిషన్ తన విశ్వసనీయతను పునరుద్ధరించుకునేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. "మీది రాజ్యాంగ బద్ధమైన వ్యవస్థ. సంతకం లేకుండా, మధ్యవర్తులతో ఎగవేత ధోరణిలో స్పందించడం సరైన పద్ధతి కాదు" అని రాహుల్ ట్వీట్‌లో పేర్కొన్నారు. మహారాష్ట్రతో సహా ఇటీవల అన్ని రాష్ట్రాల్లో జరిగిన లోక్‌సభ, విధానసభల సమగ్రమైన డిజిటల్, మెషీన్-రీడబుల్ ఓటర్ల జాబితాను ప్రచురించాలని, మహారాష్ట్ర పోలింగ్ బూత్‌లతో సాయంత్రం 5 గంటల తర్వాత సీసీటీవీ ఫుటేజ్‌ను విడుదల చేయాలని రాహుల్ డిమాండ్ చేశారు. దీనికి ముందు రాహుల్ గాంధీ తన ట్వీట్‌లో.. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని ఆరోపించారు. ఎన్నికల కమిషన్ నియామకం కోసం ప్యానల్ రిగ్గింగ్‌తో ప్రారంభించి అవకతవకల సాక్ష్యాలను దాచిపెట్టడంతో ఐదంచెల్లో మ్యాచ్ ఫిక్సింగ్ వ్యూహాన్ని బీజేపీ మహారాష్ట్రలో అనుసరించిందని అన్నారు. వంచనకు పాల్పడిన వారు గెలవచ్చేమో కానీ ఇలాంటి పద్ధతుల వల్ల ప్రజాస్వామ్యం బలహీనపడి, వ్యవస్థలపై ప్రజలకు విశ్వాసం పోతుందని చెప్పారు. త్వరలో జరుగనున్న బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లోనూ మ్యాచ్ ఫిక్సింగ్‌కు బీజేపీ పాల్పడనుందన్నారు. దీనిపై ఎన్నికల కమిషన్ ఘాటుగా స్పందించింది. రాహుల్ వ్యాఖ్యలు అసంబద్ధమని, తప్పుదారి పట్టించేలా ఉన్నాయని ఓ ప్రకటనలో ఆక్షేపించింది. ఎన్నికల కమిషన్ డిసెంబర్ 2024న ఇందుకు సంబంధించిన వాస్తవాలను ఇండియన్ నేషనల్ కాంగ్రెస్‌కు తెలియజేసిందని, దానిని ఈసీఐ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచిందని తెలిపింది. సాక్ష్యాలు లేకుండా పదేపదే ఎవరు ఆరోపణలు చేసినా వారికి చట్టం పట్ల గౌరవం లేదనే అభిప్రా యానికి తావిస్తుందని, నిష్పాక్షిక ఎన్నికల కోసం అవిశ్రాంతంగా కృషి చేస్తున్న ఎన్నికల సిబ్బంది నైతిక స్థైర్యాన్ని దెబ్బతీస్తుందని ఘాటుగా విమర్శించింది. కాగా, ఈసీ సమాధానం ఇచ్చిన కొద్దిసేపటికే రాహుల్ తిరిగి స్పందించారు. ఈసీ ముందు రెండు డిమాండ్లు ఉంచారు. తమ డిమాండ్లను నెరవేర్చడం ద్వారా ఈసీ తన విశ్వసనీయతను నిరూపించుకోవాలన్నారు.

## రాష్ట్రానికి కల్పతరువు కాళేశ్వరం..

### సూర్యాపేట, కోదాడ దాకా నీరు అందించాం: హరీశ్ రావు



**హైదరాబాద్,జూన్ 7:** కాళేశ్వరం ప్రాజెక్టు రాష్ట్రానికి కల్పతరువని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా మొత్తం 20 లక్షల 33 వేల 572 ఎకరాలకు సాగునీరు అందిస్తే, ఒక్క ఎకరాకు నీళ్లు ఇవ్వలేదని కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఒక ఏడాది కరువు వస్తే, ఎస్సారెస్పీకి కూడా నీళ్లను రివర్స్ పంపింగ్ చేశామన్నారు. తెలంగాణ భవన్‌లో కాళేశ్వరం ప్రాజెక్టుపై హరీశ్ రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మిడ్ మానేర్ నుంచి ఎల్ఎండీకి నీళ్లు తెచ్చి, అక్కడి నుంచి ఎస్సారెస్పీ స్టేజ్ 1కు నీళ్లిచ్చామన్నారు. ఎస్సారెస్పీ స్టేజ్ 2లో తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ దాకా నీరు అందించామని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వం కాళేశ్వరం నీళ్లు పంపించి పంటలు కాపాడిందని తెలిపారు. ఇది వాస్తవమైన రిపోర్టు అని, నీటి పారుదలశాఖ అధికారులిస్తున్న నివేదిక అని వెల్లడించారు. కానీ కాంగ్రెస్ నాయకులు 50 వేల ఎకరాలే పారిందని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు 'తెలంగాణ ఏర్పడక ముందు గోదావరి జలాల సద్వినియోగానికి ఎవరూ కృషి చేయలేదు. 2007 నుంచి 2014 వరకు కేంద్రంలో, మహారాష్ట్రలో, ఏపీలో కాంగ్రెస్ ప్రభుత్వాలే ఉన్నప్పటికీ తుమ్మడి హట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణం కోసం కేంద్రం నుంచి ఏ అనుమతి సాధించలేదు. బీఆర్ఎస్ పార్టీలో ఆలోచన చేసినం, తెలంగాణ పచ్చబడాలంటే గోదావరి జలాలే కావాలనుకున్నం. గోదావరి నది 1465 కిలోమీటర్లు ప్రవహిస్తుంటే, అందులో 750 కిలోమీటర్లు తెలంగాణలోనే ప్రవహిస్తున్నది. ఉమ్మడి ఏపీ రాష్ట్రంలో 1480 టీఎంసీల కేటాయింపులుంటే, తెలంగాణ వాటా 969 టీఎంసీలు. కానీ, వాస్తవంగా అందులో తెలంగాణ వాడకం ఏనాడూ 400 టీఎంసీలు మించలేదు. 2014 వరకు తెలంగాణలో గోదావరిపై కట్టిన ప్రాజెక్టులు ఎస్సారెస్పీ, దేవాదుల మాత్రమే. తెలంగాణ ఉద్యమం ఉప్పెనలా వస్తే, తలొగ్గిన కాంగ్రెస్ ప్రభుత్వం.. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత -చేవెళ్ల ప్రాజెక్టుకు రూపకల్పన చేసింది. అక్కడ నీటి లభ్యత ఉండదు. ప్రాణహిత-చేవెళ్ల నీటి నిల్వ సామర్థ్యం కేవలం 11 టీఎంసీలు మాత్రమే. కాళేశ్వరం ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 141 టీఎంసీలు.. రెండింటి మధ్య ఎంత తేడా.. 2014 వరకు కాంగ్రెస్ నాయకులు సర్వే, మొబిలైజేషన్ అడ్వాన్సుల కింద రూ.2328 కోట్లు కాంట్రాక్టర్లకు ఇస్తే, పనులు జరగనేలేదు. ఇందులో తట్టెడు మట్టి కూడా ఎత్తకుండా మొబిలైజేషన్ అడ్వాన్సుల పేరిట రూ.1052 కోట్లు కాంగ్రెస్ ప్రభుత్వం స్వాహా చేసిందని స్వయంగా కాగ్ తన రిపోర్టులో వెల్లడించింది. ఇట్లా ఆ పైసలు కాంగ్రెస్ నాయకులు తీసుకొని జేబులు నింపుకున్నరు. అప్పుడు మంత్రులుగా ఉన్నది కూడా ఇదే కోమటిరెడ్డి, ఉత్తమ్, శ్రీధర్ బాబులే. ఆనాడు రేవంత్ రెడ్డి తెలుగుదేశం పార్టీలో ఉండి విమర్శించిండు. జలయజ్ఞం కాదు.. ధనం యజ్ఞం అన్నడు. కానీ ఈరోజు రేవంత్ రెడ్డే కాంగ్రెస్ అవినీతిని వెనకేసుకొస్తున్నడు. ఈ మధ్య ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడిండు. ప్రాణహిత చేవెళ్ల కోసం మేం రూ.10 వేల కోట్లు ఖర్చు పెట్టినం, ఇంకో రూ.20 వేల కోట్లు పెడితే అయిపోతుండె అన్నడు. నేను లెక్కలన్నీ తీయిస్తే కాంగ్రెస్ ఖర్చు చేసింది రూ.3700 కోట్లు మాత్రమేనని తేలింది. ఎందుకీ గోబెల్స్ ప్రచారం?. ప్రాజెక్టు ఖర్చు పెరిగిందని దుష్ప్రచారం చేస్తున్నరు ఈ కాంగ్రెస్ నాయకులు. 2007లో రూ.17,875 కోట్లకు జీవో ఇచ్చి, ఏ పని చేయకుండానే ప్రాజెక్టు ఖర్చును రూ.38,500 కోట్లకు పెంచింది కూడా వీళ్లే. ఆ తర్వాత కేంద్రానికి పంపినపుడు రూ.40,300 కోట్లకు పెంచారు ఇదే కాంగ్రెస్ నాయకులు. ఇదీ వీళ్ల నిర్వాకం.' అని హరీశ్‌రావు అన్నారు. కాళేశ్వరం కమిషన్ ముందు విచారణకు వెళ్తామని హరీశ్ రావు చెప్పారు. ఇక్కడ ఎవరూ భయపడడం లేదని తెలిపారు. తమకేం భయం లేదని, బాజాప్తా విచారణకు హాజరవుతామని స్పష్టం చేశారు.

## కాళేశ్వరం కమిషన్ పేరిట నాటకాలాడుతున్నారు : కేటీఆర్



**హైదరాబాద్:** కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్, బీజేపీ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవాళ(శనివారం) తెలంగాణ భవన్‌లో కాళేశ్వరం ప్రాజెక్టుపై మాజీమంత్రి హరీష్‌రావు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. ఈ ప్రెజెంటేషన్ అనంతరం మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. తన విజ్ఞప్తి మేరకు హరీష్‌రావు కాళేశ్వరం ప్రాజెక్టుపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారని తెలిపారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం తెలంగాణ ఉద్యమం చేశామని తెలిపారు. నీళ్ల విషయంలో దశాబ్దాలుగా తెలంగాణకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో అన్నీ దందాలు.. చందాలేనని షాకింగ్ కామెంట్స్ చేశారు మాజీ మంత్రి కేటీఆర్. ఎన్డీఎస్ఏ రిపోర్ట్ తప్పని.. బీజేపీ, కాంగ్రెస్ కార్యాలయాలు కట్టిన సంస్థ చెప్పిందని మాజీ మంత్రి కేటీఆర్ గుర్తుచేశారు. సుంకిశాల, ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కూలి ఎనిమిది మంది కార్మికులు చనిపోతే సీఎం రేవంత్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎందుకు మాట్లాడరని నిలదీశారు. కాళేశ్వరం విషయంలో మాత్రం అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. 371పిల్లర్లలో రెండు మాత్రమే కుంగాయని అన్నారు. తెలంగాణ నుంచి పంపిన మూటలతోనే ఢిల్లీలో కాంగ్రెస్ కార్యాలయం కట్టారని ఆరోపించారు. మేడిగడ్డ బ్యారేజ్ రెండు పిల్లర్లలో మాత్రమే పగుళ్లు వస్తే.. ప్రాజెక్టు మొత్తం కూలిపోయిందన్నట్లుగా కాంగ్రెస్ నేతలు, మంత్రులు దుష్ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కై కేసీఆర్‌పై అభాండాలు వేస్తున్నారని ఆరోపించారు. కాళేశ్వరం కమిషన్ పేరిట రేవంత్ ప్రభుత్వం నాటకాలాడుతోందని మండిపడ్డారు. మేడిగడ్డ బ్యారేజ్‌కు వెంటనే రిపేర్లు చేసి నీళ్లివ్వాలని తాము గతంలో కోరినా కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోలేదని కేటీఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు.

# రాజకీయ అవగాహన లేని సన్నాసులు

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ "వీరావేశ" ప్రసంగం - ఎవరూ శాశ్వతం కాదని తెలుసుకోండి



పదేళ్లు ఎవర్ని ఎలా ముంచారో నాకు అన్నీ తెలుసు పొద్దున లేచినప్పటి నుండి కొందరు వెదవ సన్యాసులకు రాజకీయాలే తప్పుడు మాటలతో అవాకులు చావాకులు పేల్చితే జాగ్రత్త పాపిరెడ్డి గూడ గ్రామంలో నూతన అంగన్వాడి కేంద్రం, వాలీబాల్ టోర్నమెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఇలాంటి జ్ఞానం ఉండదు.. రాజకీయ అవగాహన అసలు ఉండదు.. పొద్దున లేవగానే కొందరు వెదవ సన్యాసులు రాజకీయాలు చేస్తుంటారని బాగా పనిచేసేవారిని టార్గెట్గా చేసుకొని అవాకులు చవాకులు మాట్లాడుతుంటారని అలాంటివారికి భయపడే ప్రసక్తే లేదని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. శనివారం కేశంపేట మండలం పాపిరెడ్డి గూడ గ్రామంలో నూతన అంగన్వాడీ కేంద్రం మరియు వాలీబాల టోర్నమెంట్ కార్యక్రమాలను ఎమ్మెల్యే శంకర్ చేతులమీదుగా లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ "వీరావేశం"తో కొందరు గ్రామ నాయకులకు గడ్డి పెట్టారు. కొందరు వికృత చేష్టలకు పాల్పడుతున్నారని ఎమ్మెల్యే అన్నారు. వారి చేష్టలకు భయపడకూడదని గ్రామస్తులకు చెప్పారు. రాజకీయ అవగాహన లేని కొందరు వెధవ సన్యాసులు అవాకులు చవాకులు తమ గురించి మాట్లాడుతున్నారని ఎవరు ఏమిటో ఎక్కడెక్కడ ఏం చేశారు నాకు గ్రామ ప్రజలకు అన్నీ తెలుసని బిల్డింగ్ బ్లాక్ నుండి ఏం చేశారు..? భూముల విషయంలో ఏం చేశారు..? అన్ని తెలుసు అన్నారు. ఎవరికి భయపడే ప్రసక్తే లేదన్నారు. కొందరు రాజకీయ అవగాహన లేని సన్నాసులు మిడిమిడి జ్ఞానంతో అక్కడక్కడ మాట్లాడుతున్నారని వారి వికృత చేష్టలకు ఎవరు భయపడాల్సిన అవసరం లేదన్నారు. కొందరు ఇందిరమ్మ ఇండ్ల గురించి తప్పుడుగా మాట్లాడుతున్నారని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పదేళ్లు ప్రజలకు ఏ ఇల్లు ఇవ్వకుండా ఏం చేయకుండా ఎవరి పళ్ళు తోమారని ఎమ్మెల్యే శంకర్ ప్రశ్నించారు. గ్రామాల్లో గులాబీ కండువాలను వేసి దళిత బందు ఎవరికో ఇచ్చి ఈరోజు ఇందిరమ్మ ఇండ్ల గురించి మాట్లాడుతుండడం సిగ్గుచేటు అన్నారు. ఇందిర మైండ్లు వాళ్లే ఇచ్చినట్లు మాట్లాడుతున్నారని ముక్కు మొహం తెలియనోడు గుడి వెనక దండం పెట్టినట్టు ఆ నాయకుడు వ్యవహారం ఉందంటూ ఎమ్మెల్యే శంకర్ తన ప్రసంగం ద్వారా ఓ బిఆర్ఎస్ నాయకుడి తతంగాన్ని ఉతికి ఆరేశారు. ఇప్పుడు ఇచ్చే ఇండ్లు సరిపోకపోతే మరో 25 ఇండ్లు ఇస్తా కానీ మాట ఇచ్చి తప్పబోనని అన్నారు. గత పది సంవత్సరాలు గులాబీ నాయకులు ప్రజలకు ఏమీ ఒరగబెట్టకుండా ఈరోజు కాంగ్రెస్ ప్రజాపాలన చూసి అక్కసు వెళ్ళగకుతున్నారని ధ్వజమెత్తారు. గ్రామంలో క్రీడలు పెద్ద ఎత్తున నిర్వహించుకోవాలని అవసరమైతే 100 టీములను పిలుచుకుని పెద్ద ఎత్తున చేసినా తాను అన్ని ఏర్పాట్లు చేయిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరేశం, మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి దంపతులు, శ్రీధర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పటోళ్ల జగదీశ్వర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు..

# ప్రసన్నతను పొందే ప్రయత్నం చేయాలి



షాద్ నగర్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ సాదిక్ శ్రీరంగాపూర్ గ్రామంలో ఘనంగా బక్రీద్ వేడుకలు సాధారణంగా పండుగ లంటే తిని తాగి, భౌతికంగా పొందే తాత్కాలిక సంతోషం అనుకుంటారు.. కాని అదొక అద్వితీయమైన, అనిర్వచనీయమైన, అలౌకిక ఆత్మానం దమని లారీ ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, షాద్ నగర్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ సాదిక్ తెలిపారు. కొందుర్గు మండలం శ్రీరంగాపూర్ గ్రామంలో బక్రీద్ పర్వదిన వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సయ్యద్ సాది తదితర గ్రామ పెద్దలు ప్రత్యేక నమాజ్‌ను ఆచరించిన అనంతరం ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలియ జేశారు. పేదలకు కుర్బానీ మాంసాన్ని పంపిణీ చేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో ఉద్దేశించి సాధిక్ మాట్లాడుతూ.. రంజాన్ తరువాత బక్రీద్ రూపంలో మరో అద్భుత అవకాశం మనల్ని వరించిందనీ దీన్నిసద్వినియోగం చేసు చేసుకోవాలన్నారు. పుణ్యకార్యాలు ఆచరించాలని, జీవితం సార్ధకం కావాలంటే అల్లా ఆదేశాలను తు. చ. తప్పక పాటించాలన్నారు. అందుకే పరమ దయాళువైన అల్లాహ్ మనకోసం కొన్ని వసంత రుతువుల్ని ప్రసాదించాడనీ అందుకని ఈ రుతువులో కరుణామయుని దయను పొందే నిమిత్తం కష్టపడాలన్నారు. వీలయినన్ని ఆరాధనలు చేయాలనీ నఫిల్ ఉపవాసాలు పాటించాలనీ కోరారు.

# ఇక ఎన్ సీసీ శిక్షణకు సిద్ధమవుతున్న షాద్ నగర్ ఠాగూర్

### ఠాగూర్ పాఠశాలలో ఎన్ సీ సీ నిర్వహణకు అనుమతి - తెలుగు రాష్ట్రాల డైరెక్టరేట్ నుంచి ఉత్తర్వులు..

ఉమ్మడి పాలమూరులో ఈ అనుమతి పొందిన మొట్టమొదటి ప్రైవేట్ పాఠశాల ఈ విద్యా సంవత్సరం నుంచి అమలు: ప్రిన్సిపల్ ఎన్ కె రాజేంద్రప్రసాద్ షాద్ నగర్ పట్టణంలో నెంబర్ వన్ పాఠశాలగా పేరుపొందిన ఠాగూర్ ఉన్నత పాఠశాల మరో ఘనతను తన ఖాతాలో వేసుకుంది. ఈ పాఠశాలలో ఎన్ సీ సీ కీ అనుమతిని ఇస్తూ సికింద్రాబాద్ లోని ఎన్ సీ సీ డైరెక్టరేట్ నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ విద్యా సంవత్సరం నుంచి దీనిని అమలు చేయనున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్ కె రాజేంద్రప్రసాద్ తెలిపారు. విద్యార్థులకు శిక్షణను ఇచ్చే నేషనల్ క్యాడెట్ కార్ప్స్ అవకాశం పొందిన ఉమ్మడి పాలమూరు జిల్లా మొట్టమొదటి ప్రైవేటు పాఠశాల ఇది. ఈ ఏడాది 50 మంది విద్యార్థులతో ఈ శిక్షణ ప్రారంభి స్తామని ఆయన వివరించారు. భారత సాయుధ దళాల అంతర్భాగంగా ఉండే ఈ ఎన్ సి సి శిక్షణ పొందిన విద్యార్థులకు వారి వారి స్థాయిని బట్టి ధృవపత్రాలు లభిస్తాయి. ఉద్యోగ అవకాశాలలోనూ తగిన ప్రాధాన్యత అందుకునే అవకాశం ఉంటుంది. మరోవైపు విద్యార్థులను దేశసేవ వైపు, సమాజ సేవ వైపు ఈ శిక్షను నడిపిస్తుంది. ప్రభుత్వ అధికారులు చేసే ప్రతి ప్రయోజన కార్యక్రమానికి ఈ విద్యార్థుల భాగస్వామ్యం తప్పనిసరి అవుతుంది. ఈ శిక్షణ ద్వారా విద్యార్థులకు క్రమశిక్షణ అలవాటు పడటంతో పాటు త్రివిధ దళాలలో రిజర్వేషన్ కూడా ఉంటుంది. ఈ అవకాశం తమ పాఠశాలకు రావడం పట్ల ప్రిన్సిపల్ ఎన్ కే రాజేంద్రప్రసాద్ సంతృప్తిని వ్యక్తం చేశారు. విద్యార్థులను




క్రమశిక్షణగా ముందుకు నడపడంలో కీలకపాత్ర పోషిస్తామనిఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు..

# బాబయ్యా నీకు అంత సీన్ లేదు..!

### అందె బాబయ్యది అవగాహన రాహిత్యం - షాద్ నగర్ కాంగ్రెస్ నాయకుల విమర్శలు

### మొదటి విడతలో 40 ఇచ్చాం - రెండో విడత కూడా ఇస్తాం - టిఆర్ఎస్ లో ఉన్నప్పుడు ఎందరికి ఇప్పించావు బాబయ్య..?

### పోనీ బిజెపిలో ఏమైనా చేశావా..?



బిజెపి నాయకుడు అందే బాబయ్య రాజకీయాలని మేకపోతు గాంబీర్యమేనని అసలు విషయానికి వస్తే అంత డొల్ల అని షాద్ నగర్ కాంగ్రెస్ నాయకులు రాయికల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మామిడిపల్లి వెంకటరెడ్డి, యువ నాయకుడు శ్రీనివాస్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఆశన్న గౌడ్, మాజీ డిప్యూటీ సర్పంచ్ సురేష్ యాదవ్, రాకేష్ రెడ్డి తదితరులు విమర్శించారు. ఫరూక్ నగర్ మండలం జోగమ్మ గూడెం గ్రామంలో బిజెపి నాయకులు అందే బాబయ్య తదితరులు సందర్శించినప్పుడు ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలకే ఇందిర మైండ్లు ఇస్తున్నారని అర్థరహితమైన ఆరోపణలు చేశారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 150 ఇండ్లు రాయికల్, రామేశ్వరం గ్రామాలకు ఇచ్చామని ఇప్పుడు 42 మొదటి విడతగా ఇచ్చామని ఇంకా రెండో విడత మళ్లీ ఇస్తామని పేర్కొన్నారు. వాస్తవాలు ఒకలా ఉంటే ఏ పని పాట లేక ఊర్ల మీద పడి తిరిగే బిజెపి నాయకులు సోషల్ మీడియాకు పరిమితమయ్యారని ఘాటుగా విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని దశలవారీగా సమస్యలను తీర్చుతుందని గుర్తు చేశారు. అందే బాబయ్య తన రాజకీయ జీవితంలో ఎవరికి ఏం మేలు చేశారు చెప్పాలనిఅసలురాజకీయాల్లో సీనియార్టీ సంపాదించారు తప్ప ఎవరికైనా ఒక ఇల్లు ఇప్పించారా అని ప్రశ్నించారు..? టిఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసిన బాబయ్య, ఇప్పుడు బిజెపిలో కూడా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పని చేస్తున్నారని ఈ సమయంలో ఒకరికైనా ఆయన ప్రభుత్వం నుండి ఒక్క ఇల్లు అయిన ఇప్పించారా అని ప్రశ్నించారు. కేవలం మీడియా ముందు ఊదరగొట్టే మాటలు, చేతకాని పనులే తప్ప ఎప్పుడైనా ప్రజలకు ఏ పార్టీ నుండి అయినా కనీసం న్యాయం చేశారని వారు ప్రశ్నించారు. చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకునే రకాలు కూడా తమను విమర్శించడం విడ్డూరంగా ఉందని బాబయ్యకు కాంగ్రెస్ పార్టీని తమ ముఖ్యమంత్రిని విమర్శించేటంత సీన్ లేదని వారు ఘాటుగా స్పందించారు. తమ ప్రభుత్వంలో అర్హులైన ప్రజలకు ఎప్పుడు ఎలా ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలో తమకు తెలుసని వాళ్ల ఉచిత సలహాలు అవసరం లేదని ఖరాఖండిగా చెప్పారు.

## ZPHS తడ పాకల్ పాఠశాల బృందం గ్రామంలో బడిబాట కార్యక్రమాం



**తెలుగు వెలుగు(ఏ ర్గట్ల మండలం)....** ఏ ర్గట్ల మండలం నిజామాబాద్ జిల్లాతడపాకల్ గ్రామంలోరాష్ట్ర ప్రభుత్వం ఆచార్య జయశంకర్ ఆశయ సాధనార్థం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన బడిబాట కార్యక్రమాన్ని ZPHS తడ పాకల్ పాఠశాల బృందం గ్రామంలో ఈనెల 6 నుండి 19 వరకు అనేక విధాలుగా రోజు వారీ షెడ్యూల్ విధానాలను అనుసరించి నిర్వహించడం జరుగుతుంది.. అంగన్వాడి పాఠశాలల నుండి ప్రైవేట్ పాఠశాలల నుండి ఇతర వర్గాల నుండి డ్రాప్ ఔట్ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి గుణాత్మక విద్యను అందించడ మే లక్ష్యంగా పాటుపడడం జరుగుతుందనీ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు గంగాధర్ సార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించినట్లయితే విద్యార్థుల ఉన్నత విద్య IIIT లలో, కార్పొరేట్ పాఠశాలలో రాయితీ దొరికే ఆస్కారం ఉందని తెలియజేశారు, బడిబాట కార్యక్రమంలో ఉపాద్యాయులు సుధాకర్ , రాములు, స్వప్న, రవి,ఆనంద్, నవీన్, దేవానంద గౌడ్ , ర్చిలుక భూపతి,చక్రపాణి , విజయ,కృష్ణ ప్రసాద్ పాల్గొనడం జరిగింది...

## జర్నలిస్ట్ సంజీవ్ కుమార్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే "బక్కని"



ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన షాద్ నగర్ సీనియర్ జర్నలిస్ట్ టి. సంజయ్ కుమార్ ను షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింలు తదితరులు పరామర్శించారు. శనివారం జర్నలిస్ట్ సంజయ్ కుమార్ స్వగృహంలో ఆయనను మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు తో పాటు మున్సిపల్ కోఆప్షన్ మాజీ సభ్యులు ఒగ్గ కిషోర్, సీనియర్ నాయకుడు కుమార్ గౌడ్, బిజెపి నాయకుడు కక్కునూరు వెంకటేష్ గుప్తా, సంజయ్ కుమార్ సోదరుడు డాక్టర్ టి విజయ్ కుమార్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదానికి సంబంధించిన వివరాలను ఆయనను అడిగి తెలుసు కున్నారు. రోడ్డుపై ప్రయాణించేటప్పుడు ఎంతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సంజయ్ కుమార్ త్వరగా కోలుకోవాలని పలువురు ఆకాంక్షించారు..

## ఉద్యమకారుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

### ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు పి వెంకటరామిరెడ్డి



తెలంగాణ ఉద్యమకారుడైన సందనవెల్లి మల్లేష్ భార్య సువర్ణ ఆరోగ్య పరిస్థితి బాగాలేనందు వలన తోటి ఉద్యమకారులందరు స్పందించి జమ చేసిన డబ్బులను బాధితుడికి అందజేశారు. శనివారం ఉద్యమ కారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు పి వెంకట్రాంరెడ్డి ఆధ్వర్యంలో పలువురు ఉద్యమకారులు బాధిత కుటుంబాన్ని కలిసి సహాయాన్ని అందజేశారు.షాద్ నగర్ ఉద్యమకారుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన ఉద్యమకాలందరికి ధన్యవాదములనీ ఈ సందర్భంగా వెంకటరామిరెడ్డి తెలిపారు. మున్ముందు ఏ ఉద్యమకారునికి ఎలాంటి ఆపదొచ్చినా మేము అండగా ఉంటామని ముందుకు వచ్చి సహాయ సహకారాలు ఇచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమకారుడైన సందనవెల్లి మల్లేష్ భార్య సువర్ణ ఆరోగ్య పరిస్థితి బాగాలేనందు వలన తోటి ఉద్యమకారులందరు స్పందించి జమ చేసిన డబ్బులను పి. వెంకట్రాంరెడ్డి, ఆర్ల యాదయ్య, ఏ. శ్రీనివాస్ రెడ్డి పి. ప్రభాకర్, దొడ్డి రవీందర్, జి. సుధాకర్ రవికుమార్ గౌడ్, అశోక్ రెడ్డి, శేఖర్, కే. మల్లేష్, ఉమ ప్రసాద్ కుడుముల మల్లేష్ ఆధ్వర్యంలో సందనవెల్లి మల్లేష్ కుటుంబానికి అందచేయడం జరిగిందనీ పేర్కొన్నారు..

## త్యాగానికి ప్రతీక బక్రీద్



షాద్ నగర్ బిఆర్ఎస్ యువ నాయకుడు మహమ్మద్ ఎజాజ్ (అడ్డు)

భక్తికి, త్యాగానికి, సహనానికి బక్రీద్ పండుగ ప్రతీక అని షాద్ నగర్ బిఆర్ఎస్ యువ నాయకుడు మహమ్మద్ ఎజాజ్ (అడ్డు) అన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లింలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లింలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. భక్తి, శ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండుగను జరుపుకోవాలన్నారు. దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ ముస్లింలు బక్రీద్ పండుగను జరుపుకుంటారని తెలిపారు. పేదల పట్ల జాలి, దయ కలిగి ఉండటమే బక్రీద్ ఇచ్చే సందేశమన్నారు. అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

# భక్తి విశ్వాసాలకు బక్రీద్ పండుగ ప్రతీక

## షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"



ఫరూక్ నగర్ ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే హాజరైన షాద్ నగర్ ఏసిపి లక్ష్మీనారాయణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, జమ్రుద్ ఖాన్ తదితరులు ఈద్ ఉల్-అధా (బక్రీద్) పర్వదినం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ముస్లిం సోదరులకు షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని ఫరూక్ నగర్ ఈద్గా వద్ద బక్రీద్ పర్వదినం సందర్భంగా నిర్వహించిన ఈదుల్ అదా నమాజ్ ఆధ్యాత్మిక కార్యక్రమానికి హాజరయ్యారు. మున్సిపల్ శాఖ ఏర్పాటు చేసిన శుభాకాంక్షలు వేదిక వద్ద ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఏసిపి లక్ష్మీనారాయణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, సీఐ విజయ్ కుమార్, పట్టణ మాజీ కౌన్సిలర్ సర్వర్ పాషా, జమృత్ ఖాన్ తదితరులు ముస్లిం సోదరులకు అలైబలై తీసుకుంటూ శుభకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ బక్రీద్ పండుగను పురస్కరించుకొని ఈద్గా వద్ద మీడియాతో మాట్లాడుతూ..త్యాగానికి, సహనానికి, భక్తి విశ్వాసాలకు బక్రీద్ పండుగ ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. శాంతి, కరుణ, సహనం, సామరస్యం, ఐకమత్యం, సోదరభావం స్ఫూర్తితోఈ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా భాగస్వామ్యం, దానధర్మం, గౌరవం, అవసరమైన వారికి సాయం చేయడం బక్రీద్ పండుగ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. దేవుడిపై విశ్వాసంతో సన్మార్గంలో జీవనం సాగించాలని సందేశాన్ని బక్రీద్ ఇస్తుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు..

# సమాజం కోసం ఎలాంటి త్యాగాల కైనా సిద్ధంగా ఉండాలి

**సదర్ ఖాజీ సయ్యద్ ఇఫ్తాఖర్ అలీ అన్వర్ - త్యాగమయ జీవితం బక్రీద్**

**హాఫేజ్ సయ్యద్ మునవ్వర్ అలీ**

షాద్ నగర్ లో ఘనంగా బక్రీద్ పండగ ఆధ్యాత్మిక వేడుకలు ఖుర్బానీ ద్వారా సమాజానికి త్యాగ సందేశం అందించండి సృష్టి ఎంతో అద్భుతమైనది.. .సకల చరాచరాలతో నిండి ఉన్న దీన్ని అల్లాహ్ సృష్టించాడనీ.. ఆయన ప్రసాదించిన ఈ జీవితాన్ని ఆయన కోసం త్యాగం చేసేందుకు వెనుకాడకూడదని సందేశాన్నిచ్చేదే పండుగ బక్రీద్ అని సదర్ ఖాజీ సయ్యద్ ఇఫ్తాఖర్ అలీ అన్వర్, హాఫేజ్ సయ్యద్ మునవ్వర్ అలీలు పండగ సందేశాన్ని ప్రజలకు అందజేశారు. శనివారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని ఫరూక్ నగర్ ఈద్గా వద్ద జరిగిన బక్రీద్ "ఈద్ ఉల్ ఆదా" నమాజ్ సందర్భంగా ముస్లిం సమాజానికి సందేశాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఈ పండుగ ప్రవక్త ఇబ్రహీం త్యాగనిరతి, సహనశీలత, రుజు వర్తనలను తెలుపుతుందన్నారు.మానవాళికి మార్గదర్శకత్వం వహించడానికి దైవం పక్షాన అవతరించిన ప్రవక్తల్లో ఇబ్రహీం ఒకరనీ ఈ సకల చరాచర సృష్టికి కారకుడని, ఆయన పట్ల భక్తి, శ్రద్ధలు ప్రకటించడం ద్వారా ముక్తిని పొందవచ్చని జాతికి పిలుపునిచ్చారు. ఇస్లాంలో బక్రీద్ కు ప్రాధాన్యత ఉందనీ అన్నారు.శనివారం ఈ పండుగను ముస్లింలు భక్తి శ్రద్ధలతో నిర్వహించు కోవాలని ఆర్థికంగా ఇబ్బందులు లేని ప్రతి వ్యక్తి ఖుర్బానీ ఇవ్వడం ఈ పండుగ సంప్రదాయం అన్నారు. ఖుర్బానీ ద్వారా వచ్చిన మాంసాన్ని మూడు భాగాలు చేసి ఒక వంతు పేదలకు, రెండో భాగాన్ని బంధుమిత్రులకు, మరో భాగాన్ని తమ కోసం వాడుకోవాలని వారు సూచించారు. అందరూ ఐకమత్యంగా ఉంటూ శత్రువులను సైతం ఈ పండుగ సందర్భంగా పలకరించాల్సిన అవసరం ఉందన్నారు. అన్ని విషయాలు త్యాగనిరతిని పెంపొందించుకోవాలని కోరారు.



**సంఘటితం కావాలి..**

దేశంలో జరుగుతున్న పరిణామాలను పరిశీలిస్తే ముస్లిం జాతినీ ఇబ్బందులకు గురి చేసేందుకు కుట్రలు జరుగుతున్నాయని మాజీ సదర్ ఖాజీ సయ్యద్ ముక్తదిర్ అలీ ఈ సందర్భంగా ఈద్గా వేదికపై మాట్లాడారు. బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఆయన ముస్లిం సమాజంతో మాట్లాడుతూ.. వక్ఫ్, బాబ్రీ మసీదు అంశాలను ప్రస్తావించారు. ఏ విషయంలోనైనా ముస్లిం సమాజానికి హాని కలిగే విధంగా కొన్ని చట్టాలు కేంద్రం రూపొందిస్తుందని పేర్కొన్నారు. వీటిని ఎదుర్కోవడానికి ముస్లిం సమాజం సంగటితం కావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.నమాజ్ అనంతరం ముస్లిం సోదరులు ఒకరికి ఒకరు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు..

# సీఎం రిలీఫ్ ఫండ్ 257500 రూపాయల చెక్కులను అందచేసిన కాంగ్రెస్ నాయకులు.



**తెలుగు వెలుగు ( ఏర్గట్ల మండల ) :** నిజామాబాద్ జిల్లా ఈరోజు ఎయిర్ గట్ల మండలకేంద్రములో సీఎం రిలీఫ్ ఫండ్ 257500 రూపాయల చెక్కులను 11 మంది లబ్ధిదారుల ఇంటి వద్దకువెళ్లి అందచేసిన కాంగ్రెస్ నాయకులు. ఇట్టి చెక్కులను ఆరోగ్య రీత్యా దవాఖానలో చికత్స చేపించుకున్నవారికి మంజూరు ఇప్పించిన బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ గారికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శివన్నోల్ల శివకుమార్ మాట్లాడుతూ ఈ ప్రజాపాలన కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 18 నెలలోపే పార్టీలకు అతీతంగా ఒక్క రూపాయి కూడా ఖర్చు లేకుండా వారి ఇంటి నుండి అప్లికేషన్లు స్వీకరించి చెక్కులు మంజూరు అయినా తర్వాత వారి ఇంటి వద్దకే వెళ్లి లబ్ధిదారులకు అందచెయ్యడం జరుగుతుంది. ఏర్గట్ల టౌన్ కు సంబదించి ఇప్పటికీ 18 నెలలోనే 62 కుటుంబాలకు లబ్ధి చెక్కులను అందచేయటం జరిగింది. ఇంకా 50 వరకు అప్లికేషన్లు పెండింగ్ యున్నవి అవి మంజూరు కావాల్సి యుంది. ప్రతి ఒక్కరికి ఆలస్యమైనా రావడం పక్కా జరుగుతుందని గ్రామములో ఎవరు CMRF అప్లికేషన్ అందచేసిన మంజూరు చేపించే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని శివకుమార్ అన్నారు. ఈ కార్యక్రమములో టౌన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు. జై కాంగ్రెస్ ( 07-6-25 )

# ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు



ముస్లింల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం .ఏ.రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారు..ప్రజలందరికీ బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడతెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముస్లింల అభ్యున్నతికి ఎనలేని కృషి చేస్తుందని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు.పవిత్ర బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ ఈద్గా,మాదాపూర్ డివిజన్ పరిధిలోని కనమేట్,భిక్షపతి నగర్,సుభాష్ చంద్రబోస్ నగర్ నందు నిర్వహించిన ప్రార్థనలో పాల్గొని ప్రజలకు బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు...ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..స్వరాష్ట్రంలో పేద ముస్లింలకు సంక్షేమ ఫలాలు అందుత అందుతున్నాయని,అన్ని కులాలు,మతాలను సమానభావంతో చూస్తున్న సెక్యులర్ నాయకుడు సీఎం శ్రీ.ఏ.రేవంత్ రెడ్డి గారు అని,ఈరోజు హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ ఈద్గా నందు ప్రభుత్వం తరపున నమాజ్ పూర్తి చేసేందుకు అన్ని ఏర్పాట్లను చేయడం జరిగిందని తెలిపారు..ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు,సయ్యద్ గౌస్,సయ్యద్ తహెర్,లాలూ పటేల్,ముజీబ్,నుమాన్ బీన్ సయ్యద్,ఎస్ కె యూసుఫ్,సయ్యద్ పాషా,ఎం డి యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేతలు



రంగా రెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో ఫరూఖ్ నగర్ ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, షాద్ నగర్ ఏసీపీ లక్ష్మి నారాయణ ముస్లిం పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా మైనార్టీ నేతలు మహమ్మద్ ఇబ్రహీం, ముబారక్ అలీ ఖాన్, ఖదీర్ తదితరులకు శుభాకాంక్షలు తెలిపారు..

## త్యాగానికి ప్రతీక బక్రీద్

**నిర్దవెల్లిలో ఘనంగా బక్రీద్ పర్వదినం**



కేశంపేట మండల పరిధిలోని నిర్దవెల్లి గ్రామంలో శనివారం ముస్లిం సోదరులు బక్రీద్ పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. నిర్దవెల్లి గ్రామ సమీపంలో ఉన్న ఈద్గా వద్ద సామూహిక ప్రార్థనలు నిర్వహించి బక్రీద్ పర్వదినం యొక్క విశిష్ట గురించి మత పెద్దలు వివరించారు. అనంతరం ముస్లిం సోదరులు ఒకరికొకరు అలింగణం చేసుకొని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. స్థానిక నాయకులు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో మండల ముస్లిం ఫ్రంట్ అధ్యక్షులు ఎండి. మక్బుల్ ,జబ్బార్ ఖాన్, హాఫీజ్ ఖాన్,ఖాలిక్ మౌలిసబ్, నసీరుద్దీన్,అర్మాన్,జాహెద్ , ఇస్మాయిల్, జబ్బర్,అజిస్ ఖాన్, అమేర్ ,ఖాజా,ఫైజన్ ,పాషా,సిరాజ్, వాజీద్, బద్రుద్దీన్,అజహర్ ,జాకీర్, శాబొద్దీన్,మజహర్,స్థానిక నాయకులు సింగల్ విండో డైరక్టర్ పల్లాటి కృష్ణయ్య నాయకులు జై సింగ్ ,సుధాకర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## రిపోర్టర్ సంజీవ్ కుమార్‌ను పరామర్శించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఆంధ్రజ్యోతి రిపోర్టర్ ఆర్.సి ఇంచార్జ్ సంజీవ్ కుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి తన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటన్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి సంజీవ్ కుమార్ ను ఎమ్మెల్యే శంకర్ పరామర్శించారు. ప్రమాద కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్నూర్ విశ్వం, పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, సీనియర్ నాయకులు చెంది తిరుపతిరెడ్డి, అగ్గనూర్ బస్వ%శీ%,రఘునాయక్, శ్రీనివాస్ యాదవ్, తుపాకుల శేఖర్, రాయికల్ శ్రీనివాస్,కొప్పునూరి ప్రవణ్, నరేష్, శ్రీను నాయక్, లింగారెడ్డి గూడ అశోక్, నరేష్, ముబారక్ అలీ ఖాన్,తదితరులు ఉన్నారు.

## శ్రీ సూర్యనారాయణ స్వామి 123వ వార్షిక కళ్యాణ మహోత్సవం

**ఆలయ వ్యవస్థాపకులు కొవ్వూరి బసివి రెడ్డి 177 వ జయంతి**



**తెలుగు - వెలుగు, తూ.గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** ఆంధ్రప్రదేశ్,తూర్పు గోదావరి జిల్లా గొల్లల మామిడాడ శ్రీ సూర్యనారాయణ స్వామి "123" వ వార్షిక కళ్యాణ మహోత్సవం ఈ నెల 9 ఉదయం తొమ్మిది గంటలకు నిర్వహించడం జరుగుతుందని కార్య నిర్వహణ అధికారి పాటి సత్యనారాయణ,వంశ పారంపర్య ధర్మకర్త, చైర్మన్ కొవ్వూరి శ్రీనివాస బాల కృష్ణారెడ్డి తెలిపారు. శ్రీ ఉష,పద్మిని,ఛాయా,సౌంజ్ఞ సమేత శ్రీ సూర్యనారాయణ స్వామి కళ్యాణ మహోత్సవం శ్రీ విశ్వావసు నామ సంవత్సర జేష్ట శుద్ధ త్రయోదశి సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.అనంతరం శ్రీ స్వామివారి ఆలయ వ్యవస్థాపకులు స్వర్గీయ కొవ్వూరి బసివిరెడ్డి 177 వ జయంతి నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.తదనంతరం ఉదయం 11 గంటల నుండి అన్న ప్రసాద వితరణ జరుగుతుందని కావున భక్తులు స్వామివారి సేవలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఆలయ కార్య నిర్వాహణాధికారి పాటి సత్యనారాయణ, ఆలయ వంశపారంపర్య ధర్మకర్త, చైర్మన్ కొవ్వూరి శ్రీనివాస బాలకృష్ణారెడ్డి విజ్ఞప్తి చేశారు.

# మతాల మధ్య ఐక్యత ఎంతో గొప్పది

## షాద్ నగర్ ఎమ్మెల్యే “వీర్లపల్లి శంకర్”



మాజీ కౌన్సిలర్ సర్వర్ పాషా ఆధ్వర్యంలో బక్రీద్ ఈద్ మిలాప్ హాజరైన టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింలు, భీశ్వ కిష్టయ్య, తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డిలు ఈద్ మిలాప్ లో పాల్గొన్న ఏసిపి లక్ష్మీనారాయణ సిఐ విజయ్ కుమార్ తదితరులు

మతాల మధ్య ఐక్యత ఈ ప్రపంచంలో ఎంతో గొప్పదని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింలు అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణ మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి సర్వర్ పాషా ఆధ్వర్యంలో ఈద్ ముబారక్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యేలు బక్కని నర్సింలు, భీశ్వ కిష్టయ్య, మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి పలువురు ప్రముఖులు నాయకులు ఈద్ మిలాప్ లో ఏసిపి లక్ష్మీనారాయణ సిఐ విజయ్ కుమార్ తదితరులు హాజరయ్యారు. కృతుంగ బ్లాంకెట్ హాల్ ఆత్మీయ పలకరింపులతో, శాంతి సౌభ్రాతృత్వాల కలయికతో పులకరించి పోయింది. అన్ని వర్గాల సోదరుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈద్ మిలాప్ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుక కేవలం సంబరాలకే పరిమితం కాలేదు. విభిన్న సంస్కృతులు, మతాల మధ్య ఐక్యత ఎంత గొప్పగా ఉంటుందో చాటి చెప్పింది. మానవతా విలువలను మరింత పెంపొందించేలా స్ఫూర్తినిచ్చింది. శాంతి, ఐక్యత, మానవతా విలువలను కేంద్రంగా చేసుకున్న ఈ వేడుకకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై, ప్రజలకు ఈద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈద్ ముబారక్ లాంటి కార్యక్రమాలు ఎంతో సఖ్యతను స్నేహాన్ని పెంచుతాయని ఆయన అన్నారు..

# పల్లకి సేవలో పాల్గొంటే ఎంతో పుణ్య ఫలం లభిస్తుంది

## - మాజీ వార్డ్ కౌన్సిలర్ పులిమామిడి లతాశ్రీ శ్రీశైలం గౌడ్

చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పల్లకీ సేవ భక్తులకు అన్నదానం చేసిన కొత్త మానస అంజన్ రెడ్డి దంపతులుపేద మహిళలకు 15 చీరలు పంపిణీ చేసిన వాసవి క్లాత్ స్టోర్ యజమాని దండు వాసుగోశాలకు 10000 విరాళం అందజేసిన కలాల్ కమలమ్మ నర్సింలు గౌడ్భగవంతుని పల్లకి సేవలో పాల్గొంటే భక్తులకు ఎంతో పుణ్యం లభిస్తుందని మాజీ వార్డ్ కౌన్సిలర్ పులిమామిడి లతాశ్రీ శ్రీశైలం గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ, జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో, భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీ రామ నామస్మరణతో మార్మోగింది. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, అర్చకులు కృష్ణ, ప్రమోద్, సునీల్ పంతులు ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం బాలానగర్ మండలం బోడ జానంపేట గ్రామానికి చెందిన కొత్త మానస అంజన్ రెడ్డి దంపతులు తమ కుమారుడు అన్షల్ రెడ్డి జన్మదినం సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా కొందుర్గ్ మండలం గంగన్నగూడ గ్రామానికి చెందిన కలాల్ కమలమ్మ నర్సింలు గౌడ్ దంపతులు దేవాలయంలోని గోశాలకు 10000 రూపాయల విరాళం అందజేశారు. అదేవిధంగా సంఘం గ్రామానికి చెందిన జమాల్పూర్ కమలమ్మ, పాండు పల్లవి దంపతులు అన్నదానానికి 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అన్నదానం చేసిన కొత్త మానస అంజన్ రెడ్డి, విరాళం అందజేసిన వారిని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పులిమామిడి శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో శాలువ పూలమాలతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి, అన్నదానానికి సహకరిస్తున్న భక్తులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పులిమామిడి



శ్రీశైలం గౌడ్, జి.వసంతరావు, అన్నారం రఘు గౌడ్, గడ్డమీద రమేష్ ముదిరాజ్, శంకర్ గౌడ్, బొట్టు రమేష్ ముదిరాజ్, జాంగారి రవి, రమేష్ అప్ప, క్యాసెట్ శ్రీనివాస్, సుప్ప నర్సింలు, సుప్ప కృష్ణయ్య, కిషన్ నాయక్, రాఘవేందర్, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, లక్ష్మికాంత్ రెడ్డి, కృష్ణ చారి, శంకరయ్య, వీఆర్వో బచ్చన్న, యాదగిరి, పి.ప్రవీణ్ గౌడ్, పద్మా వెంకటేష్, గోరియా నాయక్, కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్, రమేష్, సుధాకర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, రవీందర్, మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజన భక్త బృందం, మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అడ్వాన్స్ సప్లమెంటరీ ఫలితాల్లో అగ్రస్థానంలో జిబిఆర్ విద్యార్థులు

**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి) :** ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్ష ఫలితాల్లో అనపర్తి “జిబిఆర్” జూనియర్ కళాశాల విద్యార్థులు వివిధ గ్రూపుల్లో అగ్రస్థానంలో నిలిచారని ప్రిన్సిపాల్ పిఆర్ఎల్ స్వామి తెలిపారు .శనివారం విడుదలైన అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల్లో జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను దుప్పలపూడి రమ్య 466, డివిస్వీ పూజిత, వి లక్ష్మీ వాణి, జి నవ్యసర 465, కే ఎస్ ఎస్ తులసి రెడ్డి, జిఎల్ సాయి సౌమ్య 464, పి పావని సాయి, కేఎల్ సత్య శ్రీ 463, పి



భువనేశ్వరి, సిహెచ్ అఖిల్, డివై విజయశ్రీ 462, ఎం బాలశ్రీ, ఎం.ఎస్ హర్షిని, పి సి జి కే జయశ్రీ, టి సంతోష్ 461, షేక్ పాహిమున్నీషా, సిహెచ్ హేమ గీతిక, డి వినీల, ఎన్ సాయి మౌనిక రెడ్డి 460 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. బైపిసి విభాగంలో ఎం మానస 440 మార్కులకు గాను ఎం మానస 432, ఎన్ ప్రియదర్శిని 431, ఎస్ వైష్ణవి 429 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపల్ స్వామి తెలిపారు. సీఈసీ విభాగంలో ఎం ప్రజ్ఞ షరీన్ 500 మార్కులకు 482, ఎం ఎం చందన విహారిక 466, బి సురేఖ 430, జూనియర్ ఇంటర్ హెచ్ఈసి విభాగంలో 500 మార్కులకు బి సి డి 451 సాధించినట్లు ప్రిన్సిపల్ పి ఆర్ ఎల్ స్వామి వివరించారు. టౌన్, నియోజవర్గ స్థాయిలో ప్రథమంగా నిలిచిన విద్యార్థులను జిబిఆర్ సంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ తేతలి ఆదిరెడ్డి (కొండబాబు), డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎన్ పి అబ్బాయి రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ గొలుగూరి జగన్నాథరెడ్డి, డైరెక్టర్లు బి రత్నారెడ్డి, డివిఆర్‌పి పాపిరెడ్డి, కె హరినాథ రెడ్డి, మల్లిడి ఉమా వెంకటరెడ్డి అభినందించారు.

# వాగ్దానాన్ని నిలబెట్టుకుంటున్న కాంగ్రెస్

కొందుర్గు మండలం లాలాపేట, బైరంపల్లి గ్రామాలలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు అనుమతి పత్రాలు అందజేత పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు జితేందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మాజీ పార్లమెంట్ అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి సీనియర్ నాయకులు రాయి కంటి కృష్ణారెడ్డి కొందుర్గు మండలం లాలాపేట బైరంపల్లి గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ లాలాపేట గ్రామంలో 9 మందికి అలాగే బైరంపల్లి గ్రామంలో 22 మందికి తెలంగాణ ప్రజా ప్రభుత్వం గౌరవ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ ఆదేశానుసారం అందజేశామని తెలిపారు. మొదటి విడతలో ఇల్లు మంజూరు కాని వారికి తరువాత ఖచ్చితంగా మంజూరు అవుతుందని ఎవరు ఆందోళన చెందొద్దని తెలిపారు. గత ప్రభుత్వం పదేళ్లపాటు డబుల్ బెడ్ రూమ్ ల పేరుతో కాలయాపన చేసిందని కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో అధికారంలోకి వచ్చిన సంవత్సరం లోపే డబుల్ బెడ్ రూమ్ల ఇల్లు ప్రక్రియ ప్రారంభించడం చాలా సంతోషమని దీనివలన పేదలకు ఐదు లక్షల ఆర్థిక సహాయం అందుతుందని తద్వారా గ్రామాల అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ఇల్లు మంజూరు అయిన లబ్ధిదారులు వారం రోజులలోపు బేస్మెంట్ ప్రక్రియ ప్రారంభించాలని



కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు వార్డు మెంబర్స్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# కేటీఆర్‌కు నోటీసులు జారీ చేసిన సుప్రీంకోర్టు



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం 25వేల కోట్ల అవినీతికి పాల్పడిందని ఆయన చేసిన వ్యాఖ్యలపై సుప్రీం ఈ నోటీసులు జారీ చేసింది.కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణ దాఖలు చేసిన పిటిషన్ పై శుక్రవారం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ సతీష్ చంద్ర శర్మతో కూడిన ధర్మాసనం ఈ పిటీషన్‌ను విచారించింది. మూసీ ప్రక్షాళన పేరుతో 25వేల కోట్ల స్కామ్ చేశారని కేటీఆర్ ఆరోపించారు. ఈవ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఆత్రం సుగుణ ఉట్నూర్ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో ఆయనపై కేసు నమోదు అయింది.ఉట్నూర్ పీఎస్ లో తనపై నమోదు అయిన కేసును కొట్టివేయాలని కోరుతూ గతంలోనే కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. వాదనలు విన్న అనంతరం కోర్టు ఈ ఎఫ్ఐఆర్ ను క్వాష్ చేసింది.దీం దీంతో హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ ఆత్రం సుగుణ సుప్రీంకోర్టును ఆశ్రయించారు.ఆమె దాఖలు చేసిన పిటిషన్ పై సుప్రీంకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. ఈ పిటిషన్ పై కేటీఆర్ సమాధానం చెప్పాలంటూ జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ సతీష్ చంద్ర శర్మతో కూడిన ధర్మాసనం కేటీఆర్ కు నోటీసులు జారీ చేసింది. ఈ నోటీసులపై కేటీఆర్ ఎలా స్పందిస్తారో చూడాలి.

# త్యాగానికి ప్రతికగా బక్రీద్ పండుగ

## టి యు డబ్ల్యూ జే, ఐజేయు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎండి సలీం పాషా



**తెలుగు వెలుగు జూన్ 7**

బక్రీద్ పండుగ ప్రచురించుకొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన రంగారెడ్డి జిల్లా టీ యూ డబ్ల్యూ జె, ఐ జె యూ అధ్యక్షులు ఎండీ సలీం పాషా, గుడ్డి మల్కాపూర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ శేరీ అనంతరెడ్డి, శనివారం బక్రీద్ పండుగ పురస్కరించుకొని శంకరపల్లి పట్టణంలోని ఈద్గాలో ముస్లిం సోదరులు ప్రత్యేక నమాజ్ చేశారు, ఈ కార్యక్రమంలో ముస్లిం నాయకులు ఎండీ జకీర్, రఫీయొద్దీన్, సయ్యద్ ముంతాజ్, ఎండీ బేగ్ సబ్, ఎండీ యాజస్,తౌఫిక్,సర్తజ్, ఇంతియాజ్, ఖాదీర్, మైమూద్, తదితరులు పాల్గొన్నారు

# గచ్చిబౌలి ఏఐజీ ఆస్పత్రిలో చెలరేగిన మంటలు



హైదరాబాద్ లోని గచ్చిబౌలి ఏఐజీ హాస్పిటల్ లో జూన్ 7న ఉదయం అగ్ని ప్రమాదం జరిగింది. హాస్పిటల్ గ్రౌండ్ ఫ్లోర్ ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. పార్క్ చేసిన అంబులెన్సు లో మంటలు చెలరేగడంతో అంతటా వ్యాపించాయి. మంటలను గుర్తించిన ఆస్పత్రి సిబ్బంది వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి వచ్చిన ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పివేస్తున్నారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. కాసేపు ఏఐజీ ఆస్పత్రి దగ్గర భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. పోలీసులు ట్రాఫిక్ క్లియర్ చేశారు. మంటలు చెలరేగడంతో ఆస్పత్రిలోని రోగులు ఆందోళనకు గురయ్యారు. వేలాది మంది రోగులకు ప్రమాదం తప్పడంతో అందరు ఊపిరి పీల్చుకున్నారు.

# శిల్పారామంలో అలరించిన భరతనాట్య నృత్య ప్రదర్శన




**శేరిలింగంపల్లి, జూన్ 7:** మాదాపూర్ లోని శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం భరతనాట్యం, కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. చెన్నై నుండి విచ్చేసిన భరతనాట్య కళాకారిణి రాజేశ్వరి తన ప్రదర్శనలో స్వరజతి, జావళి, అర్ధనారీశ్వరం అంశాలను ప్రదర్శించి మెప్పించారు. శ్రీముఖి నృత్యాలయా నాట్యగురువు మనస్విని కోసూరు గారి శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో రంగ పూజ, గజవదాన బెడువే, జయము జయము, ముద్దుగారే యశోద, గరుడ గమన, నారాయణతే నమో నమో, కృష్ణం కలయసఖి, కృష్ణ శబ్దం వంటి అంశాలను మనస్విని, అంజనా, రుక్మిణి, హిమశ్రీ, శ్రీలేఖ, భువన, సహస్ర, హరిణి, దివ్య శ్రీ, ఆరాధ్య, శ్రీనిక, రుత్విక, అన్విక, విజయ శ్రీ, పూర్వీక, మాన్విత, హరి హర మొదలైన కళాకారులూ ప్రదర్శించి సందర్శకులను ఎంతగానో మెప్పించారు.

# హాఫీజ్ పేట్‌లో ఘనంగా బక్రీద్ పర్వదిన వేడుకలు



**శేరిలింగంపల్లి, జూన్ 7:** మాదాపూర్ లోని శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం భరతనాట్యం, కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. చెన్నై నుండి విచ్చేసిన భరతనాట్య కళాకారిణి రాజేశ్వరి తన ప్రదర్శనలో స్వరజతి, జావళి, అర్ధనారీశ్వరం అంశాలను ప్రదర్శించి మెప్పించారు. శ్రీముఖి నృత్యాలయా నాట్యగురువు మనస్విని కోసూరు గారి శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన లో రంగ పూజ, గజవదాన బెడువే, జయము జయము, ముద్దుగారే యశోద, గరుడ గమన, నారాయణతే నమో నమో, కృష్ణం కలయసఖి, కృష్ణ శబ్దం వంటి అంశాలను మనస్విని, అంజనా, రుక్మిణి, హిమశ్రీ, శ్రీలేఖ, భువన, సహస్ర, హరిణి, దివ్య శ్రీ, ఆరాధ్య, శ్రీనిక, రుత్విక, అన్విక, విజయ శ్రీ, పూర్వీక, మాన్విత, హరి హర మొదలైన కళాకారులూ ప్రదర్శించి సందర్శకులను ఎంతగానోమెప్పించారు .మియాపూర్ డివిజన్ పరిధిలోని హాఫీజ్ పేట్ లో బక్రీద్ పర్వదిన వేడుకలు ముస్లిం మైనారిటీ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఉదయం ఊరేగింపుగా మసీదులు, ఈద్గాల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ధార్మికో ఉపన్యాసం చేశారు. దైవ ప్రవక్త ఇబ్రహీం మహెూన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ బక్రీద్ పండుగను జరుపుకు‌న్నారు. బక్రీద్ ధనిక,పేద అన్న తారతమ్యం లేకుండా రాగద్వేషాలకు అతీతంగా మైనారిటీలందరూ భక్తిశ్రద్ధలతో ఈ పండుగను జరుపుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ దాన గుణం, సేవాగుణం అలవర్చుకోవాలని చెప్పారు. పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ, బంధుమిత్రులతో సంతోషంగా గడిపారు. బక్రీద్ విశిష్టతలో భాగమైన ఖుర్బానీ ని చుట్టుపక్కల వారికి దానంగా అందజేశారు.

## బక్రీద్ సందర్భంగా ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్



బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ ఆర్కే సాయన్న ముదిరాజ్‌దేశంలోని ముస్లిం ప్రజానీకానికి బక్రీద్ సందర్భంగా ఈద్ ముబారక్ తెలియజేసిన బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్. ఈ సందర్భంగా దేశంలో ముస్లింలు మరియు హిందువులు కలిసికట్టుగా జీవిస్తారని ఐక్యమత్యంగా ఉంటారని అన్నారు. భారతదేశంలోని ప్రజలు అన్ని మతాలను సాదరంగా గౌరవిస్తారని అన్నారు. ఇక్కడి ప్రజల మధ్య తారాతమ్యాలు ఉండవని అన్నారు. హిందూ ముస్లిం భాయి భాయి అని అన్నారు కార్యక్రమంలో అంజన సత్యనారాయణ యాదవ్, సుబ్రహ్మణ్యం, మరియు ముస్లిం సోదరులు పాల్గొన్నారు దేశ ప్రజలందరికీ బక్రీద్ పండుగ ఈద్ ముబారక్ తెలియజేసినారు

# డ్రగ్స్ వాడుతున్న డాక్టర్లు ఆరోగ్య వ్యవస్థకు ముప్పు

### డాక్టర్ల వ్యక్తిగత జీవిత సమస్యలు రోగులపై ప్రభావం

డాక్టర్లపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ కరువుజిల్లాలో వైద్యులు విచ్చలవిడిగా డ్రగ్స్ వాడుతున్నట్లు సమాచారం వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 7 తెలుగు వెలుగు:వికారాబాద్ జిల్లాలో వైద్యం అందించే డాక్టర్ విచ్చలవిడిగా డ్రగ్స్ వాడుతున్నట్లు జిల్లాలో గుసగుసలు వినిపిస్తు న్నాయి. ప్రజల జీవితాన్ని కాపాడే దేవుళ్ళుగా కనిపించే వైద్యులు స్వయంగా జీవితాన్ని నాశనం చేసుకునే దారిలో నడుస్తున్నారంటే ఇది భయానక మైన సత్యం. జిల్లాలో ఆరోగ్యాన్ని బలోపేతం చేయాల్సిన వైద్యులు స్వయంగా మత్తులో మునిగిపోతున్నారని వైద్యం చేయించుకోవడానికి వచ్చిన రోగులు వాపోతున్నారు. వైద్యులు డ్రగ్స్ వాడకం వల్ల రోగుల్లో కలవరం పెడుతున్నాయి. డ్రగ్స్ కు బానిసలుగా మారి జీవితాలు నాశనం చేసుకుంటూ వైద్యం కోసం వచ్చిన రోగులకు ఇష్టాను సారంగ వైద్యం అందిస్తున్నారని రోగులు మండిపడుతున్నారు. వైద్యులు మనకు ఆరోగ్య కాపలదారులు, వారు బలహీనపడితే సమాజం బలహీనమవుతుంది, మత్తు పదార్థాల బానిసత్వం నుంచి వారిని బయటపడే వలసిన అవసరం ఉన్నతాధికారులపై ఉందని ఉన్నత అధికారులు వైద్యులపై పకడ్బందీ పర్యవేక్షణ నిర్వహించి డాక్టర్లు డ్రగ్స్ వాడకుండా చూడాలని జిల్లా ప్రజలు జిల్లా వైద్య అధికారులను కోరుతున్నారు.




# వికారాబాద్‌లో ఘనంగా పైలట్ రోహిత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 7 తెలుగు వెలుగు:**తాండూరు మాజీ శాసనసభ్యులు ,పైలెట్ రోహిత్ రెడ్డి జన్మదిన వేడుకల్ని వికారాబాద్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. రోహిత్ రెడ్డి జన్మదిన సందర్భంగా వికారాబాద్ లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన అనంతగిరి అనంత పద్మనాభ స్వామి దేవాలయంలో వికారాబాద్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు యంగ్ లీడర్స్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు, నిఖిల్ కిషోర్, బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టైగర్ కృష్ణయ్య. టిఆర్ఎస్ యూత్ జిల్లా నాయకులు ఉన్నారు. కృష్ణ ల ఆధ్వర్యంలో అనంతగిరిలో కేక్ కట్ చేయడం జరిగింది., దేవాలయంలో పూజారులు వేధ ఆశీర్వచనం, నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రోహిత్ రెడ్డి అభిమానులు పెద్ద ఎత్తున హాజరై,రోహిత్ రెడ్డికి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాదిరెడ్డిపల్లి మాజీ ఎంపిటిసి,ఎం .విజయ్ కుమార్, మాదిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ ప్రభాకర్, భూమోల. స్టాలిన్ తేజ, బాలవర్ధన్ రెడ్డి, జగన్, ప్రవీణ్ , రిషి, సుభాన్ రెడ్డి, గయాజ్, తిరుమలేష్ ,బందెయ్య, రవి, ఖలీల్, సోహెల్, హుబేద్, మరియు రోహిత్ రెడ్డి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## నిశ్చయతాంబాలాల వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె



**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట**

అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ మండల కేంద్రం దమ్మపేటలోని వినాయక ఫంక్షన్ హాల్‌లో జరిగిన నిశ్చయతాంబాలాల వేడుకలో పాల్గొన్నారు. దమ్మపేటకు చెందిన మల్లారెడ్డి ప్రసాద్%–%శేషకుమారి దంపతుల కుమార్తె సుజన%–%ఆదిత్య పవన్‌ల నిశ్చయతాంబాలాల వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే కాబోయే వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పేరుకున్న చెత్త కుప్పలు పట్టించుకోని అధికారులు

**వికారాబాద్ మున్సిపల్ కేంద్రంలో ఎక్కడ చూసినా చెత్తకుప్పలే**

**విజృంభిస్తున్న మలేరియా, డెంగీ రోగాలు - క్షేత్రస్థాయి తనిఖీలు చేపట్టని కమిషనర్**

**మెరుగు పడని చెత్త సేకరణ - జిల్లా కేంద్రంలో పడకేసిన పారిశుధ్యం**



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 7 తెలుగు వెలుగు:**వికారాబాద్ జిల్లా కేంద్రంలో పేరుకున్న చెత్త కుప్పలు పట్టించుకోని సంబంధిత అధికారులు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని రైతు బజార్ సిద్ధార్థ స్కూల్, సెయింట్ జూడ్స్ హై స్కూల్ పరిసర ప్రాంతంలో చెత్త పేరుకుపోయింది. దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వీధులలో చెత్త పేరకపోవడంతో స్థానిక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. కాలువల నుండి వచ్చే దోమలతో డెంగ్యూ, మలేరియా రోగాల బారిన పడుతున్నామని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమను చెత్త నుంచి విముక్తి కల్పించాలని వాపోతున్నారు. రోజు చెత్త బండి వస్తూనే ఉంది కానీ.. సిద్ధార్థ స్కూల్, సెయింట్ జూడ్స్ హై స్కూల్ పక్కన ఉన్న చెత్తను తొలగించడం లేదని ఆ ప్రాంత ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంలో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనేఆరోపణలు వెల్లువెత్తు తున్నాయి. ఎక్కడ చూసిన చెత్త పేరుక పోయి ప్లాస్టిక్ బాటిల్, ప్లాస్టిక్ కవర్లు, వంటి చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయని వికారాబాద్ మున్సిపల్ ప్రజలు వాపోతున్నారు. వికారాబాద్ మున్సిపల్ కు ఏమైంది..? ప్రతి మున్సిపల్ వాసి మదిలో తొలుస్తున్న ప్రశ్న ఇది. ఎక్కడికక్కడే పేరకపోతున్న వ్యర్థాలు. దాడి చేస్తున్న దోమలు. విజృంభిస్తున్న రోగాలు.. కుక్కల సర్వవిహారం.. తడి పొడి చెత్త సేకరణల వైఫల్యం.. ఇలా చెప్పుకుంటూ పోతే వికారాబాద్ మున్సిపల్ ప్రతి అంశంలోను నిర్లక్ష్యం... అలసత్వం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. వికారాబాద్ మునిసిపల్ పరిధిలో గాడి తప్పిన పాలన. 50 వేల పైగా ఉన్న ప్రజలకు మున్సిపల్ పరిధిలో సేవలు సకాలంలో అందడం లేదు. క్షేత్రస్థాయి తనిఖీలు చేపట్టి.. పరిస్థితులను చక్కదిద్దాల్సిన అధికార యంత్రాంగం పట్టించుకోవడంలేదని పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## మత సామరస్యానికి ప్రతీక, త్యాగానికి ప్రతి రూపంగా నిలిచే పండుగ బక్రీద్

**పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ**



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

బక్రీద్ పర్వదినంను పురస్కరించుకుని ఆల్విన్ కాలనీ డివిజన్ కు చెందిన ముస్లిం సోదరులు కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ నివాసంలో గాంధీని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు ఆరికెపూడి గాంధీ బక్రీదు పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బక్రీద్ పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ,చాలా పవిత్రమైన పండుగ అని,మత సామరస్యానికి ప్రతీక అని ,త్యాగానికి ప్రతి రూపంగా నిలిచే ఈ పండుగ రోజున సమస్త మానవాళికి శాంతి చేకూరాలని అన్నారు. మత సామరస్యాన్ని ప్రతిభింభించేలా బక్రీద్ పండుగను భక్తి శ్రద్దల తో జరుపుకోవాలని కోరుకుంటూ ముస్లిం సోదర సోదరీమణులందరికి బక్రీద్ పర్వదిన శుబాకాంక్షలు తెలియజేశారు. బక్రీద్ చాలా పవిత్రమైన పండుగ అని ,మత సామరస్యానికి ప్రతీక అని ,ముస్లిం సోదరులందరు పండుగను చక్కటి వాతావరణం లోకుటంబ సభ్యుల మధ్య ఆనందాయకంగా,సంతోషకరంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రఘుపతి రెడ్డి, ప్రసాద్, రామచంద్రారెడ్డి, అనిల్ మరియు ముస్లిం సోదరులు ఇస్మాయిల్, మున్నా, కైసర్, చాంద్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టిఆర్ఎస్ పార్టీ నాయకులు అనిల్ నింకర్ జన్మదిన వేడుకలు

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

కూకట్పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అనిల్ నీంకర్ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కూకట్పల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ సతీష్అరోరా కేక్ కట్ చేసి శాలువాతో అనిల్ ని సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పవన్ కుమార్. రాజశేఖర్ రెడ్డి. శరత్.రాదే శ్యామ్. నాగేశ్వరరావు. సత్య ప్రకాష్ .లక్ష్మణ్. చిక్కం వంశీ.పాతూరు గోపి. రాజేష్ రాయ్. సాయి శ్రీనివాస్. .ప్రభాకర్. దినేష్. మోజెస్. రావెల్. నాని.సురేష్. రెడ్డి. దేవరాజ్. తదితరులు పాల్గొన్నారు.



# నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వ్యాపారాలు కొనసాగిస్తేనే అభివృద్ధి

## వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

ఏ వ్యాపారంలోనైనా నాణ్యత, విశ్వసనీయత ప్రముఖ పాత్ర వహిస్తాయని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. ప్రముఖ హోటల్ నిర్వహకుడు నారా యణ మిత్రబృందం నూత నంగా చింతల్ లో ఏర్పాటు చేసిన లెమన్ రిడ్జ్ హోటల్ ను ఆయన శు క్రవారంకూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, కుత్బు ల్లాపూర్ మాజీ శాసనసభ్యుడు శ్రీశైలం గౌడ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ వినియోగ దారులు మెచ్చేలా మన సేవలు ఉంటే వ్యాపారం దిగుణీకృతమవుతుందన్నారు. బండి రమేష్ మాట్లాడుతూ వాటర్ హోటల్ కు అవసరమైన కూరగాయలు పండ్లు పాలు ఇతర వస్తువులను డైరెక్ట్ గా రైతుల నుంచి కొనుగోలు చేయడం ద్వారా నాణ్యమైన వస్తువులు లభించడంతోపాటు తక్కువ ధరకే దొరికే అవకాశం ఉంటుందన్నారు. ఇది అటు రైతులకు ఇటు కొనుగోలుదారులకు ఇద్దరికీ వేలు జరుగుతుం దన్నారు. ఈ కార్యక్ర ిమంలో నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, లక్ష్మయ్య, రాఘవేంద్ర, శివా చౌదరి రమణ తదితరులు పాల్గొన్నారు.

# రాందేవ్ రావ్ ఆసుపత్రికి హరిత పురస్కారం

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ప్రకృతిని రక్షించే దిశగా అంకితభావంతో చేసిన కృషికి గుర్తింపుగా రాందేవ్ రావ్ ఆసుపత్రి కి ఈ సంవత్సరం యశోద హాస్పిటల్, హెల్ప్ ఆర్గనైజషన్ సంయుక్తంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆసుపత్రి కి హరిత పురస్కారం లభించింది.కూకట్పల్లి లో రాందేవ్ ఆసుపత్రి ని కూకట్పల్లి ఊపిరితిత్తులు ( లంగ్స్ ఆఫ్ కూకట్పల్లి) గా అభివర్ణించడం జరిగింది.ఈ పురస్కారం పచ్చదనం పరిరక్షణ గురించే కాకుండా %ఋటవ దీఱశీ ఎవఎఝశ్రీ% వాడకం, %ూూ% మరియు సోలార్ వాడకం గురించి కూడా పరిణలోకి తీసుకొని ఇవ్వడం జరిగింది.పర్యావరణ పరిరక్షణ, మొక్కల నాట్లు, ఆకుపచ్చ పరిసరాల ఏర్పాటులో మా సంస్థ చేసిన నిరంతర శ్రమకు ఈ పురస్కారం ఒక ప్రేరణగా నిలుస్తుంద నీ ఆస్పత్రి వర్గాలు తెలియజేశాయి. ఈ గౌరవం మాకు లభించి నందుకు అందరికి ధన్యవా దాలు తెలియజేస్తున్నామ నీ ఈ విజయానికి తోడ్పడిన ప్రతి ఒక్కరికీ మనఃపూర్వక కృతజ్ఞతలు భవిష్యత్తులో కూడా మరింత ఉత్సాహంగా పర్యా వరణ హిత కార్యకలాపాలు కొనసాగిస్తామని, ఆసుపత్రి సీఈఓ



డాక్టర్ యోబు తెలిపార ు.రాందేవ్ రావ్ ఆసుపత్రి తరుపున ఈ అవార్డుని యోబు డాక్టర్ స్వాతి రెడ్డి లు స్వీకరించారు.

# సప్లిమెంటరీ ఫలితాల్లో ఎంఎన్ఆర్ విద్యార్థుల విజయ ప్రభంజనం



**తెలుగు - వెలుగు,తూ.గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** రాష్ట్రస్థాయి ర్యాంకులతో అనపర్తి ఎం.ఎన్.ఆర్ విద్యార్థుల జోరుఏపి రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్ అడ్వాన్స్ సప్లమెంటరీ ఫలితాల్లో అనపర్తి ఎం.ఎన్.ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించి ప్రభంజనం సృష్టించారని ప్రిన్సిపల్ తాడి సతీష్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రిన్సిపల్ తాడి సతీష్ రెడ్డి మాట్లాడుతూ ఎంపీసీ గ్రూపులో కొవ్వూరి మానస 470 మార్కులకు గాను 466 మార్కులతో రాష్ట్రస్థాయి రెండవ ర్యాంక్, అనపర్తి నియోజక ివర్గం మొదటి ర్యాంక్ సాధించడం జరిగిందని తెలిపారు. బైపిసి గ్రూపులో 440 మార్కులకు గాను ఓగిరెడ్డి జనని శ్రీ 434 మార్కులతో రాష్ట్రస్థాయి నాల్గవ ర్యాంకు,అనపర్తి నియోజక ివర్గంలో మొదటి ర్యాంక్, సీఈసీ గ్రూపులో 500 మార్కులకు గాను బి కామేశ్వరి 481 మార్కులు సాధిం చారని తెలిపారు. ఎంపీసీ గ్రూపులో కె.సంధ్యా - 464, టి.అవినాష్ రెడ్డి - 464, ఎం.దివ్య - 464, వి.హితేంద్ర శ్రీ ధర్మా రెడ్డి - 464, టి.నందిని - 460, వి.స్నేహ లత - 460, ఎస్.సాధ్వి శ్రీ - 457, ఎ.నందిని - 457, పి.అమృత శ్రీ - 456, జి.కృష్ణవేణి - 455, కె.బాల సాయింద్ర రెడ్డి - 453, ఎన్.వైష్ణవి దేవి - 452, ఎస్.బిందు శ్రీ - 452, టి.నరేంద్ర - 450, పి.గోపాల కృష్ణ సాకేత్ - 450, కె.దివ్య - 448, ఎ.హంసలేఖ - 446, డి.శివ తేజస్విని - 446, కె.జస్వంత్ - 444, షేక్. అహ్మద్ హుస్సేన్ - 444, ఎస్.సుబాష్ రెడ్డి - 444, ఎన్.యశస్వి - 443, ఎ.వీర లక్ష్మి - 441, ఆర్.పూర్ణ శేఖర్ - 441, కె.అమృత రెడ్డి - 439, ఎం.షరన్ తేజ - 438, కె.గణేష్ కుమార్ - 438, ఎ.భావ్య మహాలక్ష్మి - 436, ఎస్.సుజాత - 435, ఎస్.నాగేశ్వరి - 434, వై.సత్య సాయి చంద్రిక - 427, కె.నాగ వెంకట తారుణ్ - 426, కె.బాల వీర శివ ఫణీంద్ర రెడ్డి - 422, ఎస్.సిద్ధార్థ - 422, ఎస్.మేఘనా రెడ్డి - 421, పి.మధు - 420, కె.హేమ దేవి - 418, కె.నైమిషా కీర్తనా - 415, ఎం.తేజస్వి - 409, ఎం.యువల్లికా లహరి - 407, టి.రామా దేవి - 407, పి.సత్య సాయి దేవి - 405, ఎం.ఈశ్వరి - 403, టి.చైతన్య శేఖర్ రెడ్డి - 402, ఎస్.ప్రమీల - 401, డి.శివ నాగ దేవి - 400, ఎన్.యశ్వంత్ కళ్యాణ్ బాబు - 400 మార్కులు సాధించారని ప్రిన్సిపల్ సతీష్ రెడ్డి చెప్పారు. బైపీసీ గ్రూపులో పి.మౌనిక లక్ష్మి - 429, ఎన్.కారుణ - 427, వై.శ్రీ సంధ్య - 418, పి.నిషాంత్ రాజ్ - 411, కె.గణేశ్ రామ్ చరణ్ రెడ్డి - 410, జి.సుదీప - 405 మార్కులు సాధించారని సీఈసీ గ్రూపులో కె.జై రామ్ రెడ్డి - 460, ఎం.సంతోష్ కుమార్ - 438, ఆర్.లక్ష్మి - 422, ఆర్.జయశ్రీ చంటి లక్ష్మి దుర్గ - 418, కె.రోహిణి శ్రీ - 416, ఎం.నాగ గౌరీశ్వర్ - 401 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపల్ సతీష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎం.ఎన్.ఆర్ విద్యాసంస్థల చైర్మన్ మల్లిడి అనంత సత్యనారా యణరెడ్డి మాట్లాడుతూ అతి తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందిస్తూ గ్రామీణ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పునాదిగా నిలవడం చాలా ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సత్యభామ స్కూల్ డైరెక్టర్ మల్లిడి మాధవి లత, శ్రీ సాయి మాధవి డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్స్ ఎన్.నవీన్, టి.రామభద్రారెడ్డి,అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

# వికారాబాద్ మండల కార్యవర్గ సమావేశంలో

# ముఖ్య అతిథి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 7 తెలుగు వెలుగు** :వికారాబాద్ మండల కార్యవర్గ సమావేశం మండలం అధ్యక్షులు శివరాజ్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య ఆతిథి గా జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి మోడీ యొక్క పథకాలను తీసుకెళ్లాలని కోరారు అలాగే ప్రతి గ్రామం లొ పార్టీ ఇచ్చినా కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు గతంలో ఈ రాష్ట్రాన్ని పాలించినా బి ఆర్ స్ పార్టీ, ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ గాని తెలంగాణ ప్రజలకు చేసింది ఏమి లేదు,తెలంగాణ ప్రజలు భారతీయ జనతా పార్టీ కి ఓట్ వేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలియజేసారు.ప్రదాన మంత్రి నరేంద్ర మోడీ 11 సంవత్సరాలలో భారత దేశాన్ని 4వ ఆర్థిక శక్తి గా నిలబెట్టారు అని టెర్రరిజాన్ని ప్రోత్సాహస్తున్న పాకిస్తాన్ కి గట్టిగ బుద్ధి చెప్పారని దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచారు.తెలంగాణ లొ కూడా భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తే డబుల్ ఇంజన్ సర్కా ర్ ద్వారా వేగవంతమయినా అభివృధి జరుగుతుందని వారు తెలియజేసారు.




దానికన్నా ముందు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సదానంద్ రెడ్డి, వడ్ల నందు,అమరేందర్ రెడ్డి , బస్వలింగం, గోపాల్ రెడ్డి కార్యకర్తలకు దిశానిర్దేశం చేసారు.ఇదే సమావేశం లొ నూతన కమిటీ సభ్యులు ప్రకటించడం జరిగింది ఇందులోప్రధాన కార్యదర్శులు బేగరి గోపాల్, మాష్టి,శ్రీశైలం ఉపాధ్యక్షులు,నరేష్,ప్రవీణ్,సూర్య ప్రకాష్ రెడ్డి,సురే ందర్ రెడ్డి,కార్యదర్శులు మల్లేష్,రాఘవేందర్ రెడ్డి, లక్ష్మి,యాదగిరి కోశాధిగారి పరమేష్ ని నియమించడం జరిగింది.

# కూకట్పల్లిలో ఘనంగా బక్రీద్ వేడుకలు



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలలో శనివారం ముస్లిం సోదరులు బక్రీద్ వేరుకలను ఘనంగా జరుపుకున్నారు. మూసాపేట లోని ఈద్గాలో బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒక్కరినొక్కరు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మూలూసాబ్, మహ్మద్ , చున్ను పాషా, మొయిజు తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ వేడుకల్లో పాల్గొన్న ఎర్రబెల్లి సతీష్ రావు



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

శేరిలిం గంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆల్విన్ కాలనీ డివిజన్ శంషుగూడ ఈద్గా ప్రాంగణంలో ముస్లిం మైనార్టీ, ఈద్గా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బక్రీద్ ప్రత్యేక ప్రార్థనలకు ముఖ్య అతిథులుగా బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు పాల్గొని ముస్లిమ్ సోదరులతో కలిసి నమాజ్ ప్రార్థన చేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగశుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన "మాజీ ఎమ్మెల్యే సత్తి"



**తెలుగు - వెలుగు,తూ.గో. జిల్లా బ్యూరో (అనపర్తి):**

అనపర్తి మండలం పొలమూరు ఉప సర్పంచ్ సత్తి సూరారెడ్డి, సత్తి వెంకటరెడ్డి (బ్రదర్స్) పెదనాన్న సత్తి అమ్మిరెడ్డి ఇటీవల మృతి చెందారు.ఈ సందర్భంగా శనివారం వైసిపి అనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అమ్మిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే సత్తితో పాటు జెడ్పీటీసీ మాజీ ప్రతిపక్ష నాయకులు సత్తి రామారెడ్డి, ఎంపీటీసీ సత్తి కనకా రెడ్డి, సత్తి అమ్మిరెడ్డి (దొరబాబు), తమలంపూడి ఆదిరెడ్డి, మాజీ ఎంపీటీసీ గుడాల మాచర రావు, సత్తి ముసలారెడ్డి, సీరం రాజు, వైసిపి నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

# మండలం ఘనంగా భక్రీద్ పర్వ దిన వేడుకలు



తెలుగు వెలుగు (ఎయిర్ గట్ల మండలం ) నిజామాబాద్ జిల్లా ఈరోజు ఏ ర్గట్ల మండలంలోని ఎనిమిది గ్రామాల్లో ముష్కిమ్ సోదరులు ఇదగా వద్ద భక్తి శ్రద్ధలతో ప్రత్యేక నమాజ్ చేసి భక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమల్లో ముష్కిమ్ సోదరులు, తదితరులు, పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు రూ.లక్ష రుణ సౌకర్యం

## కొత్తపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీలో

## ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**(తిమ్మాపూర్జూన్07):-**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో లబ్ధిదారులకు ఆర్థికంగా మరింత వెసులుబాటు కల్పించేందుకు మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణ సౌకర్యం కల్పిస్తున్నట్టు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వెల్లడించారు. తిమ్మాపూర్ మండలం కొత్తపల్లిలోని సాయిరాం గార్డెన్స్ లో మండలానికి చెందిన 416 మమజు లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు (ప్రొసీడింగ్స్) పత్రాలను ఆయన అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపట్టే లబ్ధిదారులకు ఆర్థికంగా చేయూతనిందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మహిళా గ్రూపు ల ద్వారా లక్ష రూపాయల మేరకు రుణం పొందేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందన్నారు.

# పీఆర్సీని వెంటనే అమలుచేయాలి

- ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీచేయాలి
- మ్యానిఫెస్టో లోని హామీలను అమలు చేయాలి - టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి



**చర్ల, జూన్ 07 :** శనివారం సాయంత్రం చర్ల లో రాంబాబు అధ్యక్షతన జరిగిన టిఎస్ యుటిఎఫ్ మండల కమిటీ సమావేశంలో చావ రవి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 2023 అసెంబ్లీ ఎన్నికల నాటికి బకాయి పడిన మూడు వాయిదాల డిఎ ను పదిహేను రోజుల్లో విడుదల చేస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించినప్పటికీ అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నా హామీని నిలుపుకోలేక పోయిందని విమర్శించారు. ఉద్యోగుల ఆరోగ్య పథకాన్ని అన్ని యాజమాన్యాల ఉద్యోగులకు వర్తింపజేయాలని, పీఆర్సీ ఇప్పటికే 23 నెలలు ఆలస్యమైనందున వెంటనే నివేదిక తెప్పించుకుని అమలు చేయాలని డిమాండ్ చేశారు.విద్యా శాఖలో పర్యవేక్షణ అధికారులు డిఈఓ, డిప్యూటీ ఇఓ, ఎంఈఓ పోస్టులను శాశ్వత ప్రాతిపదికన నియమించాలని కోరారు. వేసవి సెలవులు ముగిసేలోగా ఖాళీగా ఉన్న 700 హైస్కూలు ప్రధానోపాధ్యాయుల పోస్టులకు, ఇంకా స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు పదోన్నతులు ఇవ్వాలని రవి డిమాండ్ చేశారు.రాష్ట్ర కార్యదర్శి బి రాజు మాట్లాడుతూ బడిబాట ముగిసేవరకు ఉపాధ్యాయుల సర్దుబాటు ను వాయిదా వేయాలని, మెమో 1267 ను సవరించాలని డిమాండ్ చేశారు. టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు బి మురళీ మోహన్ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించాలని, తరగతికొక ఉపాధ్యాయుడిని నియమించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశం లో టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు నంది కృష్ణ, జిల్లా కార్యదర్శి సోడె విజయ్ కుమార్, గిరిజన సంక్షేమ విభాగం కన్వీనర్ తేజావత్ బాలు, మండల ప్రధాన కార్యదర్శి ఉయిక బాలకృష్ణ, శ్యామల,సావిత్రి, యం. యాడమరాజు, హిమగిరిబాబు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# హోంమంత్రి అమితాషాని కలిసిన ఛత్తీస్గఢ్ సిఎం



**చర్ల, జూన్ 07 :**
తెలంగాణ సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి శుక్రవారం న్యూఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కలిశారు. ఈ సందర్భంగా, రాష్ట్రంలో మావోయిస్టు వ్యతిరేక కార్యకలాపాలలో ఇప్పటివరకు సాధించిన విజయాలు, బస్తర్ ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి ముఖ్యమంత్రి వివరణాత్మక సమాచారాన్ని అందించారు. రాష్ట్ర ప్రభుత్వ కొత్త వ్యూహం, కేంద్రం మద్దతుతో నక్సల్ నిర్మూలన ప్రచారం నిర్ణయాత్మక దశకు చేరుకుందని ముఖ్యమంత్రి అన్నారు. గత ఒకటిన్నర సంవత్సరాలలో నిర్వహించిన తీవ్ర ప్రచారాలు సానుకూల ఫలితాలను ఇచ్చాయి. 1,428 మంది మావోయిస్టులు లొంగిపోయారని, ఇది గత ఐదేళ్లతో పోలిస్తే గణనీయమైన పెరుగుదల అని ముఖ్యమంత్రి అన్నారు. 205 ఎన్‌కౌంటర్లలో 427 మంది మావోయిస్టులు మరణించారని ముఖ్యమంత్రి శ్రీ సాయి తెలియ జేశారు, వారిలో సంస్థ అగ్ర నాయకుడు జనరల్ సెక్రటరీ బసవ రాజు, కేంద్ర కమిటీ సభ్యుడు సుధాకర్ వంటి అపఖ్యాతి పాలైన మావోయిస్టులు ఉన్నారు. దీనితో పాటు, రాష్ట్రంలో 64 కొత్త ఫార్వర్డ్ సెక్యూరిటీ శిబిరాలను ఏర్పాటు చేశారు, ఇది భద్రతా నెట్‌వర్క్‌ను బలోపేతం చేసింది. ఈ భద్రతా శిబిరాల చుట్టూ ఉన్న గ్రామాలకు విద్యుత్, తాగునీరు, ఆరోగ్య సేవలు మరియు పాఠశాలలు వంటి ప్రాథమిక సౌకర్యాలు ఇప్పుడు వేగంగా అందించబడుతున్నాయని ఆయన తెలియజేశారు. 'నియాద్ నెల్లనార్ పథకం' కింద గుర్తించబడిన 146 గ్రామాల్లో 18 రకాల కమ్యూనిటీ సేవలు మరియు 25 రకాల ప్రభుత్వ పథకాలు సమగ్ర పద్ధతిలో అమలు చేయబడుతున్నాయి, ఇది ప్రభుత్వ వ్యవస్థపై స్థానిక ప్రజలకు నమ్మకాన్ని పెంచింది.ముఖ్యమంత్రి సాయి సమర్పించిన ప్రగతి నివేదికను హోం మంత్రి అమిత్ షా ప్రశంసించారు. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వ ప్రయత్నాల కారణంగా మావోయిస్టు కార్యకలాపాలపై నిర్ణయాత్మక నియంత్రణ సాధ్యమవుతోందని, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అన్ని విధాలుగా సహాయం అందిస్తూనే ఉంటుందని అన్నారు.

# ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి

## మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి : సిపిఎం పార్టీ డిమాండ్




**చర్ల, జూన్ 07 :**
చర్లలో శనివారం బిఎస్ రామయ్య భవన్ నందు కారం నరేష్ అధ్యక్షతన జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశంలో మచ్చ వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడారు. భారతదేశంలోని ఏజెన్సీ ప్రాంతంలో విస్తారమైన ఖనిజ సంపద ,జల వనరులు, ప్రకృతి వనరులు ఉన్నాయని వాటన్నింటినీ కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టడం కోసమే కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తుందని విమర్శించారు. అటవీ ప్రాంతంలోని ఆదివాసీ ప్రజలను వెళ్లగొట్టడానికి నిశ్చయించుకున్న కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులను సాకుగా చూపి ఆపరేషన్ కగార్ పేరుతో నరమేధం సాగిస్తున్నారని పేర్కొన్నారు. వ్యక్తిగత హింస వాదానికి సిపిఎం పార్టీ వ్యతిరేకమని పేర్కొన్నారు. మావోయిస్టులు సైతం శాంతి చర్చలు జరిపేందుకు ఆయుధాలు సైతం విడిచిపెడతామని బహిరంగ ప్రకటించినప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఎందుకు చర్చలు జరపటం లేదని ప్రశ్నించారు . దేశ సరిహద్దుల్లో ఉన్న ఉగ్రవాద సంస్థలతోటి చర్చలు జరపటానికి సిద్ధపడుతున్న కేంద్ర ప్రభుత్వం దేశంలో లోపల ఉన్న అంతర్గత సమస్యను పరిష్కారం చేయడం కోసం మావోయిస్టుల తోటి చర్చలుజరపాలని సిపియం డిమాండ్ చేసింది. వర్షాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని పి హెచ్ లు, సబ్ సెంటర్ స్థాయిలో మందులు వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని సిపిఎం పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. చర్ల మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సిహెచ్సి ని పూర్తిస్థాయి వినియోగంలోకి తీసుకురావాలని అందుకు అవసరమైన డాక్టర్లను వైద్య సిబ్బందిని నియమించాలని సిపిఎం డిమాండ్ చేసింది. మండల కమిటీ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే బ్రహ్మాచారి, రేపాకుల శ్రీనివాస్, మండల కార్యదర్శి మచ్చ రామారావు, మండల కమిటీ సభ్యులు పొడుపు గంటి సమ్మక్క,తాటి నాగమణి,బందెల చంటి, దొడ్డి హరినాథ వర్మ,పామారు బాలాజీ,నవీన్,వరలక్ష్మి, శ్యామల, చంద్రం తదితరులు పాల్గొన్నారు.

## ఏఐజీ హాస్పిటల్‌లో అగ్నిప్రమాదం..

**హైదరాబాద్, జూన్ 7:** నగరంలోని గచ్చిబౌలి ఏఐజీ హాస్పిటల్ గ్రౌండ్ ఫ్లోర్‌లో శనివారం స్వల్ప అగ్ని ప్రమాదం సంభవించింది. అత్యవసర విభాగం వద్ద పార్కింగ్ చేసిన అంబులెన్స్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. వాహనం నుంచి బయటకు పొగలు వ్యాపించాయి. మంటలు వ్యాపించడంతో రోగులు, రోగుల బంధువులు భయాందోళనకు గురై అక్కడి నుంచి బయటకు పరుగులు తీశారు. మంటలను గుర్తించిన ఆస్పత్రి సిబ్బంది వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం అందజేశారు. అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన అక్కడకు చేరుకుని రెండు ఫైర్ ఇంజన్లతో మంటలను అదుపు చేశారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. ప్రమాదంలో అంబులెన్స్ పూర్తిగా దగ్ధమైంది. ఏఐజీ ఆస్పత్రికి నిత్యం రోగులు వస్తుంటారు.

రద్దీగా ఉన్న ప్రాంతంలో ఈ ప్రమాదం జరగడంతో అంతా ఉలిక్కిపడ్డారు. అగ్నిప్రమాదంతో ఏఐజీ ఆస్పత్రి వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. దీంతో ట్రాఫిక్ పోలీసులు కూడా అక్కడకు చేరుకుని 30 నిమిషాల పాటు శ్రమించి పూర్తిగా ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

## గడ్డి మందు తాగి చనిపోయిన యువకుని కుటుంబాన్ని పరామర్శించిన జెఎస్ఆర్



**ఎల్కతుర్తి, జూన్ 07**
మండల కేంద్రంలో ని గుంటూరుపల్లి గ్రామానికి చెందిన నెట్టం సతీష్ 01.06.2025 రోజునా గడ్డి మందు తాగి మృతి చెందిన విషయం తెలుసుకున్న వృక్ష ప్రసాద దాత జాన్నపు రెడ్డి సురేందర్ రెడ్డి మృతి చెందిన సతీష్ తల్లి తండ్రులయినా వెంకటేశ్వర్లు (బుల్లి) మంజుల ను పరామర్శించారు. వారి కుటుంబానికి మనోధైర్యం ఇవ్వాలని హ భగవంతుణ్ణి కోరినట్టు తెలిపారు. వారి కుటుంబానికి అన్ని వేళలా అండగా వుంటామని తెలిపారు. పరామర్శించిన వారిలో బిజెపి మండల పార్టీ మాజీ అధ్యక్షులు కూడుతడి చిరంజీవి, మండలం మాజీ సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు బూరుగుల రామ రావు, డా. దేవేందర్ రెడ్డి, కోరే పున్నం చందర్, నాంపల్లి అశోక్, కడారి కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ఎస్సై పై చేయి చేసుకున్న కాంగ్రెస్ నేత..



**ఖమ్మం:** ఖమ్మం జిల్లా కల్లూరులో శుక్రవారం రాత్రి షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. కల్లూరు చౌదరి హోటల్ వద్ద అర్ధరాత్రి సమయంలో విధుల్లో ఉన్న ఎస్ఐ హరితపై కాంగ్రెస్ నేత రాము దాడికి పాల్పడ్డాడు. హోటల్ సిబ్బందితో గొడవ పడుతున్న రాము, అతడి అనుచరులను వారించేందుకు లేడీ ఎస్సై వెళ్లారు. ఈ వాగ్వాదం సందర్భంగా ఎస్సై మాట వినకపోగా ఆమెపైన కూడా దాడికి పాల్పడ్డారు. విధుల్లో ఉన్న మహిళా పోలీసుపై ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నేత దాడికి తెగబడిన ఘటన సంచలనం రేపుతోంది. కల్లూరు పట్టణంలో శుక్రవారం రాత్రి జరిగిన ఈ షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. కల్లూరు ఎన్ఎస్పీ సెంటర్ వద్ద అర్ధరాత్రి సమయంలో కాంగ్రెస్ నేత రాము హోటల్ సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. ఘర్షణ ముదరడంతో స్నేహితులకు కాల్ చేసి పిలిపించాడు. అందరూ కలిసి హోటల్ సిబ్బందిపై దాడికి పాల్పడ్డారు. దీంతో హోటల్ యజమాని పోలీసులకు ఫోన్ చేశారు. సమాచారం అందిన వెంటనే లేడీ ఎస్సై హరిత ఘర్షణ జరుగుతున్న చోటుకి వెళ్లారు. గొడవ పడుతున్న కాంగ్రెస్ నేత, అతడి అనుచరులకు సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. ఆమెతో పాటు చుట్టుపక్కల వారు కూడా నచ్చజెప్పారు. గొడవ ఆపేసి శాంతించాలని చెప్పారు. అయినా, రాము, అతడి అనుచరులు ఎవరి మాటలు వినిపించుకోలేదు. ఏకంగా ఎస్సై పైనే తిరిగి దాడి చేసి నెట్టివేశారు. మహిళ అని కూడా చూడకుండా ఎస్సై హరిత భుజంపై చేయి వేసి బలంగా తోసేశాడు. దీంతో ఒక్కసారిగా అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. విధుల్లో ఉన్న మహిళా ఎస్సై పై అనుచితంగా ప్రవర్తించిన తల్లాడ మండలానికి చెందిన రాము, అతడి స్నేహితులు ఆరుగురిని పోలీసులు అరెస్టు చేశారు. కనీసం మర్యాద లేకుండా మహిళా ఎస్సై పైనే ఇలా దౌర్జన్యంగా చేయి చేసుకోవడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం ఈ ఘర్షణకు సంబంధించిన వీడియో నెట్టింట హల్‌చల్ చేస్తోంది.

## వికటించిన సిరప్.. చిన్నారి మృతి

**మెదక్, జూన్ 7:** జిల్లాలోని అల్లాదుర్గం మండల కేంద్రంలోని బుడగ జంగం కాలనీలో విషాదం చోటు చేసుకుంది. సిరప్ వికటించి ఐదుగురు చిన్నారులు ఆస్పత్రిపాలవ్వగా అందులో ఒక చిన్నారి మృతి చెందడం కలకలం రేపింది. బుడగజంగం కాలనీలో నివాసముంటున్న సాయమ్మ దంపతులకు ఐదుగురు సంతానం. కూలీనాలీ చేసుకుని జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో ఐదుగురు చిన్నారులు అనారోగ్యానికి గురయ్యారు. జ్వరం, జలుబు సమస్యతో రేణుక, శ్రీను, ఐశ్వర్య, ప్రియ, గణేష్ అనే చిన్నారులు బాధపడుతున్నారు. దీంతో వారికి మందులు వేయాలని తల్లి భావించింది. వెంటనే అల్లాదుర్గం పీహెచ్‌సీ నుంచి నెల క్రితం తీసుకువచ్చిన సిరప్‌లను చిన్నారులకు తల్లి సాయమ్మ తాగించింది. దగ్గు మందు సేవించిన కొద్దిసేపటికే ఐదుగురు చిన్నారులు అస్వస్థతకు గురయ్యారు. ఇది గమనించిన తల్లిదండ్రులు.. వెంటనే చిన్నారులను జోగిపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో ఐదు మంది చిన్నారుల్లో మూడో సంతానమైన ప్రియ మృతి చెందింది. దీంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ప్రస్తుతం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ఐశ్వర్య, శ్రీను చికిత్స పొందుతూ కోలుకున్నారు. సిరప్ వేసిన తర్వాత తమ చిన్నారి మృతి చెందిందని తల్లిదండ్రులు చెబుతుండగా.. చిన్నారి చనిపోయింది సిరప్ వల్ల కాదని.. సిరప్ వాడటానికి ఇంకా సమయం ఉందని వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై అల్లాదుర్గం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. చిన్నారి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాత చిన్నారి ఎలా చనిపోయింది అనే దానిపై స్పష్టం వచ్చే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు. అలాగే మిగిలిన చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులు పరిశీలిస్తున్నారు. అయితే పోలీసులు మాత్రం ఈ ఘటనపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

# నేషనల్ పార్క్ లో తూటాల మోత

**ఎన్కౌంటర్లో ఐదుగురు మావోయిస్టులు మృతి**

**మృతిచెందిన మావోయిస్టులలో ముగ్గురు పురుషులు ,ఇద్దరు మహిళలు**

**మూడురోజుల వరుస ఎన్కౌంటర్ లలో ఏడుగురు మావోయిస్టులు మృతి**

**చర్ల, జూన్ 07**



తెలంగాణ సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ బీజాపూర్ జిల్లాలోని నేషనల్ పార్క్ ప్రాంతంలో కొనసాగుతున్న యాంటీ-నక్సల్ ఆపరేషన్ల సమయంలో భద్రతా దళాలు మొత్తం ఏడుగురు మావోయిస్టు కేడర్ల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నాయి, ఇందులో కేంద్ర కమిటీ సభ్యుడు గౌతమ్ అలియాస్ సుధాకర్ మరియు తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు భాస్కర్ మృతదేహాలు కూడా ఉన్నాయి. బీజాపూర్ జిల్లాలోని నేషనల్ పార్క్ ప్రాంతంలో కొనసాగుతున్న నక్సల్ వ్యతిరేక కార్యకలాపాల కొనసాగింపుగా, 05, 06,07 జూన్ 2025 తేదీలలో జరిగిన వివిధ ఎన్కౌంటర్ల తర్వాత ఇప్పటివరకు మొత్తం 07 నక్సలైట్ మృతదేహాలను స్వాధీనం చేసుకోవడం గమనార్హం. 05 జూన్ 2025న, కేంద్ర కమిటీ సభ్యుడు (సి సి ఏం ) సుధాకర్ అలియాస్ గౌతమ్ మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. తదనంతరం, జూన్ 06, 2025న, తెలంగాణ రాష్ట్ర కమిటీ (టి ఎస్ సి ) సభ్యుడు భాస్కర్ మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. తదనంతరం, జూన్ 06 మరియు 07 తేదీల మధ్య సాయంత్రం జరిగిన ఎన్కౌంటర్లలో మరో ముగ్గురు మావోయిస్టు కేడర్ల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. తదనంతరం జూన్ 07న, మావోయిస్టులు మరియు భద్రతా దళాల మధ్య జరిగిన ఎన్కౌంటర్ తర్వాత మరో రెండు నక్సలైట్ మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు.

**ఇప్పటివరకు స్వాధీనం చేసుకున్న నక్సలైట్ మృతదేహాల వివరాలు**

సుధాకర్ అలియాస్ గౌతమ్ – కేంద్ర కమిటీ సభ్యుడు (సిసిఏం)

భాస్కర్ – తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు (టిఎస్సి)

గుర్తు తెలియని ఇద్దరు మహిళా నక్సలైట్ కార్యకర్తలు. గుర్తు తెలియని ముగ్గురు పురుష నక్సలైట్ కార్యకర్తలు. భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్న ఐదు గుర్తు తెలియని నక్సలైట్ మృతదేహాల గుర్తింపును నిర్ధారించే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. మృతదేహాల రికవరీతో పాటు, ఎన్కౌంటర్ స్థలం నుండి రెండు ఏ కె -47 రైఫిల్స్తో సహా పెద్ద సంఖ్యలో ఆయుధాలు మరియు మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. పాముకాటు, తేనెటీగలు కుట్టడం, నిర్జలీకరణం మరియు ఇతర ఆపరేషన్ సంబంధిత కారణాల వల్ల కొంతమంది భద్రతా దళ సిబ్బంది గాయపడ్డారు. వారికి అవసరమైన వైద్య చికిత్స అందించబడుతోంది. ప్రస్తుతం, అందరూ ప్రమాదం నుండి బయటపడ్డారు. మిగిలిన మావోయిస్టు కార్యకర్తల కోసం వెతకడానికి మొత్తం ప్రాంతాన్ని పూర్తిగా సురక్షితంగా ఉంచడానికి చుట్టుపక్కల అటవీ ప్రాంతాలలో శోధన కార్యకలాపాలు ప్రస్తుతం జరుగుతున్నాయి.

## ఎల్కతుర్తిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో
# 100 పడకల హాస్పటల్ గా ఏర్పాటు చేయాలి

**- అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి - సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి డిమాండ్**

**ఎల్కతుర్తి, జూన్ 07**



ఎల్కతుర్తి మండల కేంద్రంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేవాదుల ప్రాజెక్టు ద్వారా చివరి ఆయకట్టు రైతులకు సాగునీరు అందించేందుకు అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టును పూర్తి చేసి రైతన్న ఆదుకోవాలని అనేకసార్లు ఈ ప్రాంత ఎమ్మెల్యేలకు అధికారులకు విన్నవించిన కూడా నిర్లక్ష్యంగా వ్యవహారం జరుగుతా ఉంది దీని ద్వారా రైతాంగానికి రబీ సీజన్లో చివరి ఆయకట్టు రైతన్న కందకుండా నీరు కాలల ద్వారా పోవడం లేదు. మధ్య మధ్యలో గండ్లు పడి నీరు వృధాగా పోతుంది. వెంటనే ఈ సమస్యను పరిష్కారం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి చొరవ చూపి శాశ్వత పరిష్కారం చేయాలని సిపిఐ జిల్లా సమితి డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఉమ్మడి వరంగల్ కరీంనగర్ మెదక్ జిల్లాలకు సరిహద్దుగా ఉన్న ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 100 పడకల దవాఖానగా ఏర్పాటు చేసి ప్రమాదాల గురై కొద్ది గంటల్లో ప్రాణాలు పోయే చికిత్స అందిస్తే బ్రతికే వారు కానీ దూరంగా ఉన్న వరంగల్ ఎంజీఎం ఉండడంవల్ల గాలిలో ప్రాణాలు ప్రజలు కోల్పోతున్నారు. దీనిని గమనించి ఇప్పటికే మంత్రి పొన్నం ప్రభాకర్ కి సిపిఐ కార్యకర్తలు నాయకులు దృష్టికి తీసుకపోవడం జరిగింది. వెంటనే మంత్రి పొన్నం ప్రభాకర్ వంద పడగల దవాఖాన గా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని కోరారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు ప్రభుత్వంలో కొనసాగి అరోలైన పేదలు ఇండ్లు లేక దుర్భర జీవితం గడుపుతున్న పట్టించుకోవడంలో పూర్తిగా వైఫల్యం చెందింది ఈ రాష్ట్ర ప్రభుత్వం కొద్దిమంది వరకే ప్రారంభించి అర్హులైన వారిని..గుర్తించి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి పేదవారిని ఆదుకోవాలని సిపిఐ డిమాండ్ చేస్తుంది. రేషన్ కార్డు లేక దరఖాస్తులు చేసుకున్న వారికి అందరికి అధికారులు కృషి చేయాలని ప్రభుత్వం వెంటనే. రేషన్ కార్డులు మంజూరు చేసి వారిని ఆదుకోవాలి. కేంద్ర ప్రభుత్వం ఇటీవల. కగార్...పేరుతో మావోయిస్టులను ఏరివేస్తామని ఎన్కౌంటర్ల ద్వారా చంపడంతో. మావోయిస్టులు స్వయంగా శాంతి చర్చలు జరపాలని కోరగా కేంద్ర ప్రభుత్వం ఇప్పటికీ అమలు చేయలేదు అనేకమంది ఎన్కౌంటర్లో చనిపోతావున్నారు.. సిపిఐ పార్టీ . కగార్ వెంటనే ఆపివేసి మావోయిస్టులతో శాంతి చర్చలు జరిపి శాంతిని నెలకొల్పాలని కేంద్ర ప్రభుత్వాన్ని సిపిఐ కోరుతుంది దేశ స్వతంత్రం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా నేటికీ ధనవంతులు ధనవంతులుగా మారిపోతున్నారు పేదవాడు మరింత పేదవాడుగా తరతన్యాలకు కొనసాగుతా ఉన్నాయి దారిద్ర దిగవరేఖకు సుమారు 30% నుండి 40% వరకు ప్రజల రెండు పూటల భోజనం లేక దుస్థితిలో జీవిస్తున్నారు విద్యా వైద్యం పూర్తిగా ప్రైవేట్ కార్పొరేట్ రంగంలో చేతుల్లోకి వెళ్లిపోయింది.విద్యను వైద్యమును కొనుక్కునే దిశగా దేశంలో దాపురించిందని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలు జాతీయ చేసిన వాటిని లాభాల్లో ఉన్న సంస్థలను కూడా కార్పొరేట్ రంగానికి కట్ట పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తూ ప్రజల సంక్షేమాన్ని మరిచిపోయి జాతీయవాదం పేరుతో ప్రజలను దేశ.పౌరులను విభజించి వారి జీవితాలతో ఆడుకుంటున్నారు భారత రాజ్యాంగాన్ని అమలు చేసే దిశగా కొనసాగ లేదని భారత రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని లౌక్యవాదాన్ని కాపాడ కోసం ప్రజలు ఐక్యతను చాటాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉట్కూరి రాములు,జిల్లా కౌన్సిల్ సభ్యులు మద్రి శ్రీనివాస్, మండల కార్యదర్శి శనగరపు రాజకుమార్, సహాయ కార్యదర్శి గడ్డం రాజనర్సు, సిపిఐ మండల నాయకులు తండ ముండయ్య,బొంత మల్లయ్య, ఆరేపల్లి చంద్రమౌళి,కర్రే రామస్వామి,మిట్టపల్లి ఆనందం,పాల్గొన్నారు

# గత పది ఏండ్లలో ఒక్క ఇల్లు కట్టియని మీరా మాట్లాడేది?

**- బి ఆర్ ఎస్ నాయకులకు మాట్లాడే అర్హత లేదు - పొన్నం అనూప్ ను ప్రేమతో పిలుసుకున్న ఇందిరమ్మ లబ్ధిదారులు**

**- బిఆర్ఎస్ నాయకులు పొన్నం అనూప్ పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం**

**- కాంగ్రెస్ నాయకులు సింగిల్ విండో మాజీ చైర్మన్ గోలి రాజేశ్వరరావు**

**ఎల్కతుర్తి, జూన్ 07**



బిఆర్ఎస్ నాయకులు పొన్నం అనూప్ పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని సింగిల్ విండో మాజీ చైర్మన్ కాంగ్రెస్ నాయకులు గోలి రాజేశ్వరరావు అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు గత పది ఏళ్ల కాలంలో మండల కేంద్రంలో ఒక్క ఇల్లు అయిన కట్టించారా ఆత్మ పరిశీలన చేసుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిన్నర కాలంలోనే అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు వెళ్తుంటే చూసి ఓర్వలేక మండలంలో బిఆర్ఎస్ నాయకులు అవాకులు చేవాకులు పేలుతున్నారని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం రోజున మంత్రి ఆదేశం మేరకు కాంగ్రెస్ నాయకులు పొన్నం అనూప్ స్టేజ్ పైకి వచ్చి చరవాణిలో మంత్రి పొన్నం ప్రభాకర్ సందేశాన్ని ప్రజలకు వినిపించారు. దీనిని కావాలని రాజకీయం చేస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ ప్రత్యేక నోడల్ అధికారి చేతుల మీదుగా అందజేశారు. అధికారం ఉన్నప్పుడు బిఆర్ఎస్ నాయకులు గత పది ఏళ్ల కాలంలో ప్రజా ప్రతినిధులుగా భార్యలు ఉంటే పెత్తనాలు భర్తలు చేసేవారు.బహిర్గతంగా సమావేశాలలో పాల్గొనేవారు కావాలంటే సాక్షాలు చూపించడానికి సిద్ధమని సవాల్ విసిరారు. మంత్రి తలుచుకుంటేబి ఆర్ ఎస్ రజతోత్సవ సభ కూడా జరగనిచ్చేవారు కాదు అందరూ సహకరిస్తేనే సభ జరిగిందని గుర్తు చేసుకోవాలని అన్నారు. సభ అయిపోయాక రైతుల పొలాలకు గట్లు పోయకుండా అలానే వదిలేశారు.ఖబర్దార్ జాగ్రత్త మరొకసారి కాంగ్రెస్ నాయకులను విమర్శిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. అభివృద్ధిలో సలహాలు సూచనలిస్తే తప్పకుండా తీసుకుంటామని గత పది ఏళ్లలో టిఆర్ఎస్ నాయకులు ఏమి చేశారో చెప్పాలని, పదవుల కోసం ఎంతకైనా దిగజారే చరిత్ర మీది అని తీవ్రంగా దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో గోడిశాల అర్జున్ గౌడ్, కడారి సురేందర్, కడారి అశోక్, అంబాలరాజు, మాటూరి సారయ్య, అంబాల స్వామి , అంబాల ప్రశాంత్, కోరే పున్నం చందర్,బొంకూరి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## నిరంతర విద్యుత్ కోతలతో
# 300 కోళ్లు మృత్యువాత

**రైతు సంతోష్ ఆశలు ఆవిరి**


**నష్ట పరిహారం అందించి ఆదుకోవాలి**

**చిగురుమామిడి, జూన్ 07**



చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామానికి చెందిన గందె సంతోష్ వ్యవసాయ రైతు తన పొలం పనులను చేసుకుంటూ బ్రతుకు సాగిస్తున్నాడు. ఇంకా కొంచెం మెరుగైన ఆదాయ అభివృద్ధి కోసం ఇటీవల బ్యాంకు రుణం ద్వారా మినీ పౌల్ట్రీ ఫారం కూడా ఏర్పాటు చేసుకున్నాడు. ఫారం లో దాదాపు 5 వేల బాయిలర్ కోళ్లను పెంచుతున్నారు. 45 రోజుల్లో పంట చేతికి వస్తుందని సంతోషం మూడు రోజుల్లో ఆవిరిపోయింది. అసలే బ్యాంకు కష్టాలు రుణాలు కట్టలేక బాధపడుతున్న రైతు పెనం మీద నుంచి పొయ్యిలో పడినట్టాయి గొల్లుమంటున్న రైతు. గత మూడు రోజుల నుండి సుందరగిరి గ్రామంలో విద్యుత్ పనుల మరమ్మత్తు పనుల దృష్ట్యా నిత్యం గంటలపాటు విద్యుత్ కోతల వలన శుక్రవారం రోజున దాదాపు 30 రోజుల వయసు కలిగిన 300 కోళ్లు మృత్యువాత పడ్డాయని రైతు సంతోష్ ఆవేదన చెందుతున్నాడు. పదేపదే అదే పనిగా గంటల పాటు విద్యుత్ కోతలు విధిస్తే బాయిలర్ కోళు తట్టుకోలేవని అంటున్నాడు. మరో నాలుగు రోజులపాటు ఇదేవిధంగా నిరంతరం విద్యుత్ కోతలు విధించినట్లు అయితే మిగిలిన కోళ్లు కూడా మృత్యువాత పడే అవకాశం ఉందని రైతు అంటున్నాడు. మళ్లీ కరెంటు కష్టాలు ఏంటో మాకు అర్థం కావట్లేదు. ఈ నిరంతరం మరమ్మత్తులు చేయకుండా పూర్తిస్థాయిలో శాశ్వత పరిష్కారాన్ని కల్పించండి. రైతులను కన్నీరు పెట్టించకండి. చనిపోయిన కోళ్ల వలన జరిగిన నష్టం అంచనా వేసి, పరిహారం అందించి ఆదుకోవాలని రైతు గందె సంతోష్ ప్రభుత్వాన్ని, అధికారులను కోరుతున్నారు.

## ఘనంగా శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి హోమ పూజ



**ఎల్కతుర్తి, జూన్ 07**

శనివారం రోజునా ఎల్కతుర్తి మండలంలోని వీరనారాయణపూర్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో హోమం పూజ కార్యక్రమం ఎల్లమ్మ తల్లి గుడి దగ్గర ఘనంగా జరిగాయి.గౌడ కులస్తులు పెద్ద ఎత్తున డప్పు చప్పుల మధ్య పూజా కార్యక్రమానికి తరలివచ్చి తమ కుటుంబ సభ్యులతో హోమ పూజలో పాల్గొన్నారు.మొదటి రోజు శుక్రవారం నాడు జమాదాగ్ని,మహాముని విగ్రహాలను ఊరిగించారు. శనివారం హోమం పూజ నిర్వాయించారు.ఆదివారం నాడు శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి జమదాగ్ని ముని,శిల యంత్ర ప్రాణ ప్రతిష్టపన,అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తునట్టు తెలిపారు.సోమవారం రోజునా శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి బోనాలు సమర్పించుట, కళ్యాణం జరుపబడునని గౌడ సంఘము నాయకులు తెలిపారు.

**శ్రీ రేణుక ఎల్లమ్మ గుడికి కళాషం బహుకరణ**

వీరనారాయణపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ గౌరవ అధ్యక్షులు, నార్లగిరి మొగిలి ఆయన కుటుంబ సభ్యులు శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి గుడికి 65,000 వేల రూపాయలు విలువచేసే కళషము ను గుడికి బహుమనంగా ఇచ్చారు.ఆయన కళషమును చెన్నై నుండి తీసుకువచ్చారు.



## తెలంగాణలో ఘోర రోడ్డు ప్రమాదం.. ఇద్దరి మృతి

హైదరాబాద్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రోడ్డు ప్రమాదాలపై ఎంతగా అవగాహన కల్పిస్తున్నప్పటికీ ఏదో ఒక ప్రాంతంలో యాక్సిడెంట్లు జరుగుతునే ఉన్నాయి. గమ్యస్థానాలకు వెళ్లాలనే తొందరలో ఓవర్ స్పీడ్తో వాహనాలను నడుపుతున్నారు. ఈ క్రమంలోనే ప్రమాదాలు జరుగుతుండటంతో ఆయా కుటుంబాలు తీవ్ర శోకంలో ఉంటున్నాయి. తాజాగా మేడ్చల్ జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతిచెందగా.. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. ప్రమాదంలో గాయపడిన వారిని వైద్యం కోసం ఆస్పత్రికి తరలించారు. పోలీసులకు స్థానికులు సమాచారం అందజేశారు. పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యలు చేపట్టారు. పోలీసులు కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశారు. ఈ విషయం తెలియడంతో కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

## మొక్కుబడిగా జాతీయ కాలుష్య

# నియంత్రణ దినోత్సవం !

ఢిల్లీ వాతావరణ కాలుష్యంపై పాలకుల్లో చిత్తశుద్ధి లోపించింది. కఠిన



చర్యలకు ఉపక్రమించడం లేదు. గాలి కాలుష్యం తీవ్రంగా ఉన్నా కారణాలను గుర్తించి నివారణ చర్యలను పట్టించుకోవడం లేదు. ఇంతకన్నా దారుణం మరోటి కాదు. సుప్రం మొట్టికాయలు వేస్తున్నా పట్టింపు లేకుండా పోయింది. పాలకుల నిర్లక్ష్యానికి ఇంతకన్నా నిదర్శనం లేదు. మనది వ్యవసాయిక దేశం..వ్యవసాయమే మన ప్రధాన వనరు. మనకున్న భూమి, నీటి వసతులు ఎంతో విలువైనవి, సారవంతమైన నేలలు, సహజ జలవనరులు మనసొంతం. భారతదేశం అనాదినుంచి వ్యవసా యన్ని ఆధారంగా చేసుకుని ముందుకు సాగుతోంది. వ్యయసాయాన్ని నమ్ముకున్న మనం.. వ్యవ సాయాధారిత రంగాలనే ఎంచుకోవాలి. మానవులను కబళించే..ఆరోగ్యాన్ని హరించే పరిశ్రమల జోలిక వెళ్లకుండా ప్రజలు చైతన్యం కావాలి. పరిశ్రమలను కొనితెచ్చుకుని అనారోగ్యం తో జీవించడం అసవరమా అని ఆలోచించాలి. విషతుల్య పరిశ్రమలకు వ్యతిరేకంగా పోరాడాలి.అవసరమైతే వాటిని మూసివేయిం చాలి. కేవలం వ్యవసాయంతో పాటు,అనుబంధ రంగాలకు మాత్రమే ప్రోత్సాహం ఇచ్చుకునేలా చూడాలి. లేకుంటే మన వనరులు కలుషితం కాగలవు. ఇప్పటికే మన నదులు కలుషితం అవుతున్నాయి. దేశంలో కాలుష్యం పెరగకుండా, కాలుష్యం కాకుండా చర్యలు తీసుకుంటే తప్ప మనుగడ సాధ్యం కాదు. అయితే మధ్యలో వచ్చిన పాలకులు కక్కుర్తిపడిన ఖర్మానికి ప్రజలు కష్టాలు, నష్టాలు అనుభవించాల్సి వస్తోంది. దేశ జనాభా పెరుగుతున్నా మనకు సరైన పౌష్టికాహారం నేటికీ అదండం లేదు. ఈ క్రమంలో మనమంతా చైతన్య వంతులం అయ్యి మన సహజ వనరులు కలుషితం కాకుండా కాపాడు కోవాల్సి ఉంది. కొండలుగుట్టలను కాపాడు కోవాలి. అడవుల ను రక్షించుకోవాలి. అడవులను, కొండలను నరకడం కూడా పర్యావరణ విధ్వంసం కిందకే వస్తుంది. కాకినాడ తీరంలో మడ అడవులను నరకడంతో ఎన్నో దుష్ఫలితాలు ఎదుర్కొంటున్నాం. మట్టి కలుషితం అయినా, నీరు కలిషితం అయినా మన జీవన మనుగడ ప్రశ్నార్థకం కాగలదు. అయితే ప్రభుత్వాలు ఇబ్బడిముబ్బడి గా కాలుష్యం వెదజల్లే పరిశ్రమలకు అనుమ తులు ఇవ్వడం వల్ల మన నీను, భూమి కలుషితం అవుతోంది. పర్యావరణ కాలుష్యం ఎక్కువై ప్రపంచ మానవాళి పలు అనారోగ్య సమస్యల వలయంలో చిక్కుకొవటమే కాకుండా మార్కెట్లో మానవ వనరుల కొరతకు దారి తీస్తుంది. పారిశ్రామిక వ్యర్థాలను ఇబ్బడి ముబ్బడిగా పడేయడం వల్ల సిరులు పండే నేల,జీవాధారమైన నీరు కాలుష్యమౌతుంది. వాహనాలు, పరిశ్రమలు వదిలే పొగగాలి కాలుష్యాన్ని తద్వారా ఉత్పన్నమయ్యే వేడి సమీప ప్రాంతాల జలాశయాల ఉష్ణోగ్రతను పెంచడం ద్వారా ఉష్ణ కాలుష్యాన్నీ పెంచుతోంది. ఈ విధంగా మనం చేస్తున్న అకృత్యాల వల్ల కార్బన్ ఉద్గారం ఎక్కువ కావడం తో వాయు కాలుష్యం ఏర్పడి వాతావరణంలో మార్పులు జరుగుతున్నాయి. వాయు కాలుష్యం వల్ల శ్వాస కోశ వ్యాధులు,వివిధ రకాల మెదడు, గుండె సమస్యలు పెరుగుతున్నాయి. వాయు కాలుష్యం పెరిగి తీవ్రమైన ఊపిరితి త్తుల వ్యాధులు, ఉబ్బసం, మెదడులో రక్తం గడ్డ కట్టడం, కంటిచూపు మందగించడం లాంటిరుగ్మతలు ఎక్కువ అవుతున్నా యని అనేక ఆరోగ్య సర్వేలు వెల్లడించాయి. నేడు మనం నిత్యం వాడే పాలు పండ్లు కూరగా యలు కలుషితమౌతున్నాయి. అలాగే పండించే పంటలు కాష్యంబారిన పడుతున్నాయి. ఈ పదార్థాలు తినడం వల్ల కూడా విపరీతమైన ఆరోగ్య సమస్యలు కొనితెచ్చుకుంటున్నాం. కాలుష్యం ఫలితంగా ప్రపంచంలో మానవజాతి నయం చేయలేని భయంకర రోగాలబారిన పడి వైద్య, ఆరోగ్య రంగానికి సవాల్‌గా పరిణమిం చడం చూస్తున్నాం. అతి పారిశ్రామికీకరణ అన్నది మానవాళిని దెబ్బతీస్తుందని గుర్తించాలి. పచ్చని పంట పొలాలు విషతుల్యం అవుతాయి. ఇటీవల విశాఖలో జరిగిన గ్యాస్ లీకేజ్ ఘటన తక్కువదేమీ కాదు. ఇలాంటి పరిశ్రమలు అవసరమా అన్నది ఆలోచన చేయాలి. మనకున్న భూమిని, ప్రకృతిని కాపాడుకు నేందుకు గట్టి సంకల్పం కావాలి. దీర్ఘకాలంలో పర్యావరణానికి చేటు కలిగిస్తున్న మానవ తప్పిదాలు ఊహించని ఉత్పాతాలకు కారణం కావడం మిక్కిలి ఆందోళనకరం. పర్యావరణ, సంస్కృతి, జీవ వైవిధ్యాల పరంగా ప్రాశస్త్యం కలిగిన పశ్చిమ కనుమలు రానురాను ప్రమాద భరితంగా తయారవడానికి దోపిడీతో కూడిన మానవ తప్పిదాలే కారణమని పర్యావ రణవేత్తలు నెత్తీనోరూ మొత్తుకుంటున్నారు. గనుల,క్వారీల తవ్వకాలు, అడవుల విధ్వంసం, పట్టణీక రణ, అటవీ భూములను అటవేతర పనులకు మార్పు చేయడం, నదులు, నదీ ప్రవాహ ప్రాంతాలకు అడ్డంగా పక్కా నిర్మాణాల వంటివి పశ్చిమ కనుమలను విధ్వంసం చేస్తున్నాయి. కేరళ, తమిళనాడు, గోవా, కర్నాటక, మహారాష్ట్ర, గుజరాత్ పశ్చిమ కనుమల్లో భాగం. గతేడాది నాటి కేరళ మహోగ్ర వరదలతో సహా ప్రస్తుత జలవిపత్తుల వరకు అన్నీ పడమటి కనుమల్లోనే సంభవిస్తుండటాన్ని బట్టి చూస్తే పర్యావరణవేత్తల ఆందోళనలు వాస్తవిక రూపం దాల్చుతున్నాయని భావించాల్సి ఉంటుంది.2013లో ఉత్తరాఖం డ్‌ను అకస్మిక వరదలు ముంచెత్తి నప్పుడు నదులపై ఇబ్బడిముబ్బడిగా నెలకొల్పిన జల విద్యుత్ ప్రాజెక్టులు నదుల ప్రవాహాన్ని ఆటంక పర్చి చుట్టుపక్కనున్న ప్రాంతాలను ముంచెత్తాయని కనుగొన్నారు. కానీ ఎలాంటి చర్యలూ చేపట్టలేదు. మళ్లీ ఎప్పుడైనా వరదలొచ్చినప్పుడు మాత్రమే అలాంటి అక్రమాలు చర్చకొస్తా యి. ప్రభుత్వాలకు ఉద్దేశపూర్వక నిర్లక్ష్యం అబ్బినందున ప్రజలకు కష్టనష్టా లు తప్పట్లేదు. మొత్తంగా వరదలకు దేశంలోని దక్షిణ, పశ్చిమ ప్రాంతాలు అతలాకుతలం అవుతున్నాయి. భారీ వర్షాలు, వరదల ఉధృతికి కేరళ, కర్నాటక, మహారాష్ట్ర, గుజరాత్,బీహార్‌లు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. అత్యధిక వర్షపాతం నమోదయినా నీటి సంరక్షణపై పాలకుల్లో చిత్తశుద్ధి లోపించడంతో పాటు, అమలు చేయాలన్న లక్ష్యం కానరావడం లేదు.

# వేతనాల్లో లింగ వివక్ష తొలగిపోయేది ఎప్పుడు!



ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలలో లింగ వివక్ష స్పష్టంగా కనిపిస్తుంది. కాకపోతే కాస్త ఎక్కువ తక్కువల అంతే! అయితే వివక్షను అంతానికి పాలకులు ఎప్పటిక ప్పుడు ప్రతిన బూనుతూనే ఉన్నారు. కానీ ఫలితం ఏక్కడ? అన్ని రంగాలలోనూ వివక్ష కొనసాగుతూనే ఉంది. ..అంతే బలంగా. ప్రజల సంగతి పక్కన పెడితే.. మరి ప్రభుత్వాలు ఏం చేస్తున్నాయ్! అవి చెబుతున్న మాటలకు వాస్తవ పరిస్థితికి పొంతన ఉండటం లేదు. ముఖ్యంగా వేతనాల విషయంలో తీవ్ర వివక్ష ప్రదర్శిస్తున్నారు. సమాన పనికి సమాన వేతనమన్న సూత్రం అపహాస్యానికి గురవుతోంది. వేతనాల్లో లింగ వివక్షతో పాటు సామాజిక వివక్ష కొనసాగుతోంది. ఒకే పనిచేసే ఉన్నత కులస్తులకు, అదే పని చేసే దళిత కులాలకు మధ్య వేతనాల్లో వ్యత్యాసం ఉంటుండగా, అక్కడ కూడా పురుషుల కన్నా స్త్రీలకు తక్కువ వేతనం లభిస్తోంది. తక్కువ ఆదాయం వచ్చే పనుల్లో ఈ వివక్ష చాలా ఎక్కువగా ఉంటోంది. అజీమ్ ప్రేమ్ జీ విశ్వవిద్యాలయంలోని సెంటర్ ఫర్ సస్టైనబుల్ ఎంఎ÷-లారుమెంట్ విభాగం దేశ వ్యాప్తంగా ఇటీవల నిర్వహించిన సర్వేలో ఈ విషయం నిర్ధారణ అయింది. కులం ఆధారంగా, మతం ఆధారంగా ఈ వివక్ష కొనసాగుతుంది. అధిక జీతాలు పొందే ఉద్యోగాల్లో తప్ప మిగిలిన అన్ని రకాల ఉద్యోగ, ఉపాధి పనుల్లోనూ మహిళలకు పురుషుల కన్నా తక్కువ వేతనాలు అందుతు న్నాయి. బాగా చదువుకుని ఉన్నతస్థాయి ఉద్యోగాలకు వెళ్లే మహిళలకు వేతనాల గురించి సంబంధిత యాజమాన్యాలతో బేరమాడే శక్తి ఎక్కువగా ఉందని, అందువల్లే ఉన్నతస్థాయిలో వివక్ష కనిపించడం లేదని ప్రేమ్‌జీ యూనివర్సిటీ చేసిన అధ్యయనాన్ని విశ్లేషించిన జిందాల్ గ్లోబల్ యూనివర్సిటీలోని సెంటర్ ఫర్ న్యూ ఎకనమిక్స్ స్టడీస్‌లోని ఇన్ఫో స్పియర్ టీమ్ పేర్కొంది. ప్రేమ్‌జీ విశ్వవిద్యాలయం అధ్యయన నివేదిక, జిందాల్ గ్లోబల్ యూనివర్సిటీ విశ్లేషణలు 'సామాజిక గుర్తింపు భారతదేశంలో ఇంకా కీలక పాత్ర పోషిస్తోంది. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించడంలోనే కాదు. వేతనాల్లోనూ దీని ప్రభావం కనిపిస్తోంది. కొన్ని రకాల పనుల్లో కొన్ని సామాజిక వర్గాలే కనిపిస్తున్నాయి. ఆ పనుల్లో కూడా స్త్రీ, పురుష వివక్ష కనిపిస్తోంది.' అని పేర్కొన్నాయి. స్వయం ఉపాధి రంగంలో అవే పనులు చేసే పురుషుల కన్నా స్త్రీలకు 40 శాతం తక్కువ సంపాదన ఉందని ఈ సర్వేలో తేలింది. క్యాజువల్ వేజ్ ఉద్యోగాల్లో 64 శాతం, సాధారణ వేతన పనుల్లో 76శాతం ఈ వ్యత్యాసం కనిపిస్తోందని ఈ సర్వేలో తేలింది. అంటే రోజువారి వేతనాల ప్రాతిపదిక పొందే ఉపాధి పనుల్లో వివక్ష అధికంగా ఉంది. ప్రతి కులంలోనూ పురుషుల కన్నా మహిళలకు తక్కువ వేతనం లభిస్తోంది. సాధారణ వేతనాల్లో ఇలా...రెగ్యులర్ వేజ్ (సాధారణ వేతనాల) విభాగంలో ఎస్‌సి, ఎస్‌టిలకు నెలకు 13,735 రూపాయలు వేతనం లభిస్తుండగా, ఇతరులకు 18,005 రూపాయలు వేతనం లభిస్తోంది. ఈ విభాగంలో హిందువులకు 17,197 రూపాయలు నెలకు సగటున లభిస్తుండగా, ముస్లింలకు 13,550 రూపాయలు మాత్రమే లభిస్తున్నాయి. మొత్తంమీద పురుషులకు 17,910 రూపాయలు సగటు వేతనం లభిస్తుండగా, స్త్రీలకు 13,666 రూపాయలు దక్కుతున్నాయి. స్వయం ఉపాధి రంగంలో ...సొంతంగా ఏదోఒక పనిచేసుకుని పొట్టపోసుకునే వారి సంపాదనలోనూ అంతరాలు ఉన్నాయి. ఒకే రకమైన పనిచేస్తున్నా ఎస్‌సి, ఎస్‌టిలకు 8,271 రూపాయలు నెలకు లభిస్తుండ గా, ఇతరులు 11,539 రూపాయలు సంపాది స్తున్నారు. హిందువులకు సగటున 10,663 రూపాయలు లభిస్తుండగా, ముస్లింలకు 10,395 రూపాయలు మాత్రమే లభిస్తోంది. ఈ విభాగంలో పురుషులతో పోలిస్తే మహిళల సంపాదన చాలా తక్కువగా ఉంది. పురుషులు సగటున 12,099 రూపాయలు సంపాది స్తుండగా, మహిళలకు కేవలం 4,809 రూపాయలు మాత్రమే దక్కుతున్నట్లు ఈ అధ్యయనం తేల్చింది. చిన్న వ్యాపారులు చేసుకునే మహిళలు అధిక వివక్షకు గురికావాల్సివస్తోంది. వీరికి రుణాలు లభించడం కూడా కష్టమవుతుంది. కుల,మతాలకు అతీతంగా మహిళల పట్ల ఈ వివక్ష కొసాగుతోంది.క్యాజువల్ వేతనాల్లో ...క్యాజువల్ వేతనాల విభాగంలో ఎస్‌సి,ఎస్‌టిలకు రోజుకు సగటున 309 రూపాయల వేతనం లభిస్తుండగా, ఇతరులకు 344 రూపాయలు లభిస్తుంది. మొత్తంమీద పురుషులకు 358 రూపాయలు వేతనం వస్తుండగా. స్త్రీలకు 230 రూపాయలు మాత్రమే లభిస్తున్నాయి. ఎక్కువ ఆదాయం సంపాదిస్తున్నప్పటికీ మహిళలు పురుషుల కన్నా కొంత వెనుకబాటుకు గురై ఉన్నారని ఈ అధ్యయనం పేర్కొంది. తరతరాలుగా సమాజంలో పేర్కొన్న భావజాలం దీనికి కారణమని నిర్ధారించింది. మూడవ, నాల్గవ దశకంలో ముస్లింల సంపాదన హిందువుల సంపాదనలో 94 శాతంగా ఉండేదని ప్రస్తుతం అది 74 శాతానికి పడిపోయిందని నివేదిక తెలిపింది. కొన్ని పనుల్లో ముస్లింలు హిందువుల కన్నా ఎక్కువ ఆదాయం సంపాదిస్తున్నప్పటికీ వెనుకబాటుతనం మాత్రం ముస్లింలలోనే అధికంగా ఉందని నివేదిక పేర్కొంది. హిందు, ముస్లిం కార్మికుల మధ్య పెరుగుతున్న ఈ అంతరం ఆందోళన కరంగా ఉందని నివేదిక పేర్కొంది. ప్రభుత్వాలు ఈ వాస్తవాలను గుర్తించి ప్రభుత్వాలు చిత్త శుద్ధితో వ్యవహరించాల్సి వుంది.

# ప్రపంచ దేశాలపై మరోసారి ముడి చమురు భారం




ప్రపంచ మార్కెట్లో మరోసారి ముడి చమురు ధరలు పెరుగుతున్నాయి. ప్రస్తుత ట్రెండ్ మార్కెట్ ఎక్స్‌పర్ట్స్ అంచనాలకు భిన్నంగా ఉంది. సౌదీ అరేబియా, రష్యా, ఇతర చమురు ఎగుమతిదేశాలు(ఒపెక్) ఉత్పత్తిని తగ్గించగా అమెరికా పెంచినప్పటికీ జూన్ నెల నుంచి ఇప్పటి వరకు 30శాతం పైగా ధరలు పెరిగాయి. ఇది ఆందోళన కలిగిస్తోంది. నిరుడు బ్యారెల్‌ధర 110 డాలర్ల వరకు వెళ్లింది. ఇక ప్రస్తుతం ప్రామాణిక బ్రెంట్ రకం ధర 90-100 డాలర్ల మధ్య దోబూ చులాడుతోంది. గత వారం 97 డాలర్ల వరకు వెళ్లింది. ఈ ఏడాది చమురుధర వందడాలర్ల మార్క్ వద్ద స్థిరపడుతుందని అంచనా. అదే నిజమైతే అభివృద్ధి చెందుతున్న దేశాలకు కష్టమే అని ఆర్థికవేత్తలు హెచ్చరిస్తున్నారు. చమురు ధరల తగ్గుదల ఎగుమతి మీద ఆధారపడిన దేశాలపై ప్రతికూల ప్రభావం చూపుతున్న కారణంగా అవి ఉత్పత్తిని తగ్గించి ధరలను పెంచుకోవాలని చూస్తున్నాయి. అలాగే, అమెరికా తన వ్యూహాత్మక చమురు నిల్వల విధానంలో భాగంగా చమురునిల్వలను పెంచుకుంటోంది. ప్రస్తుతం అమెరికా చమురు నిల్వలు నాలుగు దశాబ్దాల కనిష్టానికి పడిపోయాయి. తిరిగి వాటిని నింపుతున్నప్పటికీ అవి 2021నాటి స్థాయికి మాత్రమే చేరతాయనే అంచనాలు ధరలు పెరగటానికి ఒక కారణం. ఒపెక్ దేశాలు ఉత్పత్తిని తగ్గించటం

మరొక కారణమైతే చైనాలో ఆర్థిక వృద్ధి మందగించిందనే ప్రచారం జరుగుతున్నప్పటికీ ..అక్కడే గిరాకీ ఏర్పడనుందనే అంచనాలు కూడా చమురు ధరలు పెరగటానికి దోహదం చేస్తున్నాయి. ప్రస్తుతం అమెరికా రోజుకు పదమూడు మిలియన్ బ్యారెల్స్ చమురు ఉత్పత్తి చేస్తోంది. వచ్చే ఏడాది సగటున నెల వారీ అదే మాదిరి కొనసాగవచ్చని చెబుతున్నప్పటికీ జెపి మోర్గాన్ సంస్థ విశ్లేషకులు చమురు ధర 2026 నాటికి 150 డాలర్లకు చేరవచ్చని అంచనా వేశారు. వచ్చే ఏడాది 90 నుంచి 110 డాలర్ల మధ్య మారవచ్చు. వీరి అంచనాలను నిజం చేస్తూ.. గత వారం 93.55గా ఉన్న ధర ఉన్నట్టుండి 97 డాలర్ల వరకు వెళ్లింది. దాంతో, ఈ ఏడాది వంద డాలర్లకు మించకపోవచ్చని ఫిబ్రవరిలో వేసిన అంచనాలు తప్పుతున్నాయి. డిమాండ్- సప్లయ్ మధ్య లోటు 2025లో రోజుకు 1.1 మిలియన్ బ్యారెళ్లుగా ఉంది. 2030 నాటికి 7.1మిలియన్ల పీపాలకు పెరగవచ్చని జెపి మోర్గాన్ అంచనా. అందువలన చమురు ధరల్లో స్వల్ప ఎగుడు దిగుళ్లు తప్ప పెరిగేందుకే ఎక్కువ అవకాశాలు ఉన్నాయి. గత ఏడాదిన్నర కాలంగా ధరలు తగ్గిన కారణంగా తమ లాభాలకు గండిపడుతుందనే ఉద్దేశ్యంతో కడుపు నిండిన అమెరికా చమురు సంస్థలు అసలు ఉత్పత్తినే తగ్గించి వేశాయి. ఇప్పుడు పెరుగుతుం డటంతో రిగ్గుల దుమ్ము దులుపుతున్నాయి. రష్యా చమురు ఎగుమతుల నిషేధం కొనసాగుతుందనే ధైర్యం కూడా దీనికి దోహదం చేస్తోంది. కాబట్టి, అసలే అంతంత మాత్రంగా ఉన్న ఆర్థిక వృద్ధి రేటు చమురు ధరలతో మరింత కుదేలు కావటం ఖాయం. ఆచరణలో అది సామాన్యుల మీద భరించలేని భారాన్ని మోపుతుంది. మనదేశంలోని 42 శాతం కుటుంబాలు ఆమేరకు ఇతర ఖర్చులు తగ్గించు కుంటాయని గతేడాది లోకల్ సర్కిల్స్ సర్వే వెల్లడించింది. ఇప్పటికే డాలరు విలువ పెరగటం, భారత్ వంటి దేశాల కరెన్సీల విలువలు పతనం కావటంతో చమురు కొనుగోలు భారమవుతోంది. అంతర్జాతీయ మార్కెట్లో ధరలతో నిమిత్తం లేకుండా పెట్రోలు, డీజిలు మీద భారీ ఎత్తున సెస్‌లను పెంచి గడచిన తొమ్మిది సంవత్సరాలలో దాదాపు 30లక్షల కోట్ల రూపాయల మేరకు జనం మీద భారం మోపిన సంగతి తెలిసిందే. ఇక, ద్రవ్యోల్బణంతో పోలిస్తే నిజ వేతనాలు తగ్గి జనం జేబులకు చిల్లుపడింది. ఈ పరిస్థితిలో చమురు మీద పన్నులు తగ్గిస్తే జనానికి ఉపశమనం. కానీ, మోడీ సర్కార్ ఆ పనిచేస్తుందా?

## గ్రామాల నిర్లక్ష్యంతోనే సమస్యలు

దేశ ఆర్థిక వ్యవస్థకు మూలాధారమైన గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతంపై



ప్రభుత్వాలు చిత్తశుద్ధిని ప్రదర్శించడం లేదు. గ్రామాల్లో ఆర్థిక అభివృద్ధి, ఉపాధి అవకాశాలు పెరిగితేనే జాతీయ అభివృద్ధి సాధ్యమన్న కనీస పరిజ్ఞానం పాలకులకు లేకుండా పోతోంది. వ్యవసాయం, అనుబంధ పరిశ్రమలను పెద్ద ఎత్తున్న ప్రోత్సహించే కార్యాక్రమాలు చేపట్టడం లేదు. దీంతో ఉద్యోగాల కోసం ప్తి ఒక్కరూ పట్టాణలపై ఆధారపడాల్సి వస్తుంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉంటే దేశం బలంగా ఉంటుందన్నది చాణుక్యుడి కాలం నుంచి అమల్లో ఉంది. చాణుక్యుడు ఈ సూత్రం ఆధారంగానే గ్రామాలను బలోపేతం చేయాలని సూచించారు. ఆయన ఆర్థ శాస్త్రంలో ఎలాంటి ఆర్థిక వ్యవస్థ అవసరమో సూచించారు. ఎలాగైతే మన ఆర్థిక వ్యవస్థ బలపడుతుందో తెలిపారు. కానీ పాలకులు దానిని పాఠ్యపుస్తకాల్లోంచి తీసేసారు. తమ మెదళ్లోంచి తీసేసారు. దాన్ని అమలు చేయాలన్న విషయాలను మరిచారు. నిజానికి దేశం బాగుడాలంటే గ్రామాలు బలపడాలి. గ్రామాలు ఆర్థికంగా వృద్ధి చెందాలి. వ్యవసాయం అందుకు ఆలంబన కావాలి. అన్నదాతలు ఆర్థికంగా బలపడితేనే అనుబంధ రంగాలకు ప్రాధాన్యం పెరుగుతుంది. అయితే వ్యవసాయికంగా మనం పంటల ఉత్పత్తిలో చూపిస్తున్న శ్రద్ధ వ్యవసాయ అనుబంధరంగాల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం లేదు. దీంతో అన్ని విధాలుగా మనమంతా అభివృద్ధికి నోచుకోవడం లేదు. ఈ ఒక్క సూత్రాన్ని పాటిస్తే పంట ఉత్పత్తులతో పాటు..నిరుద్యోగ సమస్యకు చెక్ పెట్టడమే గాకుండా... గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి దోహదపడగలం. గ్రామస్థాయిలో ప్రణాళికలు రచించి అమలయ్యేలా కార్యాచరణ సాగడం లేదు. దీనికితోడు గ్రామాల్లో ఏం జరగాల్లో ఇక్కడి నుంచి రిమోట్ ద్వారా నిర్దేశించడం, కేంద్రం ఇచ్చిన నిధులను పక్కదారి పట్టించడం వంటి చర్యల కారణంగా ఇంకా వలసలు పెరిగి పట్టణాలపై ప్రజలు ఆధారపడు తున్నారు. ఈ కారణంగానే గ్రామాల్లో ఉపాధి, ఉద్యోగావకాశాలు రావడం లేదు. ఈ కారణంగానే గ్రామాల్లో కూలీల సమస్య తీవ్రంగా మారింది. గ్రామాలను నిర్లక్ష్యం చేయడం వల్ల ప్రజలు పట్టణాలకు వలస వస్తున్నారు. దీంతో పట్టణాలపై భారం పడుతోంది. దీనిని ప్రభుత్వాలు గమనించడం లేదు. గ్రామీణ అర్థిక వ్యవస్థను బలోపే తానికి గ్రామాలు యూనిట్‌గా సర్పంచ్‌లను బాధ్యులను చేసేలా కార్యక్రమాల అమలు జరగడం లేదు. అన్నీ సచివాలయం నుంచి సిఎం పర్యవేక్షణలో జరగడం వల్ల గ్రామాలు వట్టిపోవడానికి కారణం అవుతున్నాయి. గ్రామాలకు కేంద్రం నుంచి వచ్చిన నిధులను మింగుతున్న వైనం సరికాదు. గ్రామాలపై ఇక్కడ పెత్తనం చేయడం వల్ల అవి అభివృద్ధి చెందడం లేదు. గ్రామాలను స్వయం సమృద్ధి సాధించేలా ప్రోత్సాహించాలే తప్ప కర్రపెత్తనం చేయడం సరికాదు. ఆర్థికంగా పంచాయితీలు బలోపేతంగా లేక పోవడంతో పాటు, సర్పంచ్‌లు కూడా బాధ్యతారహి తంగా వ్యవహరించడం వల్ల గ్రామాల్లో పారిశుద్య కార్యక్రమాలు మొదలు ఇతరత్రా కార్యక్రామలు బలంగా ముందుకు సాగడంలేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యల కారణంగా గ్రామాల్లో లక్ష్యాన్ని సాధించడం లేదు. పారిశుద్యం, వీధులు శు భ్రంగా ఉంచుకోవడం, ఎక్కడపడితే అక్కడ చెత్తాచెదారం వేయడం, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం తదితర అంశాలు సామాజిక బాధ్యత కావాలి. సర్పంచ్‌లకు అజమాయిషీ ఉండాలి. ఈ రకమైన చైతన్యం కోసం ఉద్యమించాల్సి ఉంది. పంచాయతీల్లో జనాభాకు సరిపడా పారిశుద్ధ్య కార్మికులు లేకపోవడంతో పల్లెలో పారిశుద్ధ్యం పడకేసింది. ప్రధానంగా అన్ని పనులను ప్రభుత్వంమే చేస్తుందన్న ధీమాలో ప్రజలు ఉన్నారు. ఓటుబ్యాంక్ రాజకీయాల కారణంగా ప్రజలు అచేతనంగా తయారయ్యారు. వారిని బాధ్యులను చేసేలా చర్యలు ఉండడం లేదు. పరిశుభ్రత లోపించిన కారణంగానే వ్యక్తిగతంగానే గాక పరిసరాల శుభ్రతా లోపించి అతిసారం, కలరా వంటి వ్యాధులు పెచ్చరిల్లుతున్నాయి. తాజాగా కరోనా ఇంకా విజృంభించడానికి పరిశుభ్రతా లోపం కూడా కారణంగా చూడాలి. కరోనాలాంటి వైరస్‌లను అరికట్టాలంటే పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి. మురికివాడల వద్ద ఖాళీ ప్రదేశాలు,పొలం ప్రాంతాలు, గ్రామ శివారు స్థలాలు, రైలు పట్టాల పరిసరాల్లో కాలకృత్యాలు హానికరంగా పరిణమిస్తున్నాయి. ప్రధానంగా పారిశుధ్యం అన్నది పంచాయితీల సామాజిక బాధ్యతగా చేయాలి. స్వచ్ఛత అన్నది వ్యక్తిగత మైన శ్రద్ధకు సంబంధించినదే అయినా ఇతర దేశాలతో పోలిస్తే భారత్‌లో ఇలాంటి శ్రద్ధ తక్కువనే చెప్పాలి. వ్యక్తిగత మరుగదొడ్ల నిర్మాణాలు ఇంకా పూర్తి కావడం లేదు. కరోనా లాంటి వైరస్‌లు విజృంభించి అనారోగ్యాల బారిన పడుతున్నా ప్రజలు ఇందుకు కారణాలు అపరిశుభ్రత అని గ్రహించడం లేదు. గ్రామాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు గుట్టలుగా పేరుకుపోతున్నాయి. ముగురునీరు ఎక్కడపడితే అక్కడ వచ్చి చేరుతోంది. పారిశుద్య కార్యక్రమాల్లో ఏ గ్రామానికి ఆగ్రామ సర్పంచ్‌ను బాధ్యుడిని చేస్తే సరిపోయేది. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం కోసం తొలిసారిగా ఆర్థిక చేయూత ఇవ్వడం ద్వారా గ్రామాల్లో కొంత మార్పు కనిపిస్తోంది. అయితే ఇప్పటికీ పూర్తిస్థాయిలో దీని కార్యక్రమం సాగడం లేదు. ఆరుబయట మలవిసర్జన కారణంగా మనదేశంలో అనారోగ్యకర వాతావారణం ఎక్కువే. అలాగే వ్యాధుల సంక్రమణ, అంటువ్యాధుల వ్యాప్తి కూడా ఎక్కువే. దీనికి ప్రజలతో పాటు ప్రభుత్వాల వైఫల్యం కూడా ఉంది. గ్రామ స్థాయిలో పనులకు సర్పంచ్‌లను బాధ్యులను చేయడం లేదు. వారికి ఆర్థిక స్వేచ్ఛను ఇవ్వడం లేదు. ఇకపోతే అనేక పథకాలకు ఆర్థిక చేయూత నిచ్చినా గ్రామాల్లో ప్రజల్లో పెద్దగా స్పందన రావడం లేదు. సర్పంచ్‌లకు బాధ్యతలు అప్పగించి గ్రామకమిటీ ద్వారా ఈ వ్యవహారం నడిపించివుంటే బాగుండేది. ఈ విషయంలో ఇరు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు విఫలం అయినట్లే. చాలా పంచాయతీల్లో పారిశుద్ధ్య కార్మికులకు ప్రతినెలా వేలాది రూపాయల వేతనాలుగా అందిస్తున్నా ఫలితం మాత్రం కానరావడం లేదు. గ్రామాల్లో సర్పంచ్‌లు పటిష్టంగా పనిచేయడంతో పాటు ప్రణాళికలు సిద్ధం చేసేలా అధికారులు కార్యాచరణ సిద్ధం చేయాలి. అప్పుడే ఆశించిన లక్ష్యం నెరవేరుతుంది. సర్పంచ్‌లను, గ్రామ వార్డు సభ్యులను బాధ్యుల ను చేయడంతో పాటు, గ్రామాలను పరిపుష్టం చేసేలా కార్యక్రమాలను రూపొందించాల్సి ఉంది.

# నిర్వీర్యం చేస్తున్న సమాంతర వ్యవస్థ

**- గ్రామాలకు నేరుగా నిధులతోనే మార్పు - ఉపాధిహామిని గ్రామాభివృద్ధికి జోడించాలి**



**విజయవాడ:** గ్రామాల్లో ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులు ఉన్నప్పటికి సమాంతర వ్యవస్థను నడపడం వల్ల గ్రామాల రూపురేఖలు మారడం లేదు. గతంలో జన్మభూమి కమిటీలను విమర్శించి న జగన్ ..తాను అధికారం చేపట్టాక వలంటీర్లను పెట్టి సర్పంచ్‌లను ఉత్సవ విగ్రహాలుగా మార్చారు. వైకాపా ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంటున్న వలంటీర్ వ్యవస్థ సర్పంచ్‌ల బాధ్యతలను విస్మరించేలా చేయడమే గాకుండా..గ్రామాల్లో వారి అజమాయిషీ లేకుండా చేసింది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పరిపుష్టం చేసేలా చర్యలకు ఉపక్రమించడం లేదు. గ్రామాలకు ముఖ్యంగా సర్పంచ్‌లకు విధులు,నిధులు ఇస్తేనే ఇది సాధ్యమని గుర్తించాలి. గ్రామాలను యూనిట్‌గా చేసి కార్యక్రమాలను రూపొందించుకునే వెసలుబాటు సర్పంచ్‌లకు ఉండాలి. అప్పుడే పన్నుల వసూళ్లు మొదలు కార్యక్రమాల అమలు వరకు వారికి స్వేచ్ఛతో పాటు బాధ్యత కూడా ఉంటుంది. పనులు చేయని సర్పంచ్‌లను చట్టబద్దంగా శిక్షించేలా చట్టం రూపొందించారు. అలాగే కేంద్రం అమలు చేస్తున్న ఉపాధి హామిలో పారిశుద్ధ్య పనులు చేర్చడంతో గ్రామ పంచాయతీలకు ఆర్థిక భారం తప్పుతుంది. గ్రామాల పరిధిలో అన్నీ సర్పంచ్‌ల ఆధ్వర్యంలో జరిగేలా చట్టసవరణ జరగాలి. గ్రామాల్లో జరిగే ప్రతి పని పంచాయితీల ఆధ్వర్యంలో జరిగేలా, దాని పరిధిలోనే అధికారులు పనిచేసేలా చూడాలి. అప్పుడే గ్రామాలు ఆర్థికంగా బలపడడంతో పాటు కార్యక్రమాలు ముందుకు సాగుతాయి. గ్రామాలు స్వయం సమృద్ధి సాధిస్తాయి. ఇకపోతే పారిశుద్ధ్య పనుల్లో ఉపాధి కూలీల ఏర్పాటుతో పంచాయతీలకు ఆర్థికభారం తగ్గుతుంది. పంచాయతీలకు వచ్చే నిధులు, ఆదాయాన్ని గ్రామాభివృద్ధికి వినియోగించుకోవచ్చని నిపుణులు అంటున్నారు. ఉపాధిహామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్న నిర్ణయంతోనే గ్రామాల్లో పారిశుద్యం వెల్లివిరియనుంది. ఈ పథకంలో ఇప్పటి వరకు చేస్తున్న పనుల్లో గ్రామీణ పారిశుధ్యాన్ని జోడించడం ద్వారా గ్రామాల్లో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టాలి. ఉపాధి హామీ పనుల్ని విస్తృతం చేయాలని, అందులో భాగంగా పంచాయతీల్లో పారిశుద్ధ్య పనులను ఉపాధి కూలీలతో నిర్వహించడంపై నిర్నయం తీసుకోవాలి.కేంద్రం ఇందుకు ముందుకు రావాలి. ఫలితంగా ప్రస్తుతం గ్రామాల్లో నెలకొన్న అస్తవ్యస్త పరిస్థితుల్లో మార్పు రానుంది. వాస్తవానికి పంచాయతీలకు లభించే సాధారణ నిధుల నుంచి 30 శాతం వరకు పారిశుద్యానికి ఖర్చు చేయాలనే నిబంధన గతంలో ఉండేది. తర్వాత దాన్ని 50 శాతానికి పెంచారు. అంటే పంచాయతీకి వస్తున్న ఆదాయంలో సగం పారిశుద్యానికే వెచ్చిస్తున్నారు. ఫలితంగా గ్రామాల్లో అభివృద్ధి పనులు జరగడంలేదు. అధికారులు తాజాగా తీసుకున్న నిర్ణయంతో పంచాయతీలు బలోపేతం కావడంతోపాటు వాటికి ఆర్థిక భారం కూడా తప్పుతుంది. కొత్తగా ఉపాధి కూలీలను పారిశుద్ధ్య పనుల్లోకి తీసుకుంటే గ్రామాల్లో పేరుకుపోతున్న చెత్త నిల్వలను తరలించే వీలుంటుంది. పారిశుద్ధ్య పనుల్లో ఉపాధి కూలీలను వినియోగించుకోవడం సహా అనేక విషయాల్లో రాష్ట్రాలతో ప్రభుత్వం చర్చించాలి. ఈ నిర్ణయంతో అటు కూలీలకు పని దొరకడంతో పాటు పల్లెలు పరిశుభ్రంగా మారే అవకాశం ఉంది. గ్రామాల పరిధిలో కూలీలకు ఏం పని చూపించాలని భావిస్తున్న ఉపాధి సిబ్బందికి అధికారుల నిర్ణయం ఊరటనిస్తోంది. కూలీలకు పల్లెల్లోనే పారిశుద్ధ్య పనులు చూపించే అవకాశం ఉంటుంది. అంతేకాకుండా చెరువుల్లో గుర్రపు డెక్క తొలగింపు, పూడికతీత, భూములు చదును చేయడం, నీటి తొట్లు, పొలాల్లో కుంటలు, చెక్‌డ్యాంల నిర్మాణం తదితర పనుల ద్వారా ఉపాధి కూలీలకు పనులు కల్పించ వచ్చని పేర్కొంటున్నారు. ఉపాధి హామీ పథకంలో పారిశుద్ధ్య పనులు చేయించాలనే ఆలోచన మంచి నిర్ణయమని సర్పంచులు సైతం అంగీకరిస్తున్నారు. పంచాయతీలకు ఆర్థిక భారం తప్పుతుంది. పంచాయతీ పారిశుద్ధ్య పనులనూ పథకం పరిధిలోకి తీసుకొచ్చేందుకు అధికారులు నిర్ణయం తీసుకోవడంతో కూలీలకు వంద రోజులు సమృద్ధిగా పనులు కల్పించవచ్చని ఉపాధి సిబ్బంది చెబుతున్నారు.

# నెరవేరని వ్యక్తిగత మరుగుదొడ్ల లక్ష్యం

**- ఆశించిన ఫలితం సాధించని పథకం - గ్రామాల్లో మరింతగా చైతన్యం రావాల్సిందే**

**కర్నూలు:** దేశవ్యాప్తంగా వ్యక్తిగత మరగుదొడ్ల నిర్మాణం కోసం నేటికీ స్పష్టత లేదు. ఇంతకాలం ప్రచారం చేసినా ఇంకా లక్ష్యం నెరవేరడం లేదు.గ్రామ సీమల్లోని 42 శాతం జనాభాకు నేటికీ మరుగుదొడ్లు కరవైన పరిస్థితిలో, కేంద్రంతో పాటు రాష్ట్ర ప్రభుత్వాలూ వాటి నిర్మాణ నిర్వహణల్ని ఓ సవాలుగా భావిస్తున్నాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కొన్ని జిల్లాల్ని ఓడీఎఫ్‌లుగా ప్రకటించింది. వార్డు కమిటీలు, స్వయంసహాయక సంఘాలు, పట్టణ సమాఖ్యల ఉమ్మడి కృషితో కొన్ని గ్రామాలు ఈ లక్ష్యం సాధించాయి.. కూలిపనులు చేసి సంపాదించిన సొమ్ముతో మరుగుదొడ్లు నిర్మించుకొని ఇతర ప్రాంతాలవారికి ఆదర్శ ప్రాయులయ్యారు.

అధికారుల కృషితోనే నియోజకవర్గంలో నూరు శాతంఓడీఎఫ్ దిశగా అడుగులు పడతాయి. సమీక్షలు, సమావేశాలు నిర్వహించి సర్పంచ్‌లను పురమాయించడంతో మరుగుదొడ్ల నిర్మాణాలపై ప్రజలు దృష్టి సారించారు. దీంతో గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణాలు ఉద్యమంలా సాగుతున్నాయి. ఓడీఎఫ్ సాధించేం దుకు గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తూ సంక్షేమ పథకాలను కట్ చేస్తూ మరుగుదొడ్ల నిర్మాణాలను ఉద్యమంలా చేపట్టారు. ఆంధ్రప్రదేశ్‌లో 46శాతం ప్రజలు మరుగుదొడ్లు ఉపయోగిస్తున్నారు. దీనిఇకతోడు పరిశుభ్రతకు సంబంధించిన పనులు తమకు సంబంధిం చినవి కావన్న ధోరణిలో ప్రజలు ఉన్నారు. పరిశుభ్రతా సాధనలో భాగంగా, శౌచాలయ వ్యవస్థపై ఎనలేని కేంద్రం శ్రద్ధ చూపుతోంది. బహిరంగ మలవిసర్జన రహిత ఊళ్లు, ఇంటింటా మరుగుదొడ్లు' ధ్యేయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్యక్రమాలు చేపట్టి ఇప్పటికి మూడేళ్లు గడిచాయి. ఏపీ ప్రభుత్వం వివిధ విభాగాలవారితో ప్రచార బృందాల్ని ఏర్పాటుచేసి, మారుమూల గ్రామాలకీ పంపించీ అవగాహన పెంచేందుకు కృషిచేస్తోంది. ఏపీలోని అనేక గ్రామాలు బహిర్భూమి సమస్య నుంచి సంపూర్ణంగా బయట పడ్డాయని కేందప్రభుత్వ ఆధ్వర్యంలోని పారిశుద్ధ్య మంత్రిత్వశాఖ ఇదివరకే వెల్లడించింది. మొత్తం 72లక్షల మరుగుదొడ్లు అవసర మైన ఏపీలో ఇప్పటికే 44.1 లక్షల నిర్మాణాలు పూర్తయ్యాయి. వాటి ఏర్పాటుతో పాటు వినియోగమూ ముఖ్యమంటూ వందల సంఖ్యలో సదస్సులు నిర్వహించారు. పాఠశాలల్లో మరుగదొడ్ల ఏర్పాటును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తొలి ప్రాథమ్యంగా ప్రకటించింది. ప్రభుత్వాల, ప్రజల ఆలోచనా ధోరణిని బట్టే శౌచాలయ నిర్మాణ పక్రియ ముందుకు సాగుతుంది. ఉమ్మడి భాగస్వామ్యమే స్వచ్ఛతను, శుభ్రతను సాకారం చేస్తుంది.అందుకు అనుగుణంగా అవసరమైతే కఠినచర్యలు తీసుకోవాలి. స్వచ్ఛతకు సంబంధించి ప్రజల్లో చైతన్యంతో పాటు కఠిన నిబంధనలు అమల్లోకి రావాలి. దీనిని తప్పనిసరి చేయడం ద్వారానే లక్ష్యం సాధించగలం.

# మిర్చి రైతును వెన్నాడుతున్న నష్టాలు

**నకిలీ విత్తన విక్రేతలపై చర్యలు శూన్యం**



**గుంటూరు :** మిర్చి రైతు కంట కన్నీరు కారుతోంది. కల్తీ, నకిలీలను సహించేదే లేదన్న ప్రభుత్వ పాలనలో వాటిని అమ్ముకొని రైతులను నిలువునా మోసం చేసిన కంపెనీలపై ఒక్క చర్య కూడా లేదు. కల్తీ మిర్చి నారు అమ్మిన నర్సరీలపై, డీలర్లపై కేసుల్లేవు. కంపెనీల నుండి నష్ట పరిహారం ఇప్పించాలని రైతులు రోడ్డెక్కితే పోలీస్ కేసులే తప్ప రైతులకు ఊరట దక్కలేదు.. కంపెనీలు, నర్సరీల నుండి పరిహారం ఇప్పించే బాధ్యత నుండి ప్రభుత్వం చేతులెత్తేసింది. మిర్చి రైతులు లబోదిబో మంటుండగా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లయినా లేదు. ఏటా నకిలీ, కల్తీ విత్తనాలు, నారు అమ్మిన వారిపై చర్యల విషయంలో ఇప్పటికీ తగిన విధానం లేకుండా పోయింది. కంపెనీలు, డీలర్ల మెడలు వంచి రైతులకు పరిహారం ఇప్పించాల్సిన సర్కారు మీనమేషాలు లెక్కిస్తోంది. నకిలీ కంపెనీలు స్వైర విహారం చేస్తున్నా ఊరూరా నెలకొల్పిన సచివాలయాలు, వలంటీర్లు, రైతుభరోసా కేంద్రాలు, పోలీసులు, విజిలెన్స్, ఇంటెలిజెన్స్ ఏంచేస్తున్నాయో తెలీదు. మిరప పండించిన రైతాంగం ఏటేటా కష్టాల సుడిగుండంలో చిక్కుకుంటోంది. కల్తీ విత్తనాలు, నకిలీ నారు, అంతుబట్టని తెగుళ్లు, అధిక వర్షాలు, వరదలు, మధ్య మధ్య వర్షాభావం కట్టకట్టుకొని ముప్పేట దాడి చేస్తున్నాయి. రైతులకు భారీ నష్టాలు మిగిల్చాయి. అచేతనావస్థలో పడ్డ లక్షలాది మంది రైతులు తమకు ప్రభుత్వమే దిక్కని వాపోతున్నారు. రాష్ట్రంలో సాగయ్యే వాణిజ్య పంటల్లో పత్తి తర్వాత అధిక విస్తీర్ణంలో వేసేది మిర్చినే. ఒక ఎకరాలో మిర్చి సాగుకు కనీసం రూ.లక్ష వరకు పెట్టుబడి అవుతుంది. అదే కౌలు రైతులకైతే ఇంకా అదనం. ఎకరాకు రూ.లక్ష వేసుకున్నా తక్కువలో తక్కువ రూ.2 వేల కోట్ల పెట్టుబడి నష్టం. ఉత్పత్తి నష్టాన్ని అంచనా వేస్తే రైతులకు జరిగిన నష్టం కొన్ని రెట్లు ఎక్కువ. మిర్చిని అధికంగా సాగు చేసిన గుంటూరు, ప్రకాశం, కర్నూలు, కృష్ణా, అనంతపురం జిల్లాల రైతులు ఈ నష్టాల్లో సింహభాగం భరిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో రైతులకు నష్ట పరిహారం, బీమా చెల్లిస్తేనే రైతుకు భరోసా దక్కుతుంది.. నకిలీ, కల్తీ విత్తనాలమ్ముతున్న అక్రమార్కులపై కఠిన చర్యలు చేపట్టక పోతే మార్కెట్లో వారు పెత్తనం చెలాయిస్తారు. ఈ సమస్యలపై అధ్యయనం చేసి ఆదుకోవాల్సి ఉంది.

### మత్స్యకారులకు భారంగా

# మారిన చేపల వేట

ఆంధ్రప్రదేశ్‌లో వేలాది కుటుంబాలు సముద్రం మీద ఆధారపడి



జీవిస్తున్నాయి. చేపల వేటనే నమ్ముకుని వారు బతుకుతున్నారు. అయితే, మారిన పరిస్థితులలో వారికి బతుకు భారమవుతోంది. సముద్రంలో ప్రతికూల వాతావరణ పరిస్థితులు, తగ్గుతున్న ధరలు, పెరుగుతున్న దళారుల ప్రమేయం, వేట ఖర్చులు వారి భవిష్యత్‌ని ఆందోళనలోకి నెట్టి వేస్తున్నాయి. వేట సాగకపోతే తీవ్ర ఆర్థిక ఇబ్బందులు తప్పటం లేదు. ప్రభుత్వం ఇస్తున్న డీజిల్ ధరలో రాయితీని పెంచడంతోపాటు, సబ్సిడీపై ఇస్తున్న డీజిల్‌ను పెంచాలని మత్స్యకారులు కోరుతున్నారు. కోస్తా తీర ప్రాంతం వ్యాప్తంగా మూడున్నర లక్షల కుటుంబాలు నివసిస్తుండగా, చేపల వేట ద్వారా సుమారు 66 వేల కుటుంబాలు ఉపాధి పొందుతున్నాయి. 600 వరకూ మెకనైజ్డ్, మూడు వేలకుపైగా మోటరైజ్డ్ బోట్లపై మత్స్యకారులు చేపల వేట సాగిస్తున్నారు. సముద్రంలో ఎటువంటి ఆటంకాలూ లేనప్పుడు వేటకు వెళ్లి వీరంతా కుటుంబాలను పోషించుకుంటున్నారు. ఏవైనా ప్రతికూల పరిస్థితులు ఉంటే పస్తులు తప్పవు. ప్రతి సంవత్సరం వర్షాకాలంలో వాయుగుండాలు, తుపానులు వచ్చినప్పుడు రోజుల తరబడి వేటకు వెళ్లలేని పరిస్థితులు నెలకొంటున్నాయి. కొన్ని సందర్భాల్లో నెలంతా ఖాళీగానే ఉంటున్నామని, అయినా తమను ఎవరూ ఆదుకోవట్లేదని మత్స్యకారులు వాపోతున్నారు. లీటర్ డీజిల్ ధర రూ.50 ఉన్నప్పుడు ప్రభుత్వం సబ్సిడీపై అందించేది. ప్రస్తుతం డీజిల్ లీటరు రూ.100కి పెరిగినా అప్పటి సబ్సిడీ రూ.9 మాత్రమే నేటికీ అందిస్తోంది. కనీసం రూ.30 అయినా ఇవ్వాలని మత్స్యకారులు డిమాండ్ చేస్తున్నారు. మత్స్య సంపద అంతగా లభ్యం కానీ పరిస్థితుల్లో సముద్రంలో సుదూర ప్రాంతం వేటకు వెళ్లాల్సి వస్తోంది. నెలకు నాలుగుసార్లు వేటకు వెళితే మోటరైజ్డ్ బోట్లకు దాదాపు రెండు వేల లీటర్లు డీజిల్ వినియోగం అవుతోంది. ప్రభుత్వం 300 లీటర్లను మాత్రమే సబ్సిడీపై అందిస్తోంది. కనీసం మిగతా 2లో 1,500 లీటర్లయినా సబ్సిడీపై ఇవ్వాలని మత్స్యకారులు డిమాండ్ చేస్తున్నారు. మెకనైజ్డ్ బోట్లకు ఇస్తోన్న మూడు వేల లీటర్ల డీజిల్ సబ్సిడీని ఐదు వేల లీటర్లకు పెంచాలని కోరుతున్నారు. గతం కంటే చేపల వేట తగ్గుతూ వస్తోందని మత్స్యకారులు చెబుతున్నారు. రూరల్ తీర ప్రాంతాల్లో హెచరీలతోపాటు రొయ్యల చెరువులు, ప్రాసెసింగ్ యూనిట్లు విపరీతంగా పెరిగాయి. వాటి వ్యర్థాలను సముద్రంలోకి నేరుగా వదిలేస్తున్నారు. దీంతో, మత్స్య సంపదకు తీవ్రంగా నష్టం జరుగుతోందని పర్యావరణవేత్తలు చెబుతున్నారు. దీంతో, మత్స్యకారులకు వేట సరిగా సాగడం లేదు. ఇంధనం, ఐస్‌తో పాటు ఇతర ఖర్చులు రెట్టింపయ్యాయి. చాలా దూరం వేటకు వెళ్లాల్సి వస్తుండడంతో డీజిల్ వినియోగం బాగా పెరిగిపోయింది. ఒకవైపు ప్రకృతి వైపరీత్యాలు, మరోవైపు ప్రతికూల పరిస్థితుల్లో వేట చేయలేక అవస్థలు పడుతున్నామని, ప్రభుత్వం తమను ఆదుకోవాలని మత్స్య కార్మికులు కోరుతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సబ్సిడీని పెంచాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

# క్షేత్రస్థాయి అధ్యయనంతోనే భూ సమస్యలకు చెక్ !



రోగం ఏమిటో తెలిస్తే...మందు వేయడం సులభం. అందుకే రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం మెల్లగా సమస్యలను గుర్తించి..పరిష్కరించే ప్రయత్నాలను మొదలు పెట్టింది. ధరణిలో భూ సమస్యల పరిష్కారం దిశగా ముందడుగు వేసింది. ధరణి పోర్టల్‌లో సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా... ఐదుగురు సభ్యులతో కమిటీని నియమించింది. దీనికి సంబంధించి ఉత్తర్వులు జారీ చేసింది. ధరణి పేరుతో భూముల రిజిస్ట్రేష్రన్ల లో జరిగిన అవకతవకలను కూడా ప్రభుత్వం వెలికితీయనుంది. అయితే ఇందులో పట్టా బూములు, అసైన్డ్ భూములు, దేవాదాయ భూములు, వక్ఫ్ భూములను కూడా గుర్తించాల్సి ఉంది. అలాగే బక్కరైతుల భూములను బలవంతంగా లక్కొని రిజిస్ట్రేషన్ చేసుకున్న భూములను కూడా కమిటీ గుర్తించాలి. ఇందు కోసం కొత్తగా ఏర్పడ్డ కమిటీ గ్రామాల వారీగా వివరాలు నమోదు చేయాలి. అన్యాయం అయిందన్న వారు దరఖాస్తులు చేసుకునే వెసులబాటు ఉండాలి. ధరణిలో ఎక్కినంత మాత్రాన తమకు ధోకా లేదన్న భావన లేకుండా చేయాలి. ధరణి స్థానంలో భూమాతను తీసుకొస్తామని కూడా ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రకటించింది. ఈ క్రమంలో ముందుగా ధరణిలో సమస్యలను గుర్తించేందుకు కమిటీని ఏర్పాటు చేసింది. రాష్ట్రంలో పేరుకు పోయన భూ సమస్యలకు కారణమైన పోర్టల్‌లో మార్పులు చేర్పులు చేస్తే తప్ప పరిష్కారం సాధ్యంకాదని, రెవెన్యూ అకారులు కూడా ప్రభుత్వానికి ఇప్పటికే సూచించారు. పోర్టల్‌లో సాంకేతికంగా అనేక సమస్యలు ఉన్నాయని నివేదించారు. దీంతో ధరణి పోర్టల్‌లో సమస్యలను తొలగించి సరికొత్తగా రూపొందించాలని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిర్ణయించడం ఓ మంచి అడుగుగా భావించాలి. చిత్తశుద్ధితో సమస్యలను అధ్యయనం చేసి పరిషఫ్కరించే దిశగా అడుగులు వేయాలి. క్షేత్రస్థాయిలో సమాచారం సేకరించాలి. ఈ దిశగా ఐదుగురు సభ్యుల కమిటీ పనిచేయగలగాలి. సమాచారం తెప్పించు కుంటే.. అధ్యయనం చేయడం సులువు కాగలదు. కమిటీ ఇచ్చే నివేదిక ప్రకారం... తెలంగాణ ప్రభుత్వం తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది కనుక సమగ్ర అధ్యయనంతో ముందుకు సాగాలి. ధరణిపై వేసిన కమిటీలో కన్వీనర్‌తోపాటు నలుగురు సభ్యులను నియమించింది. భూ పరిపాలన ప్రధాన కమిషనర్... నవీన్ మిత్తల్ కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వర్తించనున్నారు. రైతుల సమస్యలపై పట్టున్న కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు ఎం.కోదండరెడ్డి, మాజీ ఐఏఎస్, భూ పరిపాలన ప్రధాన కమిషనర్‌గా పని చేసిన రేమండ్ పీటర్‌ను ఈ కమిటీలో సభ్యులుగా స్థానం కల్పించింది. భూ చట్టాల నిపుణుడు, నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం అనుబంధ ఆచార్యుడు సునీల్, రెవెన్యూ చట్టాలపై అవగాహన ఉన్న రిటైర్డ్ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ బి.మధుసూదన్‌ను కూడా ఈ కమిటీలో నియమించారు. ఈ కమిటీ... ధరణి పోర్టల్లోని సమస్యలను గుర్తించి.. వారికి పరిష్కారాలను కనుగొని ప్రభుత్వానికి నివేదిక అందించాల్సి ఉంది. వీలైనంత త్వరగా ఈ నివేదిక ఇవ్వాలని.. కమిటీని ప్రభుత్వం ఆదేశించింది. రాష్ట్రంలోని భూ సమస్యలకు పరిష్కారం చూపేలా ఈ కమిటీ పనిచేయనుందని పేర్కొన్న దరిమిలా సమస్యలపై ఫిర్యాదలును కూడా స్వీకరించాలి. ఏ భూములు ఎలా అక్రమాలకు గురయ్యాయో సమాచారం కూడా తెప్పించుకోవాలి. అలాగే గత బిఆర్‌ఎస్ పెద్దలు అక్రమంగా ఆక్రమించుకున్న భూములపైనా విచారణ జరగాలి. చెరువుల శిఖాలను ఆక్రమించుకుని బహుళ అంతస్థులు కట్టుకున్న వారి చిట్టాలను కూడా తీయాలి. ప్రధానంగా హైదరాబాద్ లాంటి నగరంలో చెరువులు మాయం అయ్యాయి. చెరువు శిఖాలను మాయం చేశారు. ఇవన్నీ కూడా బయటపడాలి. అప్పుడే ధరణి సంస్కరణలకు అర్థం ఉంటుంది. ధరణి పేరుతో బీఆర్‌ఎస్ ప్రభుత్వం భూములు దోచుకుందని కాంగ్రెస్ పార్టీ విస్తృతంగా ప్రచారం చేసింది. అధికారంలోకి వస్తే... ధరణిని బంగాళాఖాతం వేస్తామని పదేపదే ప్రకటించింది. ధరణి పోర్టల్లో భూముల ఖాతాలు ఉన్న వారికే పట్టా పాసు పుస్తకాల జారీ చేస్తున్నారు. ధరణి వెలుపల 18 లక్షల మంది వరకు ఉన్నట్టు అంచనా వేస్తున్నారు. ధరణి పోర్టల్‌తో లక్షల్లో పెండింగ్ సమస్యలు ఉన్నట్టు ప్రభుత్వం గుర్తించింది. వీటన్నింటిపై సమగ్రంగా అధ్యయనం చేసి పోర్టల్‌ను పునర్నిర్మించే బాధ్యతను కమిటీకి అప్పగించింది. కొత్త సమస్యలు తలెత్తకుండా... ఉన్న సమస్యలకు శాశ్వత పరిష్కారాన్ని కనుకోవడంలో ఈ కమిటీ సమగ్రంగా పనిచేయాలి. ఇప్పటికే ధరణి పోర్టల్‌లో 33 మాడ్యూళ్లను అమల్లోకి తీసుకొచ్చినా... భూముల సమస్యలు పరిష్కారం కాలేదు. అందుకే భూమాత పోర్టల్ తీసుకురావడానికి ముందే... ఉన్న సమస్యలకు పరిష్కరించి.. అవి మళ్లీ తలెత్తకుండా ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. పట్టా భూములతో పాటు అన్ని రకాల భూముల సమస్యలను పరిష్కరించ గలిగేలా చూడాలి. ఈ ఐదుగురు సభ్యుల కమిటీ జిల్లాల్లో పర్యటించి.. భూ సమస్యలపై అధ్యయనం చేయాలి. కమిటీకి కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు పూర్తి స్థాయిలో సహకరించాలని ప్రభుత్వం సూచించింది. భూ సమస్యల మూలాలను కనుగొని... వాటి పరిష్కారాలపై అధ్యయనం చేసి వీలైనంత త్వరగా నివేదిక అందించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఇకపోతే ప్రధానంగా దేవాదాయ, వక్ఫ్ భూములను కాజేశారు. ఇటీవలి భూసమగ్ర సర్వేలా జిల్లాల వారీగా దేవాదాయ భూమల గుర్తింపు స్వాధీనంపై తెలంగాణ దేవాదాయ శాఖ ప్రకటన చేయలేకపోయింది. ఏ గ్రామంలో ఎంత భూమి ఉందో గుర్తించిన దాఖలాలు లేవు. ఆయా గ్రామాల్లో కోట్ల విలువైన భూములు ఉన్నా వాటిని ఎందుకు స్వాధీనం చేసుకోలేదో చెప్పడం లేదు. అలాగే అర్చక సంఘాలు, బ్రాహ్మణ సంఘాలు కూడా క్షేత్రస్థాయి వివరాలను ప్రభుత్వానికి నివేదించినా పట్టించుకోలేదు. ఆలయ భూములు అన్యాక్రాంతం అయినా,ఆలయాల్లో ధూపదీప నైవేద్యం కరువైనా పట్టించుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. గ్రామస్థాయిలో సర్పంచ్‌లు కూడా దేవాదాయ భూముల గురించి తెలిసినా పెద్దగా పట్టించుకోవడం లేదు. జిల్లా ఎండోమెంట్ అధికారులు కూడా ఇలాంటి వాటి జోలికి వెళ్లడం లేదు. అసిస్టెంట్ కమిషనర్లు ఉత్సవ విగ్రహాల్లో ఆలయ భూముల అన్యాక్రాంతాన్ని పట్టించుకోవడం లేదు. కోట్లాది రూపాయల విలువైన భూములను కాపాడే క్రమంలో తెలంగాణలో బిఆర్‌ఎస్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వెనక..కబ్జాల మోసం దాగివుంది. పదేళ్ల కెసిఆర్ పాలనలో కనీసం ఒక్క ఎకరా కూడా స్వాధీనం చేసుకున్న దాఖలాలు లేవు. గ్రామాల్లో మాన్యాలను మింగేసిన ఘనుల భరతం పట్టాలి. గుళ్ల పేరుతో ఉన్న ఆస్తులను కొందరు అక్రమార్కులు కబ్జా చేసుకున్నారు. ధరణిలో తమపేరుతో ఎక్కించేసుకున్నారు. ఇలా వేల ఎకరాల వరకు అన్యాక్రాంతం అయ్యాయి. వాటి విలువ ఇప్పుడు వేలకోట్లల్లో ఉంటుందని అంచనా. కనీసం ఆక్రమణదారులకు నోటీసులు ఇచ్చి కౌలు చెల్లించే విధంగా వేలం కూడా నిర్వహించలేని దుస్థితి నెలకొంది. ఇలాంటి భూములను కూడా గుర్తించి స్వాధీనం చేసుకుని కబ్జాచెరకు విముక్తి కలిగించాలి.

### సమాంతర పాలనతో

# వ్యవస్థల భ్రష్టు..!

వ్యవస్థలను భ్రష్టు పట్టించడం ద్వారా ఎన్నికల్లో ఎలా గెలవ వచ్చో పాలక పార్టీలు బాగా వంటబట్టించుకున్నాయి. అందుకు అనుగుణంగా రకరకాల విన్యాసాలు చేస్తున్నాయి. తమకు అనుకూలంగా కొత్త వ్యవస్థలను సృష్టిస్తున్నాయి. గతంలో టిడిపి అధికారంలో ఉండగా జన్మభూమి కమిటీలను ఏర్పాటు చేసింది. వాటి ద్వారానే కార్యక్రమాలను అమలు చేశారు. ఈ కమిటీలను విమర్శించిన వైసిపి అధికారంలోకి రాగానే వాటి స్థానంలో గ్రామ సచివాలయం అంటూ కొత్త వ్యవస్థను ఏర్పాటు చేసి, సెక్రటీరలను నియమిం చింది. ఈ రెండు పద్ధతులు కూడా పంచాయితీ వ్యవస్థను మింగేశాయి. పంచాయితీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేశాయి. సమాంతర వ్యవస్థలను ఏర్పాటు చేసుకుని గ్రామస్థా యిలో తమకు అనుకూలంగా వ్యవహారాలను నడుపుతూ వచ్చారు. దీంతో సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు ఉత్సవ విగ్రహాల్లాగా మారారు. తెలంగాణలో రెవెన్యూ వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు విఎవో, విఆర్‌ఎ వ్యవస్థలను తీసి అవతల పడేశారు. ఎన్టీఆర్ హయాంలో గ్రామీణ వ్యవస్థకు పట్టుకొమ్మగా ఉన్న పటేల్,పట్వారీ వ్యవస్థను రద్దు చేశారు. దానికి ప్రత్యామ్నాయం ఆలోచించకుండా నిర్ణయాలు తీసుకోవడంతో ఇప్పటికీ రెవెన్యూ వ్యవస్థను కోలుకోకుండా చేశారు. నిజానికి ఇదంతా మంచి చేశామని అనుకుంటున్నారు. దీనివెనక పెద్ద స్వార్థం దాగివుందన్నది నిజం. ఎందుకంటే గ్రామస్థాయిలో కార్యక్రమాలను సిఎం స్థాయిలో అమలు చేయాలన్న స్వార్థ లక్ష్యంతోనే సచివాలయ వ్యవస్థను తీసుకుని వచ్చారు. ఇది కాదనలేని నిజం. తాజాగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ ఏర్పాటు, నిర్వహణపైన, రాష్ట్ర రాజధాని అమరావతి విషయంలోనూ కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ కాగ్ చేసిన వ్యాఖ్యలు అక్షర సత్యాలు. పాలకుల తీరుతెన్నులను కాగ్ ఉన్నదివున్నట్లుగా వెల్లడించింది. సామాన్యులకు ప్రభుత్వ సేవలను క్షేత్రస్థాయిలో అందించడంలో సచివాలయ వ్యవస్థ పాత్ర పోషిస్తున్నదని చెప్పుకుంటున్నా..రాజ్యాంగ స్ఫూర్తిని నీరుగార్చేలా ఉంది. 74వ రాజ్యాంగ సవరణ చట్టం పట్టణ స్థానిక సంస్థలకు రాజ్యాంగ హోదాను అందించింది. ఎన్నికైన ప్రజా ప్రతినిధులు, పౌరులను భాగస్వామ్యం చేయడం, పౌరులకు పాలనను చేరువ చేయడం స్థానిక స్వపరి పాలన ప్రధాన లక్ష్యం. రాష్ట్రంలో ఎక్కడా వార్డు కమిటీలను ఏర్పాటు చేయనే లేదు. ఇక పౌరులను భాగస్వామ్యం చేసే పరిస్థితి అస్సలు లేదు. ఇవి రెండూ చేపట్టకుండా వార్డు స్థాయిలో సచివా లయాల వ్యవస్థ రూపుదిద్దుకోవడం స్థానిక స్వపరిపాల నకు ఉద్దేశించిన రాజ్యాంగ స్ఫూర్తిని నీరుగార్చడమే. వార్డు కమిటీలను ఏర్పాటు చేసి, ఆయా కమిటీలు, ఏరియా సభలతో వార్డు సచివాలయాలను అనుసం ధానం చేస్తేనే స్వపరిపాలన సాధ్యమవుతుంది. 74వ రాజ్యాంగ సవరణ చట్టం, ఆంధ్రప్రదేశ్ పురపాలక చట్టా ల్లోని నిబంధనలకు అనుగుణంగా పాలన నడవాల్సి ఉండగా సచివాలయ వ్యవస్థ దెబ్బతీస్తోంది. ప్రజాస్వా మ్యం లో ప్రభుత్వాలు మారినా... ప్రజలకు సేవ చేసే విషయంలో పోటీపడి, ప్రజాధనానికి నష్టం కలగకుండా చేయాల్సిన బృహత్తర కర్తవ్యం పాలకులది. ఆ స్ఫూర్తిని ప్రభుత్వాలు మంటగలిపితే... కలిగే అనర్థాలకు సచివా లయ వ్యవస్థ అద్దం పడుతుంది. అప్పట్లో జన్మభూమి కమిటీలు నిర్వహించిన పాత్రనే ఇప్పుడు సచివాలయ వ్యవస్థ నిర్వహిస్తోంది. భారత రాజ్యాంగంలోని 12వ షెడ్యూల్‌లో పేర్కొన్న 18 విధులు నిర్వహించేందుకు పట్టణ, స్థానిక సంస్థలకు అధికారం ఇచ్చింది. వాటిలో 13 విధులను పూర్తిగాను, మూడు విధులను పాక్షికం గానూ నగర పాలక సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం అప్పగిం చింది.

ఇక పురపాలక,నగర పంచాయతీల విషయానికి వస్తే ఏడు విధులను పూర్తిగాను, ఐదు విధులను పాక్షికం గానూ అప్పగించింది. వార్డు, గ్రామ సచివాలయాల వ్యవస్థను 2019 జులై నుంచి నగర పాలక సంస్థలు, పురపాలక సంఘాలు, నగర పంచాయతీల్లో రాష్ట్రప్రభుత్వం అమలు చేయడం ప్రారంభించింది. రాష్ట్రంలో పట్టణ స్థానిక సంస్థలకు సకాలంలో ఎన్నికలు జరపడం లేదు. ఎక్కువ స్థానిక సంస్థలు ఎన్నికైన ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం లేకుండా రాష్ట్రప్రభుత్వ కనుసన్నల్లో... ప్రత్యేక అధికారుల పాలనలోనే మగ్గుతున్నాయి. నిజానికి పంచాయితీ వ్యవస్థను ఏర్పాటు చేసిందే... గ్రామాల ఆర్థికవ్యవస్థను అభివృద్ధి చేయడం కోసం. దానిని నిర్వీర్యం చేసి,సొంతంగా..సమాంతర వ్యవస్థలను సృష్టించి ఓట్లవేట మొదలు పెట్టడం చూస్తున్నాం. వీరికి గ్రామాల అభివృద్ధి లక్ష్యం అయివుంటే ఈ పాటికి కనీసం పాతికశాతం ప్రజల సమస్యలు పరిష్కారం అయ్యేవి. కానీ అలా జరగడం లేదు. అంటే సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలు కొత్త సమస్యలు ఎదుర్కొం టున్నారు. ప్రజల సమాచారం దుర్వినియోగం అవుతోందని, ఎవరికో దీనిని అప్పగిస్తున్నారని ఇటీవల జనసేనాని పవన్ కళ్యాణ్ ఆరోపించారు. దీనికి సమాధానం చెప్పకుండా విమర్శలకు దిగారు..అంటే తమ లక్ష్యానికి అడ్డుగా వస్తున్నారని వారు భావిస్తున్నారు. తాజాగా ఇప్పుడు కాగ్ ఇదే రకమైన అభిప్రాయం వ్యక్తం చేసింది. దీనికైనా సమాధానం చెప్పుకోవాలి. ఈ క్రమంలో పంచాయితీలకు రావాల్సిన నిధులను కేంద్రప్రభుత్వం మెడలు వంచి నిధులు రాబట్టలేకపోతున్నారు. ఇకపోతే 2019 నుంచి అమరావతికి బడ్జెట్ సహకారం లేకపోవడం, రూ.33,476 కోట్లు రుణంగా సమీకరిర చుకో వాల్సి ఉరడగా, రూ.8,540 కోట్లే సమీకరిం చడం, కాలపరిమితి లేకుండా ఉన్న 55 ప్యాకేజిల ఒప్పందాలపై అనిశ్చితి, వాటిని పూర్తి చేయడానికి అవసరమైన రూ.28,048 కోట్లపై స్పష్టత లేకపోవడం... ఇలా ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణిని కాగ్ ఎండగట్టింది. భూసమీకరణకు రూ.2,245 కోట్లు సిఆర్‌డిఎ వ్యయం చేయగా, ఆ భూమంతా నిరుపయోగంగా పడి వుంది. ప్రభుత్వ భూములను వదిలేసి ప్రైవేటు భూములనే రాజధానికి సేకరించడం, 70 శాతాన్ని భూసమీకరణ ద్వారా సేకరించాలని అప్పట్లో తీసుకున్న నిర్ణయాన్ని కాగ్ నివేదిక ఆక్షేపించింది. ఇలా వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్నా..కాగ్ తప్పు పట్టినా పట్టించుకునే వ్యవస్థ ఉందా అన్నది అనుమానం. కేంద్రం కూడా ఇలాంటి తరహా వ్యవస్థలను చూసీచూడనట్లుగా ఉండడం దారుణం కాక మరోటి కాదు.



# టాలీవుడ్ కష్టాలకు పరిష్కారం: ప్రత్యేక కమిటీ ఏర్పాటు




తెలుగు చలనచిత్ర పరిశ్రమలో నెలకొన్న సమస్యలకు సంబంధించి టాలీవుడ్ ఇటీవల తరచుగా వార్తల్లో నిలుస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ సమస్యలను పరిష్కారించడానికి 30 మంది సభ్యులతో కూడిన ఓ ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ తాజాగా ప్రకటించింది. ఈ కమిటీలో నిర్మాతలతో పాటు డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్ల రంగాల నుంచి సభ్యులున్నారు. ఈ కమిటీకి తెలుగు ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడు భరత్ భూషణ్ ఛైర్మన్‌గా వ్యవహరించనుండగా, ఛాంబర్ సెక్రటరీ దామోదర ప్రసాద్ కన్వీనర్‌గా ఉండనున్నట్లు తెలిపారు. నిర్మాతల విభాగం తరపున దామోదర ప్రసాద్, దిల్ రాజు, ప్రసన్నకుమార్, సి.కల్యాణ్, రవికిషోర్, రవి శంకర్, నాగవంశీ, దానయ్య, స్వప్నదత్, సుప్రియ. సభ్యులు ఉండనున్నారు. గత నెల మే 30న విశాఖపట్నంలో జరిగిన తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశంలో ఈ కమిటీ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్లు ఫిల్మ్ ఛాంబర్ ప్రకటించింది. ఈ కమిటీ ఇండస్ట్రీలో ప్రస్తుతం ఉన్న సమస్యలపై చర్చించి త్వరలోనే పరిష్కార మార్గాలను చూపనున్నట్లు తెలుస్తుంది.

# రాజ్ థాకరేతో అనుబంధం అంటూ వార్తలు.. సోనాలి బింద్రే స్పందన ఇదే..!

బాలీవుడ్ నటి సోనాలి బింద్రే గురించి పరిచయం అవసరం లేదు. హిందీ, తమిళం, కన్నడ సినిమాలు చేసి ఎంతో మంది అభిమానులను సంపాదించుకున్నది. పెళ్లి తర్వాత కొద్దికాలం సినిమాలకు దూరమైంది. ఇటీవల సెకండ్ ఇన్నింగ్స్‌ను ప్రారంభించింది. అయితే, సోనాలి బింద్రే, మహారాష్ట్ర నవనిర్మాణ సేన (%వీమీ%) అధినేత రాజ్ థాకరేకు సంబంధించిన ఓ పాత వీడియో ఇటీవల వైరల్ అయ్యింది. దాంతో వారిద్దరి మధ్య ఏదో ఉందంటూ సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరిగింది. అయితే, దీనిపై సోనాలి బింద్రే స్పందించింది. సోషల్ మీడియాలో జరిగే ప్రచారంలో ఏమాత్రం నిజం లేదని స్పష్టం చేశారు. రాజ్ థాకరేకు సోనాలిపై ప్రేమ ఉండేదనే వార్తలను తోసిపుచ్చారు. 'రాజ్ థాకరే నాకు అప్పట్లో క్రష్ ఉండేదా? అన్న ప్రశ్నకు సోనాలి బింద్రే స్పందిస్తూ.. తనకైతే ఆ విషయం అనుమానమేనని చెప్పింది. వైరల్ అయిన వీడియో గురించి వివరించాలంటే.. ఆ సమయంలో తాను తన సోదరితో మాట్లాడున్నానని చెప్పింది. ఇలాంటి నిరాధారమైన వార్తలను ప్రచారం చేయడం వల్ల కుటుంబాలు, వ్యక్తిత్వాలు దెబ్బతినే అవకాశం ఉంటుందన్నారు. ఇలాంటి విషయాలు ప్రస్తావించడం సరైన పద్ధతి కాదని.. సోనాలి బింద్రే తన కుటుంబం, రాజ్ థాకరే కుటుంబం మధ్య ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. మా బావగారు క్రికెటర్ అని.. ఆయన, రాజ్ థాకరే కజిన్లు కలిసి క్రికెట్ ఆడేవారని.. మా సోదరి కుటుంబంతో వారికున్న పరిచయం అలా మొదలైందని తెలిపారు. తాను చదువుకున్న రామ్‌నారాయణ్ రుయా కాలేజీలో మా సోదరి అత్తగారు ఇంగ్లీష్ విభాగానికి హెడ్‌గా ఉండేవారని గుర్తు చేసుకున్నారు. తమ కుటుంబం, రాజ్ థాకరే కుటుంబం మధ్య అనుబంధం దశాబ్దాలనాటిదన్నారు. రాజ్ థాకరే సతీమణి షర్మిలా అమ్మగారు తన చిన్నమ్మ మంచి స్నేహితులని.. తాను పుట్టినప్పుడు ఆసుపత్రికి వచ్చి నన్ను చూసి వెళ్లారన్నారు. తాను మహారాష్ట్రకు సంవత్సరానికి రెండుసార్లు మాత్రమే వచ్చేదాన్ని, కాబట్టి వారితో అలా పెద్ద పరిచయం లేదన్నారు. రాజకీయాలపై ఆసక్తి ఉందా? అని ప్రశ్నించగా.. లేదన్నారు. రాజకీయాల్లో ఉండాలంటే మొండి తనం కావాలని.. అది తనవద్ద లేదన్నారు. రాజకీయాల్లో తాను ఉండలేనన్నారు.

## పవన్ కల్యాణ్ సినిమాలు ఆపే దమ్ము ఎవరికీ లేదు : సునీల్ నారంగ్



తెలంగాణ ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడిగా సినీ నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ సునీల్ నారంగ్ నియామకమయ్యారు. హైదరాబాద్‌లోని తెలంగాణ ఫిలిం చాంబర్‌లో శనివారం జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఇందులోనే నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మరోసారి అధ్యక్షుడిగా సునీల్ నారంగ్ ఎన్నికవగా.. ఉపాధ్యక్షులుగా రవీంద్ర గోపాల్, కే ఉదయ్ కుమార్‌రెడ్డి ఎన్నికయ్యారు. వీఎల్ కార్యదర్శిగా శ్రీధర్ , జాయింట్ సెక్రటరీగా జే చంద్ర శేఖర్ రావు ఎంపికయ్యారు. బీ సత్యన్నారాయణ గౌడ్?ను ట్రెజరర్ ఎన్నుకున్నారు. ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లుగా 14 మంది నియామకమయ్యారు. ఈ సందర్భంగా సునీల్ నారంగ్ మీడియాతో మాట్లాడారు. పవన్ కల్యాణ్ సినిమాను ఆపే దమ్ము ఎవరికీ లేదన్నారు. పవన్‌ను ప్రధాని నరేంద్ర మోదీ మెచ్చుకున్నారని.. ఫిల్మ్ చాంబర్‌లో జరిగిన సమావేశంలో తాను లేనన్నారు. థియేటర్లలో బంద్ వార్త తాను విని ఆశ్చర్యానికి గురయ్యానన్నారు. సినీ సమస్యలపై ఒక కమిటీ వేశామని, కమిటీ ఇచ్చే రిపోర్ట్ ఆధారంగా నిర్ణయం ఉంటుందని క్లారిటీ ఇచ్చారు. ఇండస్ట్రీలో ఆ నలుగురు అనేది ఇప్పుడు లేదని.. అది పదేళ్ల కిందటే ఉండేదని.. ప్రస్తుతం సినీ ఇండస్ట్రీలో ఇప్పుడు చాలా మంది యాక్టివ్?గా ఉన్నారన్నారు. ఏడాదికి 50-60 సినిమాలు రావాలని కోరుకుంటామని.. 150 కోట్ల జనాభాలో మనకు గట్టిగా 30-40 మంది నటులు లేరన్నారు. ఉన్న నటులకు వ్యతిరేకంగా ఎందుకు మాట్లాడుతామని ప్రశ్నించారు. నటుల రెమ్యునరేషన్ గురించి మాట్లాడే హక్కు మాకు లేదన్నారు. నటీనటులు ఎక్కువ సినిమాలు చేయాలన్నదే తమ ఆకాంక్ష అన్నారు. ఏ వ్యాపారమైనా డిమాండ్, సప్లయ్‌పైనే ఆధారపడి ఉంటుందన్నారు. ఫిల్మ్ చాంబర్ కార్యదర్శి శ్రీధర్ కీలక వ్యాఖ్యలు చేశారు. తాము సింగిల్ స్క్రీన్లలో పర్సంటేజ్ విధానం కోసం 2016 నుంచి పోరాడుతున్నామన్నారు. సింగిల్ స్క్రీన్ థియేటర్లను కాపాడుకునేందుకు ఇబ్బంది పడుతున్నామని.. తాము మాత్రం థియేటర్లు బంద్ అని చెప్పలేదన్నారు. పవన్ కల్యాణ్ మూవీ కోసం థియేటర్స్ అన్ని ఖాళీగా ఉంచినట్లు చెప్పారు. జనవరి నుంచి ఇప్పటి వరకు కేవలం మూడు సినిమాలే హిట్ అయ్యాయని.. ఇలా ఉంటే తమ పరిస్థితి ఏంటని ఆవేదన వ్యక్తం చేశారు. హీరోలు రెండు సంవత్సరాలకో మూవీ చేస్తే సినిమా చేస్తుంటే థియేటర్స్ ఎలా నడుస్తాయన్న ఆయన.. హీరోలు ఎక్కువ సినిమాలు చేయాలన్నారు.

# ఇండస్ట్రీలో పని గంటల విధానంపై రానా దగ్గుబాటి ఆసక్తికర వ్యాఖ్యలు..



సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా తెరకెక్కుతున్న మూవీ స్పిరిట్. ఈ మూవీలో హీరోయిన్‌గా బాలీవుడ్ బ్యూటీ దీపికా పదుకొణెను తీసుకోవాలని భావించారు. అయితే, పనివేళల విషయంలో విభేదాల కారణంగా ప్రాజెక్ట్ నుంచి దీపికా తప్పుకున్నట్లుగా వార్తలు వచ్చాయి. ఆ తర్వాత డైరెక్టర్ సందీప్, దీపికా పదుకొనే సోషల్ మీడియా పోస్టులు తీవ్ర చర్చనీయాంశమైన విషయం తెలిసిందే. ఈ క్రమంలో టాలీవుడ్ హీరో రానా దగ్గుబాటి స్పందించారు. ఇండస్ట్రీలో పని గంటలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. భారత్ ఇంకా అభివృద్ధి చెందుతున్న దేశమని, ఇక్కడ నిర్దిష్ట ప్రమాణాలను చేరుకునేందుకు మరింత ఎక్కువ గంటలు పని చేయడంతో పాటు కృషి చేయాలని ఓ ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు. భారతదేశం అభివృద్ధి చెందుతున్న దేశమని మనం అర్థం చేసుకోవాలని.. మనం అభివృద్ధి చెందిన దేశం కాదన్నారు. తలసరి ఆదాయం పరంగా చూస్తే మన ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో బహుశా 186వ స్థానంలో ఉంటుందని గుర్తు చేశారు. తెలుగు ఇండస్ట్రీ పరిశ్రమ మద్రాసు నుంచి హైదరాబాద్‌కు తరలివచ్చిన వైనాన్ని గుర్తు చేస్తూ.. కొన్ని కుటుంబాలు, వందలాది మంది తమ సర్వస్వాన్ని వదులుకుని ఒక నగరం నుంచి మరో నగరానికి వచ్చి ఇక్కడ పరిశ్రమను స్థాపించారన్నారు. తనకు ఇది పనిలా కాకుండా ఒక జీవన విధానంలా అనిపిస్తుందని పేర్కొన్నారు. పనిగంటలు అనేవి ఒక పరిశ్రమ నుంచి మరో పరిశ్రమకు, అలాగే ప్రాజెక్టును బట్టి కూడా గణనీయంగా మారుతాయని రానా చెప్పారు. మహారాష్ట్రలో 12 గంటల షిఫ్ట్ ఉంటుంది, తెలుగులో 8 గంటల షిఫ్ట్ ఉంటుందని పేర్కొన్నారు. మహారాష్ట్రలో ఉదయం 9 గంటలకు పని మొదలు పెడితే, తెలుగులో మేం ఉదయం 7 గంటలకే మొదలుపెడుతామని తెలిపారు. షూటింగ్ జరిగే ప్రదేశం, నగరం, సెట్‌లో చిత్రీకరిస్తున్నారా? లేదంటే స్టూడియోలోనా అనే అంశాలు కూడా పనిగంటలను ప్రభావితం చేస్తాయన్నారు. సెట్‌లో షూట్ చేయడానికి ఎక్కువ సన్నాహాలు అవసరం, అదే స్టూడియో అయితే సౌకర్యవం తంగా ఉంటుందని.. కాబట్టి ఇది ప్రాజెక్టును బట్టి మారుతుందని చెప్పారు. దీన్ని ఒక సాధారణ విషయంగా చూడకూడదన్నారు. నటీనటులను ఎక్కువ సమయం సెట్‌లో ఉండాలని బలవంతం చేస్తారా? అని ప్రశ్నించగా.. రానా స్పందిస్తూ.. ఎవరూ ఎవరినీ బలవంతం చేయడం లేదని.. ఇది ఒక ఉద్యోగం మాత్రమేనని.. మీరు ఈ షో చేయాల్సిందేనని ఎవరూ నిర్బంధించలేరన్నారు. ఇది పూర్తిగా వ్యక్తిగత ఎంపిక అని.. జీవితంలో దేనికి ప్రాధాన్యత ఇవ్వాలనే దానిపై ప్రతి ఒక్కరికీ వారి వారి అభిప్రాయాలు ఉంటాయన్నారు. కేవలం 4 గంటలు మాత్రమే షూట్ చేసే నటులు సైతం ఉన్నారని.. అది వారి పనివిధానమని చెప్పారు. దేశ జనాభాలో 70-80 శాతం మంది రోజుకు రూ.100 సంపాదించే పరిస్థితులున్నాయని, ఈ కోణంలో చూస్తే మనం ఇంకా ఎంతో దూరం ప్రయాణించాల్సి ఉందని రానా వ్యాఖ్యానించారు.